www.ninadam.co.in

# నినాదం

ANDHRAPRADESH

శుక్రవారం 7- 2 - 2025 సంపుటి : 21 సంచిక : 142

నిఖార్సైన జర్నలిజం

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

పేజీలు :12+8
వెల : రూ. 7/-



ఎస్వీ అగ్రికల్చర్ యూనివర్సిటీకి

## బాంబు బెదిరింపు..!

**తిరుపతి, (నినాదం):** తిరుపతిలో బాంబు బెదిరింపు వార్త కలకలం సృష్టించింది. ఎస్వీ అగ్రికల్చర్ యూనివర్సిటీని ఐఈడీతో పేల్చేస్తామంటూ గుర్తు తెలియని వ్యక్తులు బెదిరింపులకు దిగారు. ఈ మేరకు గురువారం ఉదయం కళాశాలకు మెయిల్ అందడం తో సిబ్బంది షాక్‌కు గురయ్యారు.

జగన్‌వి ఉత్తర కుమార

## ప్రగల్భాలు

**30 ఏళ్లు అధికారం అంటూ పగటి కలలు**

**మండిపడ్డ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది**



**కడప, (నినాదం):** మళ్లీ అధికారంలోకి వస్తాం.. జగన్ 2.0 వేరుగా ఉంటుంది.. ఈసారి అధికారంలోకి వస్తే 30 ఏళ్లు మనదే పాలన ఉంటుందంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఎదురుదాడి చేశారు. వైఎస్ జగన్ ప్రతిపక్ష హోదా కోల్పోయారు. 30 ఏళ్ల నా పాలన, 175 /175 ఎమ్మెల్యే, 25/25 ఎంపీలు అనే వారు అంటూ ఎద్దేశా చేశారు.. ఇక, ఢిల్లీ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకోబోతోంది.. ఇక, ఏపీలో వికసిత భారత్ ద్వారా నీకు రాజకీయం లేకుండా చేస్తాం అంటూ హెచ్చరించారు.. నా వెంట్రుక కూడా పికలేరు అనుకుంటున్నారు.. అయితే, అభివృద్ధి ద్వారా నీకు భవిష్యత్ లేకుండా చేస్తాం అన్నారు..

నకిలీ యాప్స్‌తో

## మోసాలు

**ఖాతాదారులను హెచ్చరించిన ఎల్ఐసి**

2వ పేజీలో..

**అమరావతి, (నినాదం):** వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అప్రూవర్‌గా మారిన షేక్ దస్తగిరిని కడప జైలులో బెదిరించటం, ప్రలోభపెట్టిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. విచారణ అధికారిగా రాజమండ్రి సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాహుల్‌ను నియమించింది. శుక్రవారం ఉదయం కడప జైలులో దస్తగిరిని విచారణ అధికారి ప్రశ్నించనున్నారు. అనంతరం చైతన్యరెడ్డి, ప్రకాశ్‌రెడ్డిని విచారణకు పిలవనున్నారు.

జైలులో దస్తగిరికి

## బెదిరింపులు

**విచారణకు ఆదేశించిన ప్రభుత్వం**


2వ పేజీలో..



## విద్యుత్ ఛార్జీలు ఒక్క పైసా పెంచం

**కీలక నిర్ణయాలకు ఏపీ ప్రభుత్వం ఆమోదం**

- నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 34 శాతం
- సీనియర్ అసిస్టెంట్ కేడర్‌కు పదోన్నతి!
- భూములు కోల్పోయిన వారికి పరిహారంగా ఎకరానికి 8లక్షలు
- పోలవరం నిర్వాసితులకు పునరావాసంపై చర్చ



-అమరావతి, (నినాదం)

ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆసక్తి కర నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. 2019కు ముందు నీరు చెట్టు కింద ఉన్న నిధులు సుమారు రూ.900 కోట్లు క్లియర్ చేయాలంటూ ఉన్నతాధికారులకు సిఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే 2019కి ముందున్న ఇళ్ళ బకాయిలు కూడా క్లియర్ చేయాలని సూచించారు. ఇన్‌ఛార్జ్ మంత్రులు.. జిల్లాలకు వెళ్ళినప్పుడు వీటిపై దృష్టి సారించాలని ఆదేశించారు. రెవిన్యూపై సుదీర్ఘ చర్చ జరిగింది. బోగస్ పాస్ పుస్తకాలు, రిజిస్ట్రేషన్లపై మంత్రులు, అధికారులు దృష్టి పెట్టాల్సిన అవశ్యకతను సీఎం చంద్రబాబు చెప్పారు. అలాగే రెనువబుల్ ఎనర్జీలో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారని ఈ నేపథ్యంలో మనం గ్రౌండింగ్ మీద దృష్టి పెట్టాల్సి ఉందన్నారు.

అనంతపురం జిల్లాలో కస్టమ్స్ విభాగం.. ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుపై దృష్టిపెట్టమని వెల్లడించారు. ఈఏపీ ప్రాజెక్టులు మినహా ఏపి సీఆర్డీఏ చేపట్టే పనులకు టెండర్ల పరిమితి పెంపు కోసం నిభందనల సవరణ కోసం కేబినెట్‌లో చర్చించారు. నామినేటెడ్ పదవుల్లో బీసీలకు ఇకపై 34 శాతం రిజర్వేషన్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో బీసీలకు కీలక పదవులు దక్కే అవకాశం ఉంది. మొత్తం 21 అంశాలు ఏజెండాగా ఏపీ కేబినెట్ సమావేశం కొనసాగుతోంది. ఏపీ మంత్రివర్గ భేటీలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీ ఎస్సి ఎస్టీ, మైనారిటీ లకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ 2019 లో చేసిన చట్టాన్ని వెనక్కు తీసుకుంటూ నిర్ణయం తీసుకున్నారు. ఇదే సమయంలో ఆచట్టంలో లోటు పాట్లు సవరించేలా కొత్తం చట్టం తెచ్చే ప్రతిపాదనపై కేబినెట్‌లో చర్చించి ఆమోదం తెలిపారు. టిటిడిలో పోటులో పనిచేసే వర్కర్‌లను సూపర్ వైజర్‌లుగా అప్గ్రేడ్ చేస్తూ కేబినెట్‌లో చర్చించారు. వీరిని సీనియర్ అసిస్టెంట్ కేడర్‌కు పదోన్నతి కల్పించే ప్రతిపాదనకు ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది. స్టాంపులు

ఎన్నికల హామీలకు కట్టుబడి ఉన్నాం..: సీఎం

2వ పేజీలో..

## ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రి ఫరూఖ్ ఫస్ట్

7స్థానంలో సిఎం
10స్థానంలో డిప్యూటీ సిఎం
చివరి స్థానంలో వాసంశెట్టి సుభాష్





**అమరావతి, (నినాదం):** డిసెంబరు వరకు దస్త్రాల క్లియరెన్స్‌లో మంత్రుల పనితీరును ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రివర్గ సమావేశంలో వెల్లడించారు. తాను 6వస్థానంలో ఉన్నట్టు సీఎం చెప్పారు. దస్త్రాలు వేగంగా క్లియర్ చేయాలని మంత్రులకు సూచించారు.

దస్త్రాల క్లియరెన్స్‌లో మొదటి స్థానంలో ఎన్ఎండీ ఫరూఖ్ నిలిచారు. రెండో స్థానంలో కందుల దుర్గేశ్, మూడో స్థానంలో కొండపల్లి శ్రీనివాస్, నాలుగో స్థానంలో నాదెండ్ల మనోహర్, ఐదో స్థానంలో డోలా బాలవీరాంజనేయస్వామి, ఆరోస్థానంలో సీఎం చంద్రబాబు, ఏడో స్థానంలో సత్యకుమార్, ఎనిమిదో స్థానంలో నారా లోకేశ్, తొమ్మిదో స్థానంలో బీసీ జనార్ధన్‌రెడ్డి, పదో స్థానంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పదకొండో స్థానంలో సవిత, 12వ స్థానంలో కొల్లు రవీంద్ర 13వస్థానంలో గొట్టిపాటి రవికుమార్, 14వ స్థానంలో నారాయణ, 15వ స్థానంలో టీజీ భరత్, 16వస్థానంలో ఆనం రామనారాయణరెడ్డి, 17వ స్థానంలో అచ్చెన్నాయుడు, 18వ స్థానంలో రాంప్రసాద్ రెడ్డి, 19వ స్థానంలో గుమ్మడి సంధ్యారాణి కొనసాగుతున్నారు. 20వ స్థానంలో వంగలపూడి అనిత, 21వ స్థానంలో అనగాని సత్యప్రసాద్, 22వ స్థానంలో నిమ్మల రామానాయుడు, 23వ స్థానంలో కొలుసు పార్థసారథి, 24వ స్థానంలో పయ్యావుల కేశవ్, చివరి స్థానంలో వాసంశెట్టి సుభాష్ ఉన్నారు.

## డబుల్ వర్క్ చేయాల్సి వస్తోంది..

**మంత్రి నిమ్మల ఆగ్రహం**



**విజయవాడ, (నినాదం):** ఏపీ ఇరిగేషన్ ఎన్జీవోస్ అసోసియేషన్ డైరీను మంత్రులు నిమ్మల రామానాయుడు, సత్య కుమార్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

సివిల్స్‌కు ప్రిపేర్

## అవుతున్నారా..?..



**అభ్యర్థులకు మంత్రి సవిత సూచనలు**

**విజయవాడ, (నినాదం):** సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యం నెరవేరేలా బీసీ బిడ్డలు సివిల్ సర్వీసెస్‌లో ఉత్తీర్ణులై అత్యున్నత కొలువులు సాధించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ఆకాంక్షించారు. విజయవాడ గొల్లపూడిలో ఉన్న బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సివిల్స్ కోచింగ్ సెంటర్‌ను గురువారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా వంట గది, విశ్రాంతి గదులను పరిశీలించారు. అనంతరం సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులతో మంత్రి సవిత మాట్లాడారు. మౌలిక వసతులు, భోజన సదుపాయం గురించి అడిగి తెలుసుకున్నారు.

2వ పేజీలో..

## యూజిసి నిబంధనలు దేశ సంస్కృతిపై దాడి

**ఆర్ఎస్ఎస్ భావజాల జొప్పించే ప్రయత్నం**

**డిఎంకె ఆందోళనలో రాహుల్ విమర్శలు**



**న్యూఢిల్లీ, (నినాదం):** యూజీసీ ముసాయిదా విద్యాపరమైన చర్య మాత్రమే కాదని, ఇది మన చరిత్ర, సంప్రదాయం, సంస్కృతి, భాషలపై దాడి చేసేందుకు ఆరెస్సెస్ చేస్తున్న ప్రయత్నం అని కాంగ్రెస్ ఎంపి, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఇదే విషయాన్ని తాను కొంతకాలంగా చెబుతున్నానని అన్నారు. ఈ దేశంలో ఒకే చరిత్ర, ఒకే సంప్రదాయం, ఒకే భాష విధించాలనే ఆలోచనతోనే వారు రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని అన్నారు. వివిధ రాష్ట్రాల విద్యా వ్యవస్థపై వారు చేస్తున్న ఈ ప్రయత్నం తమ ఎంజెడాను ముందుకుతీసుకెళ్లేందుకే అని రాహుల్ విమర్శించారు.

హర్యానా బీజేపీ చీఫ్ మోహన్ లాల్,

## సింగర్ రాకీ మిట్టల్‌పై ఆరోపణలు

2వ పేజీలో..

**- తనపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని హిమాచల్‌ప్రదేశ్‌లో కేసు**



## టెండర్లు పిలిచేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి


**అమరావతి, (నినాదం):** ఏపీ రాజధాని అమరావతిలో నిర్మాణ పనులకు సంబంధించి టెండర్లు పిలిచేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతిచ్చింది. కృష్ణ-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో సీఆర్‌డీఏ పరిధిలో చేపట్టబోయే పనులకు అనుమతి కోసం ఇటీవల సీఆర్‌డీఏ అధికారులు ఈసీకి లేఖ రాశారు. దీనిపై స్పందించిన ఈసీ.. రాజధానిలో పనులకు అభ్యంతరం లేదని లేఖ ద్వారా స్పష్టం చేసింది. టెండర్లు పిలిచేందుకు అనుమతించింది. అయితే, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యాక మాత్రమే టెండర్లు ఖరారు చేయాలని లేఖలో పేర్కొంది.

అంబేడ్క‌ను ఏనాడూ

## గౌరవించని కాంగ్రెస్

ఓట్ల కోసం జైభీమ్ నినాదాలు చేస్తోంది
అంబేద్కర్‌ను ఓడించేందుకు అనేక కుట్రలుచేసింది
రాజ్యసభలో మోడీ

2వ పేజీలో..



రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పట్ల కాంగ్రెస్‌కు ఏనాడూ గౌరవం లేదని ప్రధాని మోడీ అన్నారు. ఓట్ల రాజకీయంకోసం ఇప్పుడు ఆయన పేరును వాడుకుంటోందని మండిపడ్డారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని మారోసారి టార్గెట్ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినదంతా.. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించేదని అన్నారు.. బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ దుర్వినియోగం చేసిందని ఆరోపించారు, సామాజిక సంస్కర్త పట్ల ఆ పార్టీ దారుణంగా ప్రవర్తించిందన్నారు..

**- న్యూఢిల్లీ, (నినాదం):**

## లిక్కర్ కేసులో మిథున్‌రెడ్డికి ఏం సంబంధం?

**నాకు డబ్బుపై వ్యామోహం లేదు..**

**ఐదేళ్లు కష్టపడితే మన టైమ్ వస్తుంది**

కష్టాలు వచ్చినప్పుడే ధైర్యంగా ఉండాలి
కావాలనే వైసీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు
సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్



2వ పేజీలో..

కష్టాలు అందరికీ వస్తాయి, కానీ కష్టాలు తట్టుకుంటేనే ఇంకా రెట్టింపు మంచి రోజులు వస్తాయని ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. వైసీపీ రాజ్యసభ సభ్యులు పార్టీని వీడటం సహా.. పార్టీ నేతలు, కార్యకర్తలపై నమోదవుతున్న కేసులపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. తమ పార్టీ నేతలపై చంద్రబాబు సర్కార్ తప్పుడు కేసులు పెడుతోందని ఆరోపించారు. అంతేకాదు.. లిక్కర్ విషయంలో మిథున్ రెడ్డి పేరును తీసుకురావడంపైనా ఆయన తీవ్రంగా స్పందించారు. లిక్కర్ కేసులో మిథున్ రెడ్డికి ఏం సంబంధం అని ప్రశ్నించారు.

-అమరావతి, (నినాదం)

రేపు వైసీపీలో చేరనున్న

## మాజీ మంత్రి




ఆంధ్రా పాలిటిక్స్ లో కీలక పరిణామం చోటుచేసుకోబోతోంది. ఏపీ మాజీ పీసీసీ చీఫ్, మాజీ మంత్రి సాకె శైలజానాథ్ అధికార కూటమి పార్టీలను కాదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరేందుకు సిద్ధమయ్యారు. ఇటీవలే ఆయన జగన్ తో భేటీ కాగా ఆయన చేరికకు గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చారు. దీంతో ఆయన అధికారికంగా వైసీపీ లో చేరేందుకు సన్నద్ధం అవుతున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు తాడేపల్లి లోని వైసీపీ ప్రధాన కార్యాలయంలో జగన్ సమక్షంలో శైలజానాథ్ ఆ పార్టీ కండువా కప్పుకోనున్నారు.

## ఏప్రిల్ 30న చార్‌ధామ్ యాత్ర ప్రారంభం

**భక్తుల రిజిస్ట్రేషన్‌పై అధికారుల సమీక్ష**

**న్యూఢిల్లీ, (నినాదం):** ఈ సంవత్సరం చార్‌ధామ్ యాత్ర ఏప్రిల్ 30న అక్షయ తృతీయ పండుగ నాడు ప్రారంభమవుతుంది. గంగోత్రి, యమునోత్రి ధామ్ తలుపులు తెరవడంతో యాత్ర ప్రారంభం అవుతుంది. బద్రీనాథ్ ఆలయ తలుపులు మే 4న తెరుచుకుంటాయి. కేదార్‌నాథ్ ధామ్ తెరిచే తేదీని మహాశివరాత్రి పండుగనాడు నిర్ణయిస్తారు. ఈ మేరకు గర్హ్వాల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే అధ్యక్షతన జరిగిన యాత్ర నిర్వహణ కమిటీ సమావేశం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.



4వ పేజీలో..

నినాదం
శుక్రవారం। తెలంగాణ
7 ఫిబ్రవరి 2025
www.ninadam.co.in

# ఎన్నికల హామీలకు కట్టుబడి ఉన్నాం



**అమరావతి, (నినాదం):** ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు పెరగకూడదని నిర్ణయించినట్లు సీఎం తేల్చి చెప్పారు. సమగ్ర పవర్ మేనేజ్‌మెంట్‌తో రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు వీలైతే తగ్గాలే తప్ప పెరగకూడదని వెల్లడించారు. సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాలను వేగవంతం చేసేలా కలెక్టర్లు, విద్యుత్ ఎస్ఈలకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. విద్యుత్ సంస్కరణల్లో భాగంగా 7.5 లక్షల ఉద్యోగాల హామీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.కేబినెట్ భేటీ ముగిసిన తర్వాత ఆయన కొద్దిసేపు మంత్రులతో మాట్లాడారు. వచ్చే మూడు నెలలు జనంలోకి వెళ్లి పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంత్రులు కీలకంగా వ్యవహరించి ప్రచారం నిర్వహించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం పథకం అమలుపై మంత్రులతో చర్చించారు. ఏప్రిల్‌లో మత్స్యకార భరోసా ఇవ్వడంపై దృష్టి పెట్టాలని మంత్రులకు సూచించారు. అన్నదాత సుఖీభవకు సంబంధించి విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలకు రాష్ట్రం మరో రూ.14 వేలు కలిపి ఇచ్చే అంశంపై దృష్టి పెట్టాలన్నారు. కేంద్రంతోపాటు మూడు విడతలుగా రాష్ట్ర ఆర్థిక సాయం ఇవ్వాలని యోచిస్తున్నట్లు తెలిపారు. బడులు తెరిచే నాటికి డీఎస్సీ పోస్టులు భర్తీ చేయాలని ఆదేశించారు. ఎన్ని పెట్టుబడులు అమల్లోకి వచ్చాయో ఎప్పటికప్పుడు పరిశీలించి అందుకు తగ్గట్టు ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలు పునః ప్రారంభం అయ్యేలోగా డీఎస్సీ నియామకాలు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. నకిలీ రిజిస్ట్రేషన్లను అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. శాఖల వారీగా మంత్రుల పనితీరు మెరుగుపడాలని సీఎం అన్నారు. అందరూ గేరు మార్చాలని సూచించారు. 'మొదటి ఆరు నెలలు మంత్రుల పనితీరును అంతగా పట్టించుకోలేదు. ఇకపై ఎవరినీ ఉపేక్షించను. నిరంతర పర్యవేక్షణ ఉంటుంది. ఆఫ్‌లైన్ ద్వారా కాకుండా బెస్ట్ సోర్సింగ్ సిబ్బందిని శాఖల వారీగా తీసుకోవచ్చు. వాట్సప్ గవర్నెన్స్‌కు మంచి స్పందన వస్తోంది. వివిధ పథకాల అమలు తీరుపై చేయిస్తోన్న సర్వేలో సానుకూల స్పందన వస్తోంది' అని అన్నారు. ఇకపై నాణ్యమైన, పోషక విలువలు కలిగిన సన్న బియ్యంతో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై కేబినెట్‌లో చర్చ జరిగింది. మెనూలో చేసిన మార్పులపై సమావేశంలో లోకేశ్ వివరించారు. ప్రాంతాల వారీగా పిల్లలు ఇష్టపడి తినే విధంగా మెనూలో తీసుకొచ్చిన మార్పులను లోకేశ్ ప్రస్తావించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలుకు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సహకారాన్ని లోకేశ్ కోరారు. ఈ పథకం అమలుకు అవసరమైన నాణ్యమైన పోషకాలు కలిగిన సన్న బియ్యం పౌరసరఫరాల శాఖ వద్ద అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ తెలిపారు.

## తలసేమియా బాధితుల కోసం
# 15న మ్యూజికల్ నైట్

**అమరావతి, (నినాదం):** తలసేమియా బాధితుల సహాయం కోసం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఈ నెల 15న విజయవాడలో మ్యూజికల్ నైట్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ ఆధ్వర్యంలో మ్యూజికల్ నైట్ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమాల వివరాలను నారా భువనేశ్వరి, తమన్ మీడియాకు వివరించారు. విజయవాడలో జరగనున్న మ్యూజికల్ నైట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరుకానున్నారు ఈ షో తాను చేయడం చాలా సంతోషంగా ఉందని మ్యూజిక్ డైరెక్టర్ తమన్ అన్నారు. నారా భువనేశ్వరి ఈ కార్యక్రమం చేయాలి అని తనను అడిగారని.. తలసేమియా భాదితులకు సహాయం కోసం అని చెప్పగానే తాను వెంటనే ఈ కార్యక్రమంకి వస్తా అని చెప్పానన్నారు. నారా భువనేశ్వరి తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద కార్యక్రమం తనకు అప్పగించారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రం కోసం పగలు రాత్రి పని చేస్తున్నారని, ఈ షో ద్వారా వచ్చే ప్రతి రూపాయి తలసేమియా భాదితులకు వెళ్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ ఆధ్వర్యంలో ఈనెల 15 న విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో యుఫోరియా మ్యూజికల్ నైట్ జరుగుతుందని నారా భువనేశ్వరి తెలిపారు. తలసేమియా బాధితుల సహాయార్థం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేడుక నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ హాజరవుతున్నారని చెప్పారు. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అని ఎన్టీఆర్ నమ్మారని, ఎన్టీఆర్ స్ఫూర్తితో ఎన్టీఆర్ ట్రస్టు ఏర్పాటు జరిగిందని ఆమె అన్నారు. రక్తదానం చాలా మంది జీవితాలను నిలబెడుతుందని.. రక్తదానం కార్యక్రమాల్లో అందరూ పాల్గొనాలని ఆమె పిలుపిచ్చారు. తలసేమియా బాధితులు శ్వాస తీసుకోడానికి కూడా ఇబ్బంది పడతారని నారా భువనేశ్వరి అన్నారు. వారి కోసమే ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆమె మరొకసారి స్పష్టం చేశారు.

# నకిలీ యాప్స్‌తో మోసాలు
## ఖాతాదారులను హెచ్చరించిన ఎల్ఐసి

**న్యూఢిల్లీ, (నినాదం):** ఫేక్ యాప్స్‌తో అప్రమత్తంగా ఉండాలంటూ ప్రభుత్వరంగ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎల్ఐసి తన పాలసీదారులకు సూచించింది. తమ పేరు మీద నకిలీ యాప్స్ సర్క్యులేట్ అవుతున్నట్లు దృష్టికి రావడంతో తాజాగా పబ్లిక్ అడ్వైజరీని జారీ చేసింది. అలాంటి యాప్స్ వలలో పడొద్దని సూచించింది. 'ఎల్ఐసీ ఇండియా పేరు మీద కొన్ని నకిలీ మొబైల్ అప్లికేషన్లు చెలామణి అవుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. కాబట్టి పాలసీహోల్డర్లు, కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలి. ఎల్ఐసీ ఇండియా అధికారిక వెబ్‌సైట్, ఎల్ఐసీ డిజిటల్ యాప్, ఎల్ఐసీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఇతరమార్గాల ద్వారా లావాదేవీలు జరపాలి' అని సూచించింది. ఇతర మార్గాల ద్వారా చేసే చెల్లింపులకు ఎల్ఐసీ బాధ్యత వహించబోదని స్పష్టంచేసింది. ఎల్ఐసీ అధికారిక యాప్‌ను గుర్తించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటే.. వెబ్‌సైట్‌లోకి వెళ్లి సంబంధిత లింక్‌పై క్లిక్ చేసి మీకు కావాల్సిన యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపింది. నకిలీ యాప్స్ అని గమనిస్తే ఫిర్యాదు చేయాలని సూచించింది.

# సరికొత్తగా పరీక్షాపై చర్చా
## 10న ఢిల్లీ భారత్ మండపం వేదిక
## ప్రధానితోపాటు దీపికా పడుకోనే జగ్గీవాసుదేవ్ రాక

**న్యూఢిల్లీ, (నినాదం):** విద్యార్థుల్లో పరీక్షలంటే భయాన్ని పోగొట్టేందుకు ప్రధానమంత్రి ఏటా 'పరీక్షా పే చర్చ' కార్యక్రమాన్ని నిర్వహిస్తోన్న మోడీ...ఈ ఏడాది కూడా ఫిబ్రవరి 10న ఢిల్లీలోని భారత్ మండపం టౌన్ హాల్‌లో ఏర్పాటుచేశారు. అయితే, ఎప్పటి మాదిరిగా కాకుండా ఈసారి 'పరీక్షా పే చర్చ 2025 ను కొత్త ఫార్మాట్‌లో సరికొత్తగా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది ప్రధాని మోదీతో పాటు బాలీవుడ్ నటీనటులు, ఇతర రంగాల ప్రముఖులు కూడా ఇందులో పాల్గొనున్నట్లు అధికారులు వెల్లడించారు.సద్గురు జగ్గీ వాసుదేవ్, నటీనటులు దీపికా పదుకొణె , విక్రాంత్ మస్సే, భూమి పడ్నేకర్, దిగ్గజ బాక్సర్ మేరీ కోమ్, పారా అథ్లెట్ అవని లేఖరా, రచయిత రుజుతా దివేకర్, ఎడెల్‌వీస్ మ్యూచువల్ ఫండ్ సీఈఓ రాధికా గుప్తా, మానసిక నిపుణురాలు సోనాలీ సబర్వాల్, ఫుడ్ ఫార్మర్ రేవంత్ హిమత్‌సింగ్కా, టెక్నికల్ గురూజీ గౌరవ్ చౌధరీ వంటి ప్రముఖుల పాడ్‌కాస్ట్ ఎపిసోడ్స్‌ను ప్రదర్శించనున్నారు.

# అన్నివ్యవస్థలను భ్రష్టు పట్టించిన జగన్
## ఇరిగేషన్ డైరీ అవిష్కరణలో మంత్రి నిమ్మల

**విజయవాడ, (నినాదం):** ఏపీ ఇరిగేషన్ ఎన్జీవోస్ అసోసియేషన్ డైరీను మంత్రులు నిమ్మల రామానాయుడు, సత్య కుమార్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గత అయిదేళ్ళ పాలనలో ఇరిగేషన్ శాఖతో పాటు అన్ని వ్యవస్థలనూ వైసీపీ భ్రష్టుపట్టించిందని మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో ముఖ్యమంత్రి చేయని విధ్వంసం గత ఐదేళ్లలో జరిగిందన్నారు. డ్రెయిన్స్ , గేట్లు, షట్టర్లు, లాక్స్, రోప్స్ కు గ్రీజు వంటి కనీస మైంటనేన్స్ కూడా చేయలేదన్నారు. గత పాలనలో జరిగిన నష్టాలు పూడ్చడానికి మంత్రులు, ఉద్యోగులు డబుల్ వర్క్ చేయాల్సి వస్తోందని అన్నారు. ఈ క్రమంలోనే 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఒకటి రెండు సంవత్సరాల్లో హంద్రీనీవా, వెలిగొండ, చింతలపూడి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంటి ప్రాధాన్యత ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చే శక్తి ఇరిగేషన్ శాఖకే ఉందని పేర్కొన్నారు.

# అమరావతి టెండర్లకు ఇసి అనుమతి

**అమరావతి, (నినాదం):** ఏపీ రాజధాని అమరావతిలో నిర్మాణ పనులకు సంబంధించి టెండర్లు పిలిచేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతిచ్చింది. కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పక్రియ కొనసాగుతోంది. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో సీఆర్‌డీఏ పరిధిలో చేపట్టబోయే పనులకు అనుమతి కోసం ఇటీవల సీఆర్‌డీఏ అధికారులు ఈసీకి లేఖ రాశారు. దీనిపై స్పందించిన ఈసీ.. రాజధానిలో పనులకు అభ్యంతరం లేదని లేఖ ద్వారా స్పష్టం చేసింది. టెండర్లు పిలిచేందుకు అనుమతించింది. అయితే, ఎన్నికల పక్రియ పూర్తయ్యాక మాత్రమే టెండర్లు ఖరారు చేయాలని లేఖలో పేర్కొంది.

# పెళ్లి వేడుకకు వేదికగా రాష్ట్రపతి భవన్
## సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ పూనమ్ గుప్తా వివాహం

**న్యూఢిల్లీ, (నినాదం):** ఎప్పుడూ లేనివిధంగా..తొలిసారిగా రాష్ట్రపతి భవన్ పెళ్లి వేదిక కాబోతోంది.ఈ పెళ్లి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదంతో జరుగబోతోంది. మధ్యప్రదేశ్‌కు చెందిన సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ పూనమ్ గుప్తా వివాహం రాష్ట్రపతి భవన్‌లో జరగనుంది. అందుకు ఈనెల 12న ముహూర్తం కుదిరింది. ద్రౌపది ముర్ము ప్రత్యేకంగా ఈ అవకాశం ఇవ్వడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి. పూనమ్ గుప్తాకు జమ్ముకశ్మీర్‌లో సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్‌గా పనిచేస్తున్న అవ్నీష్ కుమార్‌తో వివాహం ఖరారైంది. ఫిబ్రవరి 12న వీరి వివాహం జరగనుంది. పెళ్లి ఆహ్వానం అందించే సమయంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వారి వివాహం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో వివాహం చేసుకోవాలని సూచించారట. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ వివాహాన్ని రాష్ట్రపతి భవన్‌లోని మదర్ థెరిస్సా క్రౌన్ కాంప్లెక్స్‌లో నిర్వహించుకోవాలని సూచించారు. ఈ అరుదైన అవకాశాన్ని పూనమ్ గుప్తా, అవ్నీష్ కుమార్, వారి కుటుంబ సభ్యులు సంతోషంగా అంగీకరించారు. దీనితో దేశ చరిత్రలో మొదటి సారి రాష్ట్రపతి భవన్‌లో మోగనున్న పెళ్లి భాజా మోగనుంది.పూనమ్ గుప్తా ప్రస్తుతం రాష్ట్రపతి భవన్ భద్రత విభాగంలో పీఎస్ఓ హోదాలో పని చేస్తున్నారు. తన విధుల్లో అత్యంత క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేస్తున్న పూనమ్ గుప్తాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పలుమార్లు ప్రశంసించారు. గణతంత్ర దినోత్సవంలో సీఆర్పీఎఫ్ మహిళా దళానికి సారథ్యం వహించిన పూనమ్ గుప్తా రాష్ట్రపతి దృష్టిలో మరింత మంచి స్థానం సంపాదించారు. పూనమ్ గుప్తా విద్య, కెరీర్ ప్రయాణం చూస్తే.. ఆమె చిన్నతనం నుంచే ధైర్యవంతురాలు. నవోదయ విద్యాలయంలో చదివిన పూనమ్ గుప్తా గణితంలో గ్రాడ్యుయేషన్, ఆంగ్ల సాహిత్యంలో మాస్టర్స్ డిగ్రీ చేశారు. గ్వాలియర్‌లోని శివాజీ విశ్వవిద్యాలయంలో బీఈడీ పూర్తి చేశారు. 2018లో యూపీఎస్సీ సీఏపీఎఫ్ పరీక్షల్లో 81వ ర్యాంక్ సాధించి అసిస్టెంట్ కమాండెంట్‌గా చేరారు. మొత్తానికి రాష్ట్రపతి భవన్‌లో పెళ్లి చేసుకునే అరుదైన అవకాశం ఇప్పటి వరకు ఎవరికి కలగలేదు. ఇది పూనమ్ గుప్తా సేవల పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉన్న కృతజ్ఞతను స్పష్టంగా చూపిస్తోంది. ఈ వివాహం రాష్ట్రపతి భవన్‌కు మరింత ప్రత్యేకతను తీసుకరానుంది.

# అంబేడ్కర్‌ను ఏనాడూ గౌరవించని కాంగ్రెస్

అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఎప్పుడూ గౌరవించలేదు.. అంబేద్కర్‌ను ఓడించేందుకు కుట్రలు చేసిందని విమర్శించారు.. కానీ, ఇప్పుడు ఓట్ల కోసం జై భీమ్ నినాదాలు చేస్తోంది.. కాంగ్రెస్ రంగులు మార్చే పార్టీ అని దుయ్యబట్టారు.. ఎస్సీ, ఎస్టీల ఆర్థిక వెనుకబాటు ఉన్నన్ని అంబేద్కర్ తొలగించాలని అన్నారు.. కానీ, కాంగ్రెస్ ఆ పని చేయలేకపోయిందన్నారు..కాంగ్రెస్ బీఆర్ అంబేద్కర్‌తో దారుణంగా వ్యవహరించింది? వారు ఆయనను వ్యతిరేకించారు.. బాబాసాహెబ్ చెప్పినదంతా కాంగ్రెస్‌ను వ్యతిరేకించిందే అని ప్రధాని మోదీ అన్నారు. ప్రతిదానికి డాక్యుమెంట్స్ ఎవిడెన్స్ ఉన్నాయి.. వాటిని ధ్వంసం చేసి వచ్చిన ఆయన.. ఎన్నికల్లో బాబాసాహెబ్ ఓడిపోయేలా కాంగ్రెస్ ఎటువంటి రాయిని వదిలిపెట్టలేదన్నారు.. ఎందుకంటే వారు ఆయనను సహించలేకపోయారు.. భారతరత్నకు ఆయన అర్హుడని భావించలేదు అంటూ ఫైర్ అయ్యారు.. సబ్ కా సాత్ కాంగ్రెస్‌కు సాధ్యం కాదు అని స్పష్టం చేశారు.. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనేది కాంగ్రెస్ పార్టీకి అర్థం కాని విషయం అని పేర్కొన్నారు.. కాంగ్రెస్ విషయానికొస్తే? వారు సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ ఆశించడం పెద్ద తప్పు? అది వారి ఆలోచనలకు అతీతమైనది.. వారి రోడ్ మ్యాప్ కు కూడా సరిపోదు.. ఎందుకంటే అది ఒక పెద్ద పార్టీ.. ఒక రాజవంశానికి అంకితం చేయబడింది కాబట్టి.. వారికి సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ సాధ్యం కాదు అని విమర్శించారు. మేం స్కిల్ డెవలప్‌మెంట్‌తో వెనుకబడి వర్గాల జీవితాలను మెరుగు పరిచే ప్రయత్నం చేస్తున్నాం.. విశ్వకర్మ యోజనతో చేతివృత్తులవారి అభివృద్ధికి చర్యలు తీసుకున్నాం అన్నారు మోడీ.. కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యం చేసిన పేదలను మేం గౌరవిస్తున్నాం.. పేదల అభివృద్ధే మా ప్రథమ ప్రాధాన్యం అని స్పష్టం చేశారు.. కేవలం అర్హులకే లబ్ధి చేకూరేలా పథకాలను రూపొందించి అమలు చేస్తున్నాం.. పదేళ్లలో సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ మార్పును గమనిస్తున్నాం.. ఎస్సీ, ఎస్టీలను బలోపేతం చేస్తున్నాం.. ఓబీసీలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇవ్వలేదు.. మేం వచ్చాక ఓబీసీల డిమాండ్లను నెరవేర్చాం.. దేశంలో దివ్యాంగుల గురించి మేము మొదట పనిచేస్తున్నాం.. దివ్యాంగుల కోసం ఎన్నో రకాల పథకాలు చేపట్టాం.. ట్రాన్స్‌జెండర్ల గౌరవంతో బతికేలా చర్యలు తీసుకున్నాం అని ప్రధాని మోడీ వెల్లడించారు..

# లిక్కర్ కేసులోమిథున్‌రెడ్డికి ఏం సంబంధం?

మిథున్ రెడ్డి తండ్రి ఏ శాఖ మంత్రి.. ఆయనకు మద్యానికి సంబంధం ఏంటి? అని ప్రశ్నించారు. ఎవరో ఒకరిని ఇరికించడం, కేసు పెట్టడం ద్వారా వైసీపీని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని జగన్ ఆరోపించారు. 'ఎవరైనా డబ్బులు ఎందుకు ఇస్తారు.. మద్యం రేట్లు మేము పెంచామా.. మద్యం బేసిక్ రేట్లు పెంచి.. సరఫరా తగ్గించినందుకు నాకు లంచాలు ఇస్తారా.. రేట్లు పెంచి సరఫరా పెంచిన చంద్రబాబుకు మామూళ్లు ఇస్తారా.. నాలాగా ఎవరైనా చంద్రబాబు బటన్ నొక్కలేకపోతున్నారు.. నాకు డబ్బు పై వ్యామోహం లేదు.. అందుకే డీబీటీలో రెండున్నర లక్షల కోట్లు ఇచ్చాం.' అని వైఎస్ జగన్ తన హయాంలో చేసిన పనులను చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో వైసీపీని వీడుతున్న రాజ్యసభ సభ్యుల అంశాన్ని జగన్ ప్రస్తావించారు. ముఖ్యంగా.. విజయసాయి రెడ్డి అంశాన్ని పేర్కొన్నారు. 'వైసీపీ నుంచి బయటకు వెళ్లే ప్రతి రాజ్యసభ సభ్యుడికి విశ్వసనీయత ఉండాలి. ప్రలోభాలకు లొంగో.. భయపడో లేక రాజీపడో అటు పోతే.. విశ్వసనీయత సంగతేంటి.. రాజకీయాల్లో కష్టాలు ఉంటాయి. ఐదేళ్లు కష్టపడితే మన టైమ్ వస్తుంది. విశ్వసనీయత ముఖ్యం. ఇది విజయసాయిరెడ్డికైనా మిగతా వారికైనా వర్తిస్తుంది.' అని జగన్ అన్నారు. ఇక అసెంబ్లీకి రావడంపైనా జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి వస్తే తమకు మాట్లాడే సమయం ఇస్తారా? అని జగన్ ప్రశ్నించారు. అసెంబ్లీలో సీఎంకు ఎంత సమయం ఇస్తారో తమకూ అంతే సమయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే అసెంబ్లీకి వెళ్లేది లేదని తేల్చి చెప్పారు జగన్. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తరువాత జగన్ అసెంబ్లీ ముఖం చేసింది లేదు. వైసీపీ తరఫున 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే గెలుపొందారు.. అసెంబ్లీలో అధికారపక్షాన్ని ఎదుర్కోవడమనేది భయంతో.. జగన్ అసెంబ్లీకి రావడం లేదు. అసెంబ్లీకి రాకుండా ఉండేందుకు.. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగు పెడతామంటూ మెలిక పెట్టి కూర్చున్నారు జగన్. వాస్తవానికి ఆయన పార్టీ గెలిచిన ఎమ్మెల్యేల లెక్క ప్రచారం అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా రాదు. అయినప్పటికీ తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని జగన్ కోరడం.. రాజకీయ విశ్లేషకులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

# డబుల్ వర్క్ చేయాల్సి వస్తోంది.. మంత్రి నిమ్మల ఆగ్రహం

**విజయవాడ, (నినాదం):** ఏపీ ఇరిగేషన్ ఎన్జీవోస్ అసోసియేషన్ డైరీను మంత్రులు నిమ్మల రామానాయుడు, సత్య కుమార్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.గత అయిదేళ్ళ పాలనలో ఇరిగేషన్ శాఖతో పాటు అన్ని వ్యవస్థలనూ వైసీపీ భ్రష్టుపట్టించిందని మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో ముఖ్యమంత్రి చేయని విధ్వంసం గత ఐదేళ్లలో జరిగిందన్నారు. డ్రెయిన్స్ , గేట్లు, షట్టర్లు, లాక్స్, రోప్స్ కు గ్రీజు వంటి కనీస మైంటనేన్స్ కూడా చేయలేదన్నారు. గత పాలనలో జరిగిన నష్టాలు పూడ్చడానికి మంత్రులు, ఉద్యోగులు డబుల్ వర్క్ చేయాల్సి వస్తోందని అన్నారు. ఈ క్రమంలోనే 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఒకటి రెండు సంవత్సరాల్లో హంద్రీనీవా, వెలిగొండ, చింతలపూడి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంటి ప్రాధాన్యత ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చే శక్తి ఇరిగేషన్ శాఖకే ఉందని పేర్కొన్నారు.

# యూజిసి నిబంధనలు దేశ సంస్కృతిపై దాడి



**న్యూఢిల్లీ, (నినాదం):** యూజీసీ ముసాయిదా విద్యాపరమైన చర్య మాత్రమే కాదని, ఇది మన చరిత్ర, సంప్రదాయం, సంస్కృతి, భాషలపై దాడి చేసేందుకు ఆరెస్సెస్ చేస్తున్న ప్రయత్నం అని కాంగ్రెస్ ఎంపి, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఇదే విషయాన్ని తాను కొంతకాలంగా చెబుతున్నానని అన్నారు. ఈ దేశంలో ఒకే చరిత్ర, ఒకే సంప్రదాయం, ఒకే భాష విధించాలనే ఆలోచనతోనే వారు రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని అన్నారు. వివిధ రాష్ట్రాల విద్యా వ్యవస్థపై వారు చేస్తున్న ఈ ప్రయత్నం తమ ఎంజెడాను ముందుకుతీసుకెళ్లేందుకే అని రాహుల్ విమర్శించారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రవేశపెట్టిన నూతన ముసాయిదా నిబంధనలు భాజపాయేతర రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో ముసాయిదాకు వ్యతిరేకంగా డీఎంకే విద్యార్థి విభాగం గురువారం దిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసనలకు దిగింది. ఈ నిరసనలో డీఎంకే ఎంపీ కనిమొళి కరుణానిధితో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పాల్గొన్నారు. యూజీసీ ప్రవేశపెట్టిన ముసాయిదాను తాము వ్యతిరేకిస్తున్నట్లు అఖిలేశ్ యాదవ్ తెలిపారు. ఈ నూతన విధానం యూనివర్సిటీలను పారిశ్రామికవేత్తలకు అప్పగించే కుట్రగా ఆయన పేర్కొన్నారు. ఈ విధానానికి తాము ఎప్పటికీ మద్దతు ఇవ్వబోమన్నారు. వర్సిటీలు, కళాశాలల్లో అధ్యాపకులు, బోధనా సిబ్బంది నియామకం, పదోన్నతి కనీస అర్హతలు, ఉన్నత విద్యలో ప్రమాణాల నిర్వహణకు మార్గదర్శకాలు-2025 పేరిట యూజీసీ ఇటీవల ఓ ముసాయిదాను విడుదల చేసింది. అందులోని పలు అంశాలు బాగా వివాదాస్పదమవుతున్నాయి. ఇప్పటివరకు విశ్వవిద్యాలయాల అధిపతులైన ఉపకులపతుల నియామకం రాష్ట్ర ప్రభుత్వ అధికార పరిధిలో ఉంది. నూతన ముసాయిదా ప్రకారం ఆ అధికారం ఛాన్సలర్లుగా ఉన్న గవర్నర్ల చేతుల్లోకి వెళ్తుంది. ఈ మార్పును భాజపాయేతర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా నిరసిస్తున్నాయి. తమిళనాడు, కేరళ వంటివి ఈ ముసాయిదాను వ్యతిరేకిస్తూ చట్టసభల్లో తీర్మానం కూడా చేశాయి.

## ఎస్వీ అగ్రికల్చర్ యూనివర్సిటీకి
# బాంబు బెదిరింపు!



**తిరుపతి, (నినాదం):** తిరుపతిలో బాంబు బెదిరింపు వార్త కలకలం సృష్టించింది. ఎస్వీ అగ్రికల్చర్ యూనివర్సిటీని ఐఈడీతో పేల్చేస్తామంటూ గుర్తు తెలియని వ్యక్తులు బెదిరింపులకు దిగారు. ఈ మేరకు గురువారం ఉదయం కళాశాలకు మెయిల్ అందడం తో సిబ్బంది షాక్‌కు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది తిరుపతి ఎస్పీకి సమాచారం అందించారు. ఆ తర్వాత వెంటనే పోలీసులు బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవిందు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. చివరకు ఎలాంటి బాంబు గుర్తించలేదు. దాంతో ఫేక్ బెదిరింపులుగా పోలీసులు పేర్కొన్నారు. అయితే, కేరళ నుంచి ఈ మెయిల్ వచ్చినట్లుగా కళాశాల వర్గాలు పేర్కొన్నాయి. గత రెండునెలల కిందట సైతం తమిళనాడు నుంచి బెదిరింపు

# రేపు వైసీపీలో చేరనున్న మాజీ మంత్రి

ఈ కార్యక్రమానికి పలువురు వైసీపీ నాయకులు, శైలజానాథ్ మద్దతుదారులు పెద్ద ఎత్తున హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి.కాగా, శింగనమల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన శైలజానాథ్, రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ పార్టీ బలహీనపడటంతో ప్రత్యక్ష రాజకీలయాలకు దూరంగా ఉంటూ వచ్చారు.. శైలజానాథ్, వైఎస్సార్,కిరణ్ కుమార్ రెడ్డి మంత్రివర్గంలో ప్రాథమిక విద్యా శాఖ మంత్రిగా పని చేశారు. గత కొన్నాళ్లుగా వైసీపీ తో ఆయనకు సంబంధాలు పెరుగుతుండటంతో చివరకు అధికార పార్టీలో చేరాలని నిర్ణయం తీసుకున్నారు. ఈచేరిక వైసీపీకి మరింత బలం చేకూర్చ నుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నాయి. ముఖ్యంగా రాయలసీమ రాజకీయాల్లో శైలజానాథ్‌కు ఉన్న అనుభవం, ఆయన అనుచర బలం వైసీపీని మరింత పటిష్టం చేయనున్నారు.

# మోహన్ లాల్, సింగర్ రాకీ మిట్టల్‌పై ఆరోపణలు

**న్యూఢిల్లీ, (నినాదం):** హర్యానా బీజేపీ చీఫ్ మోహన్ లాల్ బదోలి, సింగర్ భగవాన్ అలియాస్ రాకీ మిట్టల్‌లు తనపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని కేసు పెట్టిన ఢిల్లీ మహిళపై హర్యానా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పంచకుల లోని సెక్టార్ 5 పోలీస్ స్టేషన్ లో రాకీ మిట్టల్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఢిల్లీ మహిళపై భారతీయ న్యాయ్ సంహిత సెక్షన్లు 308(2), 308(5), 351(2), 61 కింద కేసు నమోదు చేశారు. ఇదే కేసులో పంచకులకు చెందిన అమిత్ బిందాల్‌తో పాటు మరో మహిళపై కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. జనవరి 21, 22 తేదీల్లో రాకీ మిట్టల్‌కు ఒక మహిళ కాల్ చేసి గ్యాంగ్ రేప్ కేసులో కాంప్రమైజ్‌కి రావడానికి రూ.50 లక్షలు ఇవ్వాలని కోరింది. అయితే రాకీ మిట్టల్ డబ్బులు ఇవ్వడానికి నిరాకరించడంతో బ్లాక్ మెయిలింగ్‌కు దిగిందిన రాకీ మిట్టల్ ఆరోపి స్తున్నారు. అమిత్ బిందల్‌తో పాటు మరో మహిళ తనతో పాటు మోహన్ లాల్ బదోలిని హనీ ట్రాప్ కేసులో ఇరికించాలని చూసినట్లు పేర్కొననాడు. పంచకులలో నిర్మాణంలో ఉన్న తన ఇంటికి వచ్చి గలాటా సృష్టించారని ఫిర్యాదులో తెలిపాడు. అయితే అన్ని రకాలుగా మమ్మల్ని ఇరికించాలని ప్రయత్నించి విఫలం కావడంతోనే హిమాచల్‌ప్రదేశ్ లోని సోలన్ జిల్లాలో తప్పుడు కేసు పెట్టినట్లు రాకీ చెబుతున్నాడు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయో గించి ఫేక్ వీడియోలు సృష్టించి తనను, మోహన్ లాల్ బదోలిని బెదిరిస్తున్నట్లు రాకీ పేర్క న్నాడు. మిట్టల్ తన మ్యూజిక్ ఆల్బమ్‌లో అవకాశం కల్పిస్తానని, బదోలి తనకు ప్రభుత్వం ఉద్యోగం రావడం లో హెల్ప్ చేస్తానని మోసంచేసినట్లు తెలిపింది. 2023జూలై3న సోలన్ లోని ఒక హోటల్లో తనపై లైంగిక దాడికి పాల్పడ్డారని ఆమె కేసుపెట్టింది.అయితే అవన్నీఫేక్ ఆరో పణలను పేర్కొంటూ మిట్టల్ ఫిర్యాదు చేయడంతో సదరు మహిళపై కేసునమోదు చేశారు.

# విద్యుత్ ఛార్జీలు ఒక్క పైసా పెంచం

రిజిస్ట్రేషన్ల శాఖలో డాక్యుమెంట్‌ల రిజిస్ట్రేషన్ కు డైనమిక్ క్యూ మేనేజ్మెంట్ సిస్టమ్ ప్రవేశ పెట్టే ప్రతిపాదన పై కేబినెట్ చర్చించింది. తిరుపతి జిల్లాలోని చెన్నై - బెంగుళూరు పారిశ్రామిక కారిడార్‌లో భూములు కోల్పోయిన వారికి పరిహా రంగా ఎకరానికి 8లక్షల చొప్పున ఇచ్చేందుకు కేబినెట్‌లో ప్రతిపాదించారు. భారత్‌లో తయారైన విదేశీ మద్యం, బీర్, ఎఫ్ ఎల్ స్పిరిట్ లపై అదనపు రిటైల్ ఎక్సైజ్ టాక్స్ సవరణ కు కేబినెట్ లో ఆమోదం తెలిపిన ట్లు సమాచారం. విశాఖ గాజువాక రెవెన్యూ గ్రామ పరిధిలో వెయ్యి గజాల వరకు అభ్యంతరం లేని భూముల నిర్మాణానికి క్రమబద్ధీకరణకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. గాజువాకను ప్రత్యేకంగా తీసుకుని ఈ ప్రాంతంలో వెయ్యి గజాల వరకు కూడా సవరణ చేయలని నిర్ణయం తీసుకున్నారు. కొంత కాలంగా చర్చగా ఉన్న పట్టాదారు పుస్తకం విషయంలో కూడా చట్టసవరణకు వచ్చిన ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోద ముద్ర వేసింది. ఏపీ నాలెడ్జ్ సొసైటీ, కెపాసిటీ బిల్డింగ్ 2025కు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎమ్ఎస్ఏఈ పాలసీని గతంలోనే రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు సంబంధించి వారికి మరిన్ని ప్రోత్సహకాలు అందించే విధంగా కేబినెట్‌లో కీలక నిర్ణయం తీసుకు న్నారు. పరిశ్రమలను రాష్ట్రానికి రప్పించడంతో పాటు.. రాష్ట్రంలోని మహిళా పారిశ్రామికవేత్త లను ప్రోత్సహించాలని నిర్ణయించారు. మరోవైపు పోలవరం నిర్వాసితులకు పునరావాసం కల్పించే అంశం పైన కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. సంక్షేమ పథకాల అమలు.. ఎమ్మెల్సీ ఎన్నికల తో పాటుగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణ పైన మంత్రివర్గంలో చర్చించినట్లు తెలుస్తోంది.

# జగన్‌వి ఉత్తర కుమార ప్రగల్భాలు

నేను బటన్ నొక్కా.. బటన్ నొక్కా అని చెబుతున్న జగన్.. బటన్ నొక్కి ప్రజలకు బటర్ మిల్క్ ఇచ్చాడు అంటూ సెటైర్లు వేశారు.ఇక, వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో గుండెపోటు అన్నారు.. వైఎస్ అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేయడానికి పోలీసులు వెళ్తే అడ్డుకున్నారు.. వైఎస్ జగన్ రెప్పకు దెబ్బతగిలితే అది హత్య, మీ చిన్నాను హత్య చేస్తే కనపడదా..? అంటూ నిలదీశారు ఆదినారాయణరెడ్డి.. జమ్మలమడుగులో మా గ్రామానికి చెందిన వ్యక్తి ఏదో చేస్తే అది నేను చేశాను అట? అసాంఘిక కార్యకలాపాలు చేయించే వ్యక్తిని చెప్పుతో కొడతా.. అంటూ హెచ్చరించారు.. నేనే పోలీసులులను అదేశించా? అసాంఘిక కార్యకలాపాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరాను అన్నారు.. నా కార్యకర్తలకు ఉద్యోగాలు కోసం పోరాడుతున్నాను.. అంతే తప్ప నేను పరిశ్రమలకు పెట్టే వారికి వ్యతిరేకంగా పని చేయలేదని స్పష్టం చేశారు.. వాల్తేరు డివిజన్ కాదని, విశాఖ కు రైల్వే డివిజన్ ఇచ్చాం.. దవోస్ లో చర్చలు జరిగాయి.. 10 వేల కోట్లతో కడపకు స్టీల్ ఎ÷-లాంట్ రాబోతోంది.. జగన్ ను ఏకాకిని చేస్తాం అని ఆదినారాయణరెడ్డి అన్నారు. జలజీవన్ మిషన్ కు భారీగా నిదులు తెచ్చాం? జగన్ సార్ ది పెద్ద అంగడి, అవినాష్, పెద్దిరెడ్డి, విజయ సాయి రెడ్డి వీళ్లది సూపర్ మార్కెట్, మిగిన వైసీపీ వారిది చిల్లర అంగడి అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# క్రీడాకారులకు ప్రోత్సాహకాలు విడుదల
## నగదు ప్రోత్సాహకాలు ప్రకటించిన ఎపి ప్రభుత్వం
## శాప్ చైర్మన్ రవి నాయుడు వెల్లడి

**అమరావతి, (నినాదం):** ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డితోపాటు శాప్ చైర్మన్ రవినాయుడు విజ్ఞప్తితో క్రీడా ప్రోత్సాహకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. క్రీడాకారులకు ప్రోత్సహకాలు విడుదల చేయడంపై శాప్ చైర్మన్ రవి నాయుడు గురువారం అమరావతిలో విలేకర్లతో మాట్లాడుతూ.. గత వైసీపీ పాలనలో రూ.11,68,62,288 క్రీడా ప్రోత్సాహ కాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ ప్రోత్సాహకాలు అందక దాదాపు 224 మంది రాష్ట్రంలోని క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. 189 మంది క్రీడాకారులకు రూ.7,96,62,289 నగదును కూటమి ప్రభుత్వం ఈ రోజు విడుదల చేసిందన్నారు. క్రీడాకారులకు ప్రోత్సహకాలు విడుదల చేయడంతో సీఎం చంద్రబాబుతోపాటు మంత్రి నారా లోకేష్‌కు శాప్ చైర్మన్ రవినాయుడు కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు.. ప్రోత్సహకాలు విడుదల చేయడంపై క్రీడాకారులతో పాటు క్రీడా సంఘాలు సైతం హర్షం వ్యక్తం చేశాయి. రాష్ట్రంలోని క్రీడాకారుల సమస్యలను ఇటీవల సీఎం చంద్రబాబు దృష్టికి రవి నాయుడు తీసుకు వెళ్లిన విషయం విదితమే. గత వైసీపీ ప్రభుత్వంలో క్రీడాకారులకు ఎటువంటి ప్రోత్సహాకాలు అందజేయలేదు. దీంతో వందలాది మంది క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ?న్నారు. ఇక ఎన్నికలకు కొద్ది రోజుల ముందు ఆడుదాం ఆంధ్ర పేరుతో అట్టహసంగా క్రీడలను ఏర్పాటు చేశారు. క్రీడాకారుల కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం వివరణ ఇచ్చింది. అందుకోసం భారీగా నిధులు సైతం కేటాయించారు. కానీ ఇది సైతం అంతగా సక్సెస్ కాలేదు. అంతేకాదు.. ఇందులో భారీ కుంభకోణం చోటు చేసుకుందంటూ ఆరోపణలు సైతం వెల్లువెత్తిన సంగతి తెలిసిందే.

# రాజకీయాల్లో వ్యక్తిత్వం ముఖ్యం

**అమరావతి, (నినాదం):** వైకాపాను వీడిన రాజ్యసభ ఎంపీలపై ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ స్పందించారు. రాజకీయాల్లో వ్యక్తిత్వం, విశ్వాసం ముఖ్యమన్నారు. ప్రలోభాలకు లొంగో, భయపడో వ్యక్తిత్వం తగ్గించుకుంటే ఎలా.. అని ప్రశ్నించారు. విజయసాయిరెడ్డి సహా పార్టీ నుంచి వెళ్లిపోయిన అందరికీ ఇదే వర్తిస్తుందన్నారు. ఇంకా ఒకరో.. అరో వెళ్లిపోయేవాళ్లుంటే వాళ్లకైనా అంతేనని వ్యాఖ్యానించారు. వైకాపా నేడు ఉందంటే అది నాయకుల వల్ల కాదని చెప్పారు. ఇటీవల విజయసాయిరెడ్డి వైకాపా ప్రాథమిక సభ్యత్వానికి, ఎంపీ పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. రాజకీయాల నుంచి పూర్తిగా వైదొలుగుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ నేపథ్యంలో జగన్ స్పందించారు.

# జైలులో దస్తగిరి బెదిరింపులు

అనంతరం చైతన్యరెడ్డి, ప్రకాశ్‌రెడ్డిని విచారణకు పిలవనున్నారు. శుక్రవారం, శనివారం కడప జైలులో విచారణ కొనసాగనుంది. దస్తగిరి ఫిర్యాదుతో ఇప్పటికే.. వివేకా హత్య కేసులో నిందితుడైన దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి కుమారుడు డా.దేవిరెడ్డి చైతన్యరెడ్డితో పాటు కడప కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ ఐఎన్ఎస్ ప్రకాశ్, జమ్మలమడుగు డీఎస్పీ నాగరాజు, ఎర్రగుంట్ల సీఐ ఈశ్వరయ్యలపై కేసు నమోదైంది. అక్రమ నిర్బంధం, నేరపూరిత బెదిరింపు, ఉద్దేశపూర్వక దాడి, హాని కలిగించటం, తప్పుడు సాక్ష్యాలివ్వాలని బెదిరించటం తదితర అభియోగాలు వారిపై నమోదయ్యాయి. 2023 అక్టోబరు, నవంబరు నెలల్లోనే తనను బెదిరించారని అప్పట్లో దస్తగిరి, ఆయన భార్య పలుమార్లు చెప్పినా వైకాపా అధికారంలో ఉండటంతో కేసు నమోదవలేదు. ఆనాటి ఘటనపై దస్తగిరి రెండు రోజుల కిందట ఫిర్యాదు చేశారు. దీంతో పులివెందుల అర్బన్ పోలీసుస్టేషన్‌లో ఫిబ్రవరి 5న కేసు నమోదైంది.

# మంత్రి గొట్టిపాటితో గ్రానైట్ యజమానులు కీలక భేటీ



**అమరావతి, (నినాదం):** గ్రానైట్ రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆ అసోసియేషన్ సభ్యులకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హామీ ఇచ్చారు. గురువారం అమరావతిలోని మంత్రి గొట్టిపాటి కార్యాలయంలో ఆయనతో గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు, ఉమ్మడి ప్రకాశం జిల్లా గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈ రంగంలో నెలకొన్న సమస్యలను మంత్రి గొట్టిపాటి దృష్టికి వారు తీసుకెళ్లారు. కూలీల కొరతతోపాటు గ్రానైట్ ఎగుమతులు సైతం తగ్గాయని తెలిపారు.అలాగే గిట్టుబాటు ధర సైతం దక్కడం లేదంటూ మంత్రి ఎదుట వారు వాపోయారు. ఈ నేపథ్యంలో అందరికీ ఉపయుక్తంగా మరింత పారదర్శకంగా పారిశ్రామిక విధానం అమలు చేయాలని మంత్రి గొట్టిపాటిని ఈ సందర్భంగా వ్యాపారులు కోరారు. అలాగే గ్రానైట్ పరిశ్రమకు సంబంధించి విద్యుత్‌తోపాటు వివిధ రకాల రాయితీలు కల్పించాలని మంత్రి గొట్టిపాటికి గ్రానైట్ వ్యాపారులు, యజమానులు వివరించారు. పరిశ్రమకు సంబంధించి విద్యుత్‌తో పాటు వివిధ రకాల పారిశ్రామిక రాయితీలను కల్పించాలని మంత్రికి వారు ఈ సమావేశంలో విజ్ఞప్తి చేయగా.. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.

# సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్నారా..?..

: సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యం నెరవేరేలా బీసీ బిడ్డలు సివిల్ సర్వీసెస్‌లో ఉత్తీర్ణులై అత్యున్నత కొలువులు సాధించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ఆకాంక్షించారు. విజయవాడ గొల్లపూడిలో ఉన్న బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సివిల్స్ కోచింగ్ సెంటర్‌ను గురువారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా వంట గది, విశ్రాంతి గదులను పరిశీలించారు. అనంతరం సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులతో మంత్రి సవిత మాట్లాడారు. మౌలిక వసతులు, భోజన సదుపాయం గురించి అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థుల హాజరు, అధ్యాకుల బోధన గురించి కూడా ఆరా తీశారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పాటు విద్యాబోధన కూడా బాగుందని అభ్యర్థులు సంతృప్తి వ్యక్తంచేశారు.మంత్రి సవిత మాట్లాడుతూ కార్పొరేట్‌కు ధీటుగా బీసీ స్టడీ సర్కిల్ ద్వారా సివిల్స్ సర్వీసెస్ శిక్షణ అందజేస్తున్నామన్నారు. బీసీ బిడ్డలు అత్యున్నత స్థానాల్లోనూ, ఉన్నత కొలువుల్లోనూ నిలవాలన్నది సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వినియోగించుకుని సివిల్స్ లో ఉత్తీర్ణత సాధించాలని మంత్రి సవిత తెలిపారు. ఏమైనా ఉంటే నేరుగా తనకు ఫోన్ చేయాలంటూ తన ఫోన్ నెంబర్ ను అభ్యర్థులకు అందజేశారు. మీ నుంచి మేం ఆశించేది మీ విజయమే' అని మంత్రి స్పష్టం చేశారు.

# వేలెడంత అనుమతులు కొండంత తవ్వకాలు



- కొండని త్రవ్వి గ్రావెల్ తోలుతున్న అక్రమార్కుడు
- పట్టించుకోని రెవెన్యూ మైనింగ్ అధికారులు
- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి

**మణుగూరు ఫిబ్రవరి 6(నినాదం) :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో సాంబయ్య గూడెం గుట్టపై అక్రమార్కుల రాజ్యమేలు తుంది. వేలెడంత అనుమతితో కొండని తొలిచేస్తున్న పట్టించుకోని రెవెన్యూ మైనింగ్ అధికారుల వైనం. అక్రమార్కులకు అదుపు అదుపు లేకుండా కొండ నీ తొలుస్తూ అక్రమ గ్రావెల్ తోలకాలు జరుగుతున్న సంబంధిత అధికారులైన రెవెన్యూ మైనింగ్ అధికారులు పట్టినట్టు వ్యవహరిస్తున్నారు. అక్రమార్కులు మైనింగ్ శాఖ అధికారుల నుంచి రెండు క్యూబిక్ మీటర్ల వరకే పర్మిషన్ తీసుకుని కొండనే తొలిచేస్తున్నారు అయినా పట్టించుకునే నాధుడు లేదు. భద్రాద్రి పవర్ ప్లాంట్ లో ప్రైవేట్ కాంట్రాక్టు గా పనిచేస్తున్న వీళ్ళు అక్రమ గ్రావెల్ తోలుకాలకి అలవాటు పడి కోట్ల రూపాయలు ప్రభుత్వానికి గండి కొడుతున్నారు. స్థానికులు ప్రశ్నించిన మైనింగ్ శాఖ అనుమతులు ఉన్నాయని బుకాయిస్తూ అక్రమ తవ్వకాలకు నిత్యం జరుపుతున్నారు.భారీ ప్రొక్లెన్ సహాయంతో సాంబయ్య గూడెం గుట్టపై గ్రావెల్ అక్రమ తవ్వకాలు చేస్తూ అక్రమంగా భద్రాద్రి పవర్ ప్లాంట్ కి తరలిస్తున్నారు. కాంట్రాక్టర్ పనుల కంటే అక్రమ తోలకాలతో గుత్తి గారికి లక్షల రూపాయలు పోగేసుకుంటున్నట్లు ప్రజ లు ఆరోపిస్తున్నారు. స్థానిక గ్రామపంచాయతీ పాలన అధికారులు లేక పోవడంతో అక్రమార్కుడికి విక్రమార్కుల్లాగా రెచ్చిపోతున్నారు. రెవెన్యూ శాఖ అధికారులు సంప్రదించగా గ్రావెల్ కోరితో ఎటువంటి అనుమతులు లేవని స్పష్టంగా వెల్లడిస్తున్నారు. అయినా అక్రమ తవ్వకాలకు అలవాటు పడిన అక్రమార్కులు స్థానికులను సైతం భయభ్రాంతులను గురిచేస్తూ తాను ఇష్టం సారంగా అక్రమ తవ్వకాలు తవ్వుతున్నట్టు ప్రజలు ఆరోపిస్తున్నారు. మైనింగ్ శాఖ అధికారులను సంప్రదించగా వారు ఫోన్లు ద్వారా అందుబాటులో దొరకడం లేదని ఆరోపణ వినిపిస్తున్నాయి. ఇంత భారీ ఎత్తు లో కొండనే తవ్వి పట్టపగలే ప్రజల కళ్ళ ఎదురినే అక్రమార్కుడు రాజమౌళితుంటే కొండపై ఎగిరే పక్షులే కావు కావు మంటున్నాయి తప్పు? సంబంధిత అధికారులకు చీమకుట్టినట్టు కూడా లేదని ఆరోపణ వినిపిస్తున్నాయి. ఇంత పెద్ద ఎత్తులో అక్రమార్కుడు భారీగా గ్రావెల్ తోల్కాలు తోలుతున్న అధికారులు స్పందన పై పలు అనుమానాలు తావిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ గ్రావెల్ తోలుకాలను నిలుపుదల చేయాలని ప్రజా ప్రతినిధులు సైతం విజ్ఞప్తి చేస్తున్నారు.

# పారిశ్రామిక వాడలో మత్స్యకారుల్ని ప్రత్యేకంగా పరిగణించండి



## ప్రతి ఒక్కరికీ సొసైటీ సభ్యత్వాలు కల్పించండి

- సొసైటీ సభ్యత్వాలు లేక పథకాల లబ్ధి కోల్పోతున్న మత్స్యకారులు
- పరిశ్రమల కాలుష్యంతో చెరువులు విషపూరితంగా మారుతున్నాయి
- మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లిన నీలం మధు ముదిరాజ్
- సానుకూలంగా స్పందించి... విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశం
- జిన్నారం మండలం కొడకంచి ఆదినారాయణ స్వామి జాతర, ఇస్నాపూర్ పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలకు రావాలని ఆహ్వానం

**జిన్నారం/పటాన్ చెరు ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్):**
పటాన్ చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడ లోని ఇస్నాపూర్ గ్రామ మత్స్యకారులను ప్రత్యేకంగా పరిగణించాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టేడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ కోరారు. గురువారం ఇస్నాపూర్ మత్స్యకార సోదరులతో కలిసి తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ఎన్విరాన్మెంట్ శాఖ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండా సురేఖ ని హైదరాబాద్ లోని వారి నివాసంలో కలిసి మత్స్యకారుల సమస్య పై వినతి పత్రం అందించారు. అనంతరం ఈనెల 8వ తేదీన జిన్నారం మండలం కోడకంచి ఆదినారాయణ స్వామి జాతర మరియు ఈనెల 21వ తేదీన ఇస్నాపూర్ పెద్దమ్మతల్లి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమాలకు హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ పాశమైలారం పారిశ్రామిక వాడలో వెలువడుతున్న కాలుష్యం కారణంగా ఈ ప్రాంతంలో చెరువులు విషపూరితంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల నుంచి వస్తున్న వ్యర్థ జలాలు చెరువులో కలవడం వల్ల ఇప్పటికే ఈ ప్రాంతంలో చాలా చెరువులలో చేప పిల్లలు మృత్యువాత పడుతున్నాయన్నారు. ఏ ఏ పరిశ్రమల ద్వారా చెరువులకు నష్టం జరుగుతుందన్న విషయాన్ని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ద్వారా విచారణ జరిపి నిగ్గు తేల్చాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని చెరువుల్లో కాలుష్యం వల్ల చేపల పెంపకానికి అనువుగా లేకపోవడంతో ఇక్కడ మత్స్యకార సభ్యులకు సొసైటీలో సభ్యత్వం కల్పించే విషయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆయన వాపోయారు. దీంతో ఇక్కడ మత్స్యకారులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పథకాలలో అర్హత సాధించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాశమైలారం పారిశ్రామికవాడలో నెలకొన్న ఈ పరిస్థితుల నేపథ్యంలో ఇస్నాపూర్ మత్స్యకారులను ప్రత్యేకంగా గుర్తించి జిల్లా మత్స్యకార సహకార సంఘంలో సభ్యులుగా చేర్చుకోవాలని మరియు పరిశ్రమల నుంచి ప్రతి సంవత్సరం నష్ట పరిహారం ఇప్పించాలని ఆయన మంత్రిని కోరారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన మంత్రి కొండా సురేఖ సంబంధిత విజ్ఞప్తి పత్రంపై వెంటనే సంతకం చేసి పీసీబీ అధికారులకు విచారణ జరిపి నివేదిక ఇవ్వవలసిందిగా ఆదేశాలిచ్చారు, పారిశ్రామిక వాడలోనీ మత్స్యకారులకు న్యాయం జరిగే విధంగా శాశ్వత పరిష్కారం దిశగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిన్నారం బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దాసరి శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం, గుమ్మడిదల మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, నర్సింగ్ రావు, ప్రతాప్ రెడ్డి,మాణిక్ రావు, నారబోయిన శ్రీనివాస్, వీర్నాల సత్యనారాయణ, సుంకర బోయిన మహేష్,కొడకంచి ఆలయ అర్చకులు, ఇస్నాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మన్నే రాఘవేందర్,ఉళ్ళ శంకర్, ప్యాట నర్సింలు,యాదగిరి, పెంటయ్య, గోపాల్,రాజు, సోములు, మనోహర్, దశరథ్, రవి తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయ్యాలి

- శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి
- సికింద్రాబాద్ నియోజకవర్గం, బన్సీలాల్ డివిజన్, పద్మారావు నగర్ కాలనీలో పలు పనులకు శంకుస్థాపనలు చేసిన

**హైదరాబాద్, (నినాదం):**
సికింద్రాబాద్ నియోజకవర్గం బన్సీలాల్ డివిజన్‌లోని పద్మారావు నగర్ కాలనీలో రూ. 57.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న పార్క్, వి.డి.సి.సి రోడ్లకు సనత్ నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ హేమలత, జిహెచ్ఎంసి అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవడమే లక్ష్యమని డిప్యూటీ మేయర్ తెలిపారు.





# స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ యొక్క 26వ సర్వసభ్య సమావేశం

**హైదరాబాద్, (నినాదం):**
స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ యొక్క 26వ సర్వసభ్య సమావేశం ప్రధాన కార్యదర్శి రాజగోపాలన్ శ్రీరామ్, అధ్యక్షులు చక్రవర్తుల శ్రీధర్ గారి ఆధ్వర్యం లో జనవరి 25, 26 తేదీల్లో హైదరాబాద్లో గల ది అడ్రస్ కన్వెన్షన్ (నార్సింగి) లో నిర్వహించడం జరిగింది. సుమారు 6000 మంది SBI స్టాఫ్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.. ప్రధాన కార్యదర్శి శ్రీరాం పదవి విరమణ పొందుతున్న కారణంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా చక్రవర్తుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస శాండిల్య ఎన్నిక అవ్వడం జరిగింది.వివిధ మాడ్యూల్స్ కి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది..కొత్త కార్యవర్గం ఫిబ్రవరి 3వ తేదీన శాస్త్రోక్తంగా, సభ్యుల హర్షధ్వానాల మధ్య తమ భాధ్యతలను స్వీకరించారు..యూనియన్ సభ్యులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు శుభాభినందనలు తెలియచేయడం జరిగింది.




# కార్పొరేట్ల కనుసన్నల్లో కేంద్ర ప్రభుత్వం

- మోడీ పాలనలో 1 కోటి 94 లక్షల కోట్లు కు పెరిగిన అప్పు - కుల గణనపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి లెక్కలు బయటపెట్టాలి
- కుల గనణ పై ప్రజల్లో అపోహలు తొలగించాలి - సిపిఐ నాయకుడు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్):**
హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం లో గురువారం రోజు సిపిఐ నాయకుడు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి మండలంలో పర్యటించాడు. కొత్తకొండ ఆలయ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా తల్లి ఇటీవల మరణించగా గురువారం చాడ వెంకటరెడ్డి కొత్తపల్లిలో వారి కుటుంబాన్ని పరామర్శించి మరణించిన చంద్రశేఖర్ గుప్త తల్లికి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లతో కలిసి నడుస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ జాన్సన్ చేస్తున్నాయని అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చినప్పుడు నుండి 1 కోటి 94 లక్షల కోట్ల అప్పులు చేసి భారత ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నాడని అన్నారు. కార్పొరేట్ల చేతిలో లక్షల కోట్ల వ్యాపారం సాగుతుంది మరోవైపు ప్రజల సంక్షేమం మరచి దేశ వ్యవస్థలను పూర్తిగా అంతర్గతము రాజకీయాన్ని ప్రేరేపిస్తున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ హిందుత్వ ఎజెండాతో ఇతర మతాలను రెండో శ్రేణిగా కొనసాగుతూ ప్రజల మధ్య రెచ్చగొట్టే విధంగా తన విధానాలను కొనసాగిస్తూ లౌకిక ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిలో విధంగా కేంద్ర ప్రభుత్వం నడుస్తుంది. ప్రజాస్వామ్యాన్ని లౌకిక తత్వాన్ని భారత రాజ్యాంగాన్ని కాపాడడం కోసం ప్రజలు చైతన్యం కావాలని ప్రజాస్వామ్యవాదులు కదిలి రావాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాలా మధ్యప్రదేశ్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వారిచ్చిన హామీల ను రైతు భరోసా రెండు లక్షల రుణమాఫీ ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికుల అంగన్వాడీ కార్యకర్తల ను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు సంబంధించిన నిధులను విడుదల చేసి పేదవారిని ఆదుకోవాలని చట్టంలో ఉన్న అంశాలను అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో బీసీ జనాభా జనగణన రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన దీనిపై ప్రజల్లో అనేక అపోహలు నెలకొని ఉన్నాయి, పూర్తిస్థాయి లెక్కలతో సహా ప్రజల ముందు ఉంచి వారి అపోహలను దూరం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌశల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, ఉట్కూరి రాములు, కర్రే లక్ష్మణ్, రైతు సంఘం నాయకులు కొంగల రామచంద్ర రెడ్డి, ఆదరి రమేష్, మార్పు సంజీవరెడ్డి, సుంచు కుమారస్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.




**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా **VALIGONDA** బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి **09.05.2025** నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

**Muthoot Finance Ltd**
Survey No 32అ, Ground Floor, Nalgonda Road, Valigonda (Village), Valigonda (Mandal), Yadadri District, Telangana State, Pin – 508112.
Phone No - 09188902857 / 09633014557.
Email id - mgval4557@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise


**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా శ్రీ లావుడ్య శంకర్ S/o. చందర్ గారు ఈ దిగువ కనబరిచిన ఆస్తిని రిజిష్టర్ సేల్ డీడ్ నెం 22630/2018 (SRO ఫారూఖ్ నగర్) ద్వారా కొన్నారు. ఇట్టి ఆస్తికి సంబందించిన ఒక ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ నెం900/2000/ పోయినది. తదుపరి పోలీస్ కంప్లైంట్ ఇవ్వడం జరిగినది. తదుపరి పోలీస్ వారు విచారణ జరిపి సర్టిఫికేట్ జారిచేసినారు. ఇట్టి మిస్సింగ్ సర్టిఫికేట్ ఆధా రంగా వారు సదరు డాక్యుమెంటు యొక్క నఖలు కాపీ పొంది బ్యాంకు రుణం పొందాలని బ్యాంకు వారిని సంప్రదించడం జరిగింది. కావున ఇట్టి డాక్యుమెంటు ఎవరికైన దొరికిన లేదా ఏదైన అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్న ఎడల ఈ క్రింది చిరునామాకు 7 రోజులలోగా తగిన ఆధారాలతో సంప్రదించగలరు. తదుపరి ఆక్షేపణలు చెల్ల నేరవు.

**ఆస్తి షెడ్యూలు :**
ప్లాట్ నెం. 258, విస్తీర్ణం:150 చ. గజాలు, సర్వే నెం. 9, హాజిపల్లి, ఫారూ ఖ్ నగర్ మండలం, షాద్ నగర్ మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా.

**హద్దులు:**
తూర్పు: సర్వే నెం 9/p, పడమర: ప్లాట్స్. 257, ఉత్తరం: 20 అడుగుల రోడ్డు, దక్షిణం: సర్వే నెం. 9/p

**ABDUL KHADEER**
B.Com LL.B.
**ADVOCATE & NOTARY**
H.No.4-2-16/8/4/2/5 Ramaiah Bowli MAHABUBNAGAR - 500001 (TS) 9849894232

**IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM XXIV ADDI CHIEF JUDGE COURT CITY CIVIL CORT AT: HYDERABAD**
**MV.OP. NO.62 OF 2023**

**Between**
Shaik Lateefa ...Petitioner
**And**
Veerapp aand Others. ...Respondents

To,
1. Pasham Naresh Kanth Yadav,S/o.Late Gopi Nath Yadav ,Occ:Business,R/o.Flat No 205,2nd Floor,Prakriti Nivas,Indra Prastha Colony, Bandlaguda, Hyderabad. (Owner of the Lorry bearing No,TS-12-UB-0685) ………..R2

Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on 5-3-2025.at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

**(BY ORDER OF COURT)**
M/s.M.Srinivas Reddy, Advocate
R/o. Flat No.502,Rainbow Towers,Sri Laxmi Nagar Colony,Road No.2 Moosarambagh Hyderabad.

**కెనరా బ్యాంక్**
భారత ప్రభుత్వ రంగ సంస్థ
सिंडिकेट Syndicate
**ఎఆర్ఎం బ్రాంచ్**
గ్రౌండ్ ఫ్లోర్, సర్కిల్ ఆఫీస్ బిల్డింగ్, రైల్ నిలయం ప్రక్కన, సికింద్రాబాద్-500026
PH : 040- 27725260, 27725259,E MAIL : cb2752@canarabank.com

**SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొను హక్కు**

దిగువ వారికి, రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు) హామీదారు(లు) (1) శ్రీ. పి రామకృష్ణ గౌడ్ తండ్రి శ్రీ కిష్టయ్య పి. ఇ.నెం. 7-1-72/2/10, విష్ణు ప్లాజా, ధరమ్ కరణ్ రోడ్, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ -500016. మరియు ఫ్లాట్ నెం. 401/డి, 4వ అంతస్తు, ఎంసిహెచ్ నెం. 7-1-215/బి/జి, సర్వే నెం. 76, తిరుమల టవర్స్, బహుల్‌ఖాన్‌గూడ, ధరమ్ కరణ్ రోడ్, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500016. (1) శ్రీమతి సుగుణ పి భర్త శ్రీ పి రామకృష్ణ గౌడ్ ఇ.నెం. 7-1-72/2/10, విష్ణు ప్లాజా, ధరమ్ కరణ్ రోడ్, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ -500016. మరియు ఫ్లాట్ నెం. 401/డి, 4వ అంతస్తు, ఎంసిహెచ్ నెం. 7-1-215/బి/జి, సర్వే నెం. 76, తిరుమల టవర్స్, బహుల్‌ఖాన్‌గూడ, ధరమ్ కరణ్ రోడ్, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500016.
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇక ముందు "చట్టము"గా వ్యవహరించబడును) లోని సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొను హక్కులను వినియోగించుకొనుటకు నోటీసు.
SARFAESI రూల్స్‌లోని రూల్ 8(6)తో చదవబడే చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద ఈ నోటీసు జారీచేసి చట్టము క్రింద కెనరా బ్యాంక్, ఎఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్, తెలంగాణ (ఇకమీదట సెక్యూర్డ్ క్రెడిటార్‌గా రెఫర్ చేయబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారును నియమించినారు. సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీత/సంస్థ అయిన పి రామకృష్ణ గౌడ్ తండ్రి శ్రీ కిష్టయ్య పి. తనఖాదారుగా మరియు హామీదారులుగా (పైన తెలిపిన పేర్లతో) లను డిమాండ్ చేస్తూ రూ. 43,10,751/- (రూపాయలు నలభై మూడు లక్షల పది వేల ఏడు వందల యాభై ఒకటి మాత్రమే) మరియు వడ్డీతో నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లించమని డిమాండ్ చేస్తూ తేది: 07.08.2010తో డిమాండ్ నోటీసును జారీచేసిన విషయము మీకు విదితమే. కానీ డిమాండ్ నోటీసులలో తెలిపిన పైన తెలిపిన మొత్తము తిరిగి చెల్లించుటలో రుణగ్రహీతలు/సంస్థ, తనఖాదారులు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున అధీకృత అధికారి స్వాధీనతా నోటీసు తేది: 23.07.2011 నాటి స్వాధీనతా నోటీసులో తెలిపిన ఆస్తులను సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద లాంఛనముగా/ భౌతికముగా స్వాధీనము చేసుకోవడమైనది. అట్టి లాంఛనముగా/ భౌతికముగా స్వాధీనతా నోటీసును ప్రభాతవార్త (తెలుగు) & ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) దిన పత్రికలలో యాక్ట్ లోని నిబంధనల క్రింద తేది: 27.07.2011న ప్రచురించినారు.
SARFAESI రూల్స్‌లోని రూల్ 8(6)తో చదవబడుతూ SARFAESI యాక్టు, 2002లోని నిబంధనలు అనుసరించి తేది: 31.12.2024 నాటికి రూ. 61,86,226.91/- (రూపాయలు అరవై ఒక్క లక్షల ఎనభై ఆరు వేల రెండు వందల ఇరవై ఆరు మరియు పైసలు తొంభై ఒకటి మాత్రమే) + తదుపరి వడ్డీ, ధరలు మరియు వ్యయములతో పూర్తిగా ఈ నోటీసు స్వీకరణ తేది 30 రోజులలోగా చెల్లించి, సెక్యూర్డ్ క్రెడిటార్ స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు మరియు రీ క్లయిమ్ చేసుకొనుటకు ఆఖరి మరియు తుది అవకాశముగా మీ అందరికి తెలియజేయడమైనది, విఫలమైనచో సదరు చట్టం క్రింద సెక్యూర్డ్ ఆస్తులను అమ్ముటకు దిగువ తెలిపిన విధానములలో ఒకదానిని ఎంచుకొనెదరని ఈ దిన పత్రికలో ప్రచురించబడును.
i. సెక్యూర్డు ఆస్తులతో వ్యవహరించు వ్యక్తుల నుండి కొటేషన్లను పొందుట ద్వారా లేదా ఆస్తుల కొనుగోలులో ఇతర విధములైన ఆసక్తులతో లేదా ii. ప్రజానీకము నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా iii. ఇ-వేలం విధానము ద్వారా కలుపుకొని బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా iv. ప్రైవేట్ ఒప్పందం ద్వారా.
సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద దిన పత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురణ తేది కంటే ముందే ఏ సమయంలోనైనా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొను హక్కు కలిగియున్నారు. విఫలమైనచో సదరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖా ఆస్తిని విడిపించుకొను మీ హక్కును కోల్పోవుదురు. ఏదైనా ఇతర చట్టము లేదా/ సదరు చట్టము క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు గల ఏదైనా ఇతర హక్కులను వినియోగించుకొనుటకు మాత్రమే జారీచేసినారు.
తేది: 03.02.2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

**Protium**
**ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, ఆఫీస్: ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**బహిరంగ ప్రకటన**
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) క్రింద)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద ప్రత్యామ్నాయాల సేవల నోటీసు.

ఈ నోటీసు ద్వారా క్రింద తెలిపిన రుణగ్రహీతలకు తెలియజేయడమేమనగా ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్ మరియు అంతకుముందు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్) నుండి వారు పొందిన రుణ సదుపాయములపై బకాయిలు చెల్లించుటలో విఫలమైనందున వారి రుణ ఖాతాలను ఆర్‌బిఐ సూచనల మేరకు ఎన్‌బిఎఫ్‌సి పుస్తకములలో నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది. అనంతరం ఎన్‌బిఎఫ్‌సి వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI యాక్ట్)లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన సంబంధిత రుణగ్రహీతలకు ఆఖరిగా తెలిసిన చిరునామాలకు రుణగ్రహీతల పేరున డిమాండ్ నోటీస్ జారీచేసి క్రింద తెలిపిన వివరముల ప్రకారం సంబంధిత నోటీస్/లు ల తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత డిమాండ్ నోటీస్/లు లలో తెలిపిన బకాయి మొత్తములను, ఒప్పంద రేటు ప్రకారం క్రింద తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొ॥గు వాటితో తిరిగి చెల్లించమని డిమాండ్ నోటీస్ జారీ చేసినారు. అయినప్పటికీ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (SARFAESI రూల్స్) లోని రూల్ 3 ప్రకారం ఈ ప్రచురణ ద్వారా ప్రత్యామ్నాయ సేవలను బ్యాంక్ వారు వినియోగించుకున్నారు.

| రుణ ఖాతా నెం. రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా | ఎన్‌పిఏ తేది | డిమాండ్ నోటీస్ తేది | దిగువ తేదీ నాటికి పూర్తి బకాయి మొత్తం (ఐఎన్‌ఆర్) |
|---|---|---|---|
| రుణ ఖాతా నెం. **GS018EEL2358644** (రుణగ్రహీత) 1. ఎఆర్ ఫర్నీచర్ మరియు బెడ్ వర్క్స్ దాని యజమాని మహమ్మద్ అజాం తండ్రి లేట్ మహమ్మద్ జీలాని @ మహమ్మద్ జిలాని (సహ-రుణగ్రహీత), 2. మహమ్మద్ అజాం తండ్రి లేట్ మహమ్మద్ జీలాని @ మహమ్మద్ జిలాని, 3. రబియా బేగం భర్త మహమ్మద్ అజాం తండ్రి లేట్ మహమ్మద్ జీలాని @ మహమ్మద్ జిలాని 6. కింద చిరునామాలు - 9 8 506 ఫతే దర్వాజ చోటా బజార్ గోల్కొండ ఫోర్ట్ సర్కిల్ 15 సర్కిల్ 15 హైదరాబాద్ - 500 008, తెలంగాణ. మరియు ఇంటి నెం. 9-11-2/1/142, చోటా బజార్, గోల్కొండ, హైదరాబాద్ - 500008, తెలంగాణ | 31. 12. 2024 | 10 జనవరి, 2025 | 06 జనవరి, 2025 నాటికి రూ. 25,36,267.06/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల ముప్పై ఆరు వేల రెండు వందల అరవై ఏడు మరియు పైసలు ఆరు మాత్రమే) |
| సెక్యూర్డ్ ఆస్తులు/తనఖా ఆస్తుల వివరణ: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, గోల్కొండ ఫోర్ట్ మోతీ దర్వాజ, సాదత్‌నగర్ వద్ద మున్సిపల్ నెం. 9-11-2/1/142/1 (పాత పోర్షన్ యొక్క కరస్పాండింగ్ ఇ.నెం. 9-11-2/1/142) ఆవరణములో 53.00 చ.గ.లు లేదా 44.30 చ.మీ.ల విస్తీర్ణముతో గల గృహము యావదాస్తి (పిటిఐఎన్ నెం. 1130904697). సరిహద్దులు: ఉత్తరం: ఇ.నెం. 9-11-2/1/143తో పొరుగువారి గృహము, దక్షిణం: కామన్ దారి, స్టెయిర్‌కేస్ మరియు ఇ.నెం. 9-11-2/1/142లోని పోర్షన్, తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు. వీటితో పాటు అనుబంధ హక్కులు మరియు అభివృద్ధులు, భవనములు, అన్ని ఇతర హక్కులతో కలుపుకొని | | | |

పైన తెలిపిన రుణగ్రహీత ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా జారీ చేసిన సంబంధిత డిమాండ్ నోటీస్‌లలో మరింత స్పష్టముగా తెలిపినట్లు రావాల్సిన బకాయి మొత్తం, తదుపరి వడ్డీ + ధరలు, చార్జీలు, వ్యయములు మొ॥గు వాటితో చెల్లించమని కోరుతూ, విఫలమైనచో సదరు చట్టము మరియు వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి (లు)లను పరిమితి లేకుండా స్వాధీనం చేసుకొని స్వేచ్ఛ కలిగియుండి మరియు మీ సొంత బాధ్యత మరియు పర్యావసానములతో, రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు)ల బాధ్యతపై సెక్యూర్డ్ ఆస్తిని అమ్ముటకు హక్కు కలిగివున్నారు. SARFAESI యాక్ట్ లోని సెక్షన్ 13(13) ప్రకారం బ్యాంక్‌వారి ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్ముట, లీజు లేదా ఇతర విధములైన బదిలీలు చేయుటకు మిమ్ములను నిషేధించినారని గమనించగలరు. ఇందుకు సంబంధించి ఏవైనా ఇతర చట్టబద్ధ నిబంధనలను మరియు/లేదా SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 29 క్రింద ఎవరైనా ఉల్లంఘించినచో సదరు చట్టంలోని అపరాధ నిబంధనలపై శిక్షార్హులు.
సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) ప్రకారం బదిలీ లేదా అమ్మకపు తేదీ కంటే ముందుగా ఏసమయంలోనైనా ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)కు చెందిన బకాయిలు, చార్జీలు, ధరలు మరియు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)చే వెచ్చించిన వ్యయములతో ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) వారికి చెల్లించినచో మీ సెక్యూర్డ్ ఆస్తిని ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) ద్వారా అమ్ముట లేదా బదిలీ చేయుట నిలిపివేసి మరియు సెక్యూర్డ్ ఆస్తి అమ్మకము లేదా బదిలీ కొరకు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) ద్వారా తదుపరి చర్యలను నిలిపివేయబడును.
ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ, తేది: 07.02.2025 — సం/- అధీకృత అధికారి, ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్

**HDB FINANCIAL SERVICES**
**హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ : శ్రీబాలాజీ PSR టవర్, 1వ అంతస్తు, ఇం.నెం.1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ- 500016.

**(అనుబంధం-IV) స్వాధీనతా ప్రకటన**
**రూల్ 8(1) చూడండి (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 & 9తో చదువబడు సెక్షన్ 13(12)(3) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు **రుణ ఖాతా నెం.14672671**కు సంబంధించి **దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారులు/ హామీదారులు** అయిన **1) యూసఫ్ ఖాన్ మెకానికల్ వర్క్స్**, ఎంజి రోడ్, సూర్యాపేట్, సూర్యాపేట్- 508213, తెలంగాణ **మరియు** ఇం.నెం.1-4-249/101/1/ఎ, విస్తీర్ణం 90 చ.గ.లు బి మాదారం రెవెన్యూ, సర్వే నెం.285ఇ, ఎ. కోటయ్య యొక్క ఇల్లు, డబ్ల్యు : టిక్కి ఇల్లు, సూర్యాపేట్- 508213, తెలంగాణ. **2) ఎండి. యూసఫ్ ఖాన్,** ఇం.నెం.1-4-249/101/1/ఎ, బాలాజీనగర్, మసీద్ రోడ్ దగ్గర, సూర్యాపేట్, సూర్యాపేట్- 508213, తెలంగాణ. **3) మహమ్మద్ జమీలున్నీసా బేగం,** ఇం.నెం.1-4-249/101/1/ఎ, బాలాజీనగర్, మసీద్ రోడ్ దగ్గర, సూర్యాపేట్, సూర్యాపేట్- 508213, తెలంగాణ వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తము తేది : **15.03.2024** నాటికి **రూ.19,76,655.80 (రూపాయలు పంతొమ్మిది లక్షల డెబ్బై ఆరు వేల ఆరు వందల యాభై ఐదు మరియు పైసలు ఎనభై మాత్రమే)** లను సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/ హామీదారు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున రూల్ 8 మరియు 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలియజేయబడిన ఆస్తిని దిగువ సంతకందారు **2025 సంవత్సరం ఫిబ్రవరి 06 రోజున స్వాధీనము** చేసుకోవడమైనదని దరఖాస్తుదారు/ సహ- దరఖాస్తుదారులు/ హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారులు/ హామీదారు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని ఒకవేళ జరిపినట్లయితే మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్స్ లిమిటెడ్ వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ.19,76,655.80 (రూపాయలు పంతొమ్మిది లక్షల డెబ్బై ఆరు వేల ఆరు వందల యాభై ఐదు మరియు పైసలు ఎనభై మాత్రమే)** మరియు దానిపై వడ్డీ & ఛార్జీల క్రింద వర్తించును.
[illegible]
తేది: 06.02.2025 ప్రదేశం: సూర్యాపేట — సం/- అధీకృత అధికారి హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

**HDB FINANCIAL SERVICES**
**హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ : శ్రీబాలాజీ PSR టవర్, 1వ అంతస్తు, ఇం.నెం.1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ- 500016.

**(అనుబంధం-IV) స్వాధీనతా ప్రకటన**
**రూల్ 8(1) చూడండి (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 & 9తో చదువబడు సెక్షన్ 13(12)(3) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు రుణ ఖాతా నెం.24252167కు సంబంధించి దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారులు/ హామీదారులు అయిన [illegible] ... రూ.48,41,935.50 ... [illegible]
తేది: 05.02.2025 ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్




# రాజకీయాల్లో కూడా మాదిగలకు రిజర్వేషన్లు దక్కాలి !

ఎస్సీ వర్గీకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశానికి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందనడంలో సందేహం లేదు. ఇదో చారిత్రక నిర్ణయంగానే చూడాలి. అయితే కేవలం ఉద్యోగాల్లో మాత్రమే గాకుండా ప్రథమంగా రాజకీయ రిజర్వేషన్లు దక్కాలి. అది కూడా ఎల్లకాలం ఒకే కుటుంబానికి ఎస్సీ రిజర్వేషన్లు దక్కరాదు. అంతేగాకుండా ఒకే కుటుంబం రిజర్వేషన్లు తన్నుకుపోవడం కూడా సరికాదు. నిజానికి నిజమైన ఉద్యమం ఇక్కడే మొదలు కావాలి. మందకృష్ణ వీలయితే రాజకీయ ఉద్యమం మొదలు పెట్టాలి. రాజకీయ పదవుల్లో రిజర్వేషన్లు రావాలన్న నినాదం ఎత్తుకోవాలి. తెలంగాణలో తీసుకుంటే కాకాగా పేరున్న వెంకటస్వామి కుటుంబమే మూడు రాజకీయ పదవులు పొందింది. ఇదో రకంగా రిజర్వేషన్లను అపహాస్యంచేయడమే. ఇది ఒకక ఎస్సీల్లోనే కాదు..అన్ని స్థానాల్లో కుటుంబానికి ఒక్కటే సీటు అన్న నినాదం రావాలి. నినాదం కాస్తా రాజ్యాంగ నిర్ణయం కావాలి. కేంద్రంలోసోనియా కుటుంబంలో మూడు పదవులు అంటే ముగ్గురు ఎంపిలుగా ఉన్నారు. తెలంగాణలోనే కెసిఆర్ కుటుంలో నలుగురైదుగురు, చంద్రబాబు కుటుంబంలో నలుగురైదుగురు ఉంటున్నారు. ఓవైసీ కుటుంబంలో ఇద్దరు అన్నదమ్ముల్లో ఇద్దరికిద్దరు జీవితాంతం ఎంపిగా, ఎమ్మెల్యేగా ఉంటున్నారు. ఇలాంటి వాటిపై ఆంక్షలు ఉండాలి. ఒకే కుటుంబ మూలాలు ఉన్న వారికి ఒక్కటే సీటు అన్న రాజ్యాంగ నిర్ణయం రావాలి. ఒక్కరు రెండు పర్యాయాలకు మించి రాజకీయ పదువులు పొందకుండా చూడాలి. ఎస్సీ వర్గీకరణ నేపథ్యంలో ప్రజలంతా ఇలాంటి పోరాటాలు చేయాలి. వేల ఏళ్లుగా షెడ్యూల్డ్ కులాలు అట్టడుగు స్థాయిలో ఉంటున్నారు. వీరంతా వేల సంవత్సరాలనుంచి సామాజిక హక్కులు దక్కకుండా అస్పృశ్యత, అంటరాని తనాన్ని అనుభవించారు.వారికి రాజకీయంగా కూడా పదవులు గట్టిగా దక్కడం లేదు. దక్కినా బిచ్చం మాదిరిగా వేస్తున్నారు. రిజర్వేషన్లు ఉండబట్టి వీరంతా అక్కడక్కడా కొంత ప్రాతినిధ్యం పొందుతున్నారు. రాజ్యాంగంలో15 శాతం రిజర్వేషన్లు కల్పించారు. అయితే ఈ రిజజర్వేషన్లు కూడా కొందరికే దక్కుతు న్నాయి. ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ కారణంగా కొంత మెరుగు పడవచ్చు. మాదిగ ఉపకులాల్లో మరీ అధ్వాన్నంగా ఉన్న వారెందరో ఉన్నారు. షెడ్యూల్డ్ కులాల్లో (ఎస్సి)59 ఉపకులాలు ఉన్నాయని లెక్కలు చెబుతున్నాయి. అయితే ఇందులో ప్రధానంగా ఉన్న కులాలు మాదిగ, మాలలు. ఇందులోనూ మాలలే ఎక్కువ శాతం రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు. జనాభాపరంగా అత్యధికంగా ఉన్నప్పటికీ సామాజికంగా బాగా వెనుకబడ్డ కులం మాదిగ వర్గం మాత్రమే. మాదిగ కులంలోనూ ఇంకా అట్టడుగు స్థాయికి చెందిన డక్కలి వంటి వారు ఉన్నారు. మెజారిటీ జనాభా గల మాదిగ కులానికి రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లలో తగిన వాటా దక్కకపోవడమే కారణంగానే మందకృష్ణ ఉద్యమించాల్సి వచ్చింది. కానీ రాజకీయాలు పెత్తందార్లు, ఉన్నత వర్గాల చేతుల్లో ఉన్న కారణంగా మాదిగల రిజర్వేషన్ పోరాటం మూడు దశాబ్దాలుగా కొనసాగింది. వీరి మధ్య అసమానతల నేపథ్యంలో మాల, మాదిగల మధ్య వైరుధ్యం పెరిగింది. అందుకే తమజాతికి న్యాయం జరగాలన్న పట్టుదలతో మంద కృష్ణమాదిగ నేతృత్వంలో 1994న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడిరది. దీని ఆధ్వర్యంలో ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణ ఉద్యమం మొదలైంది. దీంతో అనాటి ఉమ్మడి ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1996లో వర్గీకరణ అంశంపై జస్టిస్ పి.రామచంద్ర రాజు కమిషన్ నియమించారు. ఈ కమిషన్ షెడ్యూల్డ్ కులాల్ని వెనకబాటుతనం ఆధారంగా ఎ, బి, సి, డిలుగా వర్గీకరణ చేయాలనీ సిఫార్సు చేసింది. ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణను విద్య, ఉద్యోగాల్లో వర్తింప చేయాలని సూచించింది. ఈ కమిషన్ నివేదిక మేరకు 2000 నుంచి అమలు పరిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సి ఉప వర్గీకరణను సుప్రీంకోర్టులో సవాల్ చేయడంతో 2004లో కొట్టివేశారు. దీంతో మాదిగ ఉప కులాలు నిరసన వ్యక్తం చేసి, వర్గీకరణ చట్టబద్ధతకై కేంద్రంపై ఒత్తిడి తెచ్చారు. ఈ నేపథ్యంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం 2007లో ఉషా మెహ్రా కమిషన్‌ను నియమించినది. ఈ కమిషన్ కూడా రిజర్వేషన్ల వర్గీకరణ అవసరమని నొక్కి చెప్పింది. కానీ ప్రభుత్వాలు ఓట్ల రాజకీయం కోసం ఇన్నాళ్లు దాటవేశారు. అయినా చివరకు పోరాటానికి గుర్తింపు దక్కింది. సుప్రీంకోర్టు కూడా ఈ విషయంలో వాస్తవాలు గుర్తించి వర్గీకరణకు ఆమోదం ఇచ్చింది. సుప్రీం కోర్టు తీర్పులో ఎస్సి కులాల్లో ఎక్కువ, తక్కువలున్నాయని దేశం గుర్తించింది. సామాజిక, ఆర్థిక స్థితిగతుల గణాంకాలు సేకరించి, వాటి ఆధారంగా ఉపవర్గీకరణ చేయాలనీ స్పష్టం చేసింది. మాదిగలు కన్నా తక్కువ సంఖ్యా బలం ఉన్న మాలల ఇంతకాలం రిజర్వేషన్‌లను అనుభవించారు. ఎస్సి వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును అధ్యయనం చేసిన తెలంగాణ ప్రభుత్వం , తీర్పును అమలు చేసేందుకు అసెంబ్లీ వేదికగా చర్చించి ఆమోదించడం శుభపరిణామం. ఈ క్రమంలో వీరికి రాజకీయంగా కూడా రిజర్వేషన్లు దక్కాల్సి ఉన్నాయి. దేశంలోని అన్ని రాష్ట్రాలు తెలంగాణను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాల్సి ఉంది. కేంద్రం కూడా రాజకీయ రిజర్వేషన్లలో వీరి వాటాను గుర్తించి రాజ్యాంగ సవరణలు చేస్తే మరీమంచిది. పనిలో పనిగా రాజకీయ రిజర్వేషన్లలో మార్పులు తీసుకుని రావాల్సిన ఆగత్యం గుర్తించాలి. ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణతోనే దళితుల్లో సామాజిక న్యాయం సాధ్యం కాదు. దీన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలి. అన్ని రంగాలలో వీరిని ముందుకు తీసుకువెళ్లాలి. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన ఎస్సి వర్గీకరణను విద్య, ఉద్యోగాలతో పాటు రాజకీయాల్లో కూడా వీరికి ప్రాధాన్యం దక్కేలా చేయాలి. ప్రభుత్వ పథకాలలో,కార్పొరేషన్ లోన్లలో కూడా ప్రాధాన్యం ఇవ్వాలి. జనాభా దామాషా, వెనుకబాటు ఆధారంగా జరుగుతున్న ఈ ఎస్సి వర్గీకరణను రాజకీయాల్లో కూడా దక్కినప్పుడే సంపూర్ణంగా న్యాయం చేకూరగలదు.

# అపార ఘట్టం.. అరుదైన వేడుక..





- నేటి నుంచే త్రిలింగ క్షేత్రంలో మహాకుంబాభిషేకం
- 42ఏండ్ల తర్వాత కాళేశ్వరంలో మహోత్సవం
- ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం
- వివిధ ప్రాంతాల నుంచి బారీగా తరలిరానున్న భక్తులు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ మహాదేవపూర్ (నినాదం):**

దేశంలోనే ప్రసిద్ధిగాంచిన త్రిలింగ క్షేత్రమైన కాళేశ్వరంలో అపార ఘట్టం....అరుదైన వేడుక ప్రారంభం కానుంది. 42ఏండ్ల తర్వాత కాళేశ్వర క్షేత్రంలో మహా కుంబాభిషేక మహోత్సవ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో దక్షిణ కాశీగా పేరుగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో నేటి నుంచే మహా కుంభాభిషేకం ప్రారంభం కానుంది. 1982 లో శృంగేరి పీఠాధిపతి జగద్గురు కర కమలముల చేత నిర్వహించిన ఈ కార్యక్రమం 42 సంవత్సరాల తర్వాత తిరిగి కాళేశ్వర క్షేత్రంలో నేటి నుండి శృంగేరి పీఠాధిపతి తుని తపోవన పీఠాధిపతి సచ్చితానంద సరస్వతి కరకమలములచే 50 మంది రుత్వికులు ఆలయంలో అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో మూడు రోజులపాటు శత చండి యాగం, సహస్ర ఘటాభిషేకం, మహా రుద్రం, కుంభాభిషేకం నిర్వహించనున్నారు. ఆగమ శాస్త్రం ప్రకారం ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి ఈ కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉంటుందని పండితులు పేర్కొంటున్నారు. ఈ కుంభాభిషేక మహత్యంతో దేవతామూర్తుల విగ్రహాలు తేజోవంతమై భక్తులకు ఆశీర్వాద బలాలు చేకూరుతాయని చెబుతున్నారు.

## నాలుగు దశాబ్దాల తర్వాత

పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో నాలుగు దశాబ్దాల తర్వాత మహా కుంబాభిషేకం జరుగనుంది. 1982లో జగద్గురు శృంగేరి పీఠాధిపతి కర కములచే కుంబాభిషేక కార్యక్రమం నిర్వహించగా తిరిగి 42 సంవత్సరాల తర్వాత మహా కుంభాభిషేక కార్యక్రమం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. చాలా సంవత్సరాల తర్వాత జరుగుతున్న ఈ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర నలుమూలలతో పాటు మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మహోత్సవంలో పాల్గొంటారని అధికారులు చెబుతున్నారు.

## భక్తుల తాకిడికి అనుగుణంగా పటిష్ట ఏర్పాట్లు..

మూడు రోజుల పాటు కాళేశ్వర క్షేత్రంలో జరిగే మహాకుంబాభిషేకానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశాలు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. సాధారణంగానే కాళేశ్వర క్షేత్రానిక భక్తుల తాకిడి ఉండగా మహాకుంబాభిషేకానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారని, అందుకు తగిన ఏర్పాట్లు చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

## పీఠాధిపతులు రిత్వికుల ప్రవేశం..

అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో కాళేశ్వర క్షేత్రంలో మూడు రోజులపాటు జరుగుతున్న మహా కుంభాభిషేకానికి తుని తపోవన పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతితో పాటు 50 మంది రిత్వికులు శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న మహా కుంభాభిషేకం కార్యక్రమం నిర్వహించేందుకు కాళేశ్వరంలో ప్రవేశించారు. మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా పీఠాధిపతుల ఆధ్వర్యంలోనే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## స్వామివారి కృపకు పాత్రులు కావాలి...

పణకంటి ఫణీంద్రశర్మ ప్రధాన పూజారి, కాళేశ్వరం.

42 సంవత్సరాల తర్వాత శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయానికి పీఠాధిపతులు రిత్వికుల ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా మహా కుంబాభిషేకం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు పవిత్ర పుణ్యక్షేత్రమైన కాలేశ్వర క్షేత్రంలో మహోత్సవాలు జరుగుతాయి. అత్యంత భక్తిశ్రద్ధలతో చేపట్టే మహా కుంబాభిషేకంలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలి. నాలుగు దశాబ్దాల తర్వాత జరిగే ఈ మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం పూర్వ జన్మ సుక్రుతంగా బావించాలి.

# కల్లలవుతున్న యువత డాలర్ కలలు

**ఉపాధి, ఉద్యోగాల వేటలో మోసపోతున్న నేటితరం**
**కేంద్రం అసమర్థ విధానాలే దీనికి కారణం**

న్యూఢిల్లీ, నినాదం :



యువత డాలర్ కలలు కల్లలవుతున్నాయి. అమెరికా వెళ్లి నాలుగు రాళ్లు సంపాదించుకోవాలనుకున్న వారి ఆశలు గల్లంతవుతున్నాయి. దేశంలో ఉద్యోగాలు దొరక్క, ఉపాధి దక్కక విధిలేని పరిస్థితుల్లో లక్షలాది మంది ఉద్యోగాలు, ఉపాధి వెతుక్కుంటూ అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, దుబాయ్, గల్ఫ్ దేశాలకు వెళుతున్నారు. కొందరు ఏజెంట్ల చేతిలో మోసపోతున్నారు. అమెరికా లాంటి దేశాల్లో ట్రంప్ లాంటి వారు రావడంతో తట్టుబుట్టా సర్దుకోకుండానే తిరుగు టపా కట్టాల్సి వస్తోంది. ఇలాంటి ఘటనలు కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు. దేశంలో వనరులు ఉన్నా, చేసుకునేందుకు పనివున్నా, అవకాశాలు కల్పించకపోవడం వల్లనే ఈ దర్గతిఏర్పడుతోంది. దీనిపై పార్లమెంటు చర్చించాలి. తాజాగా మరోమారు అమెరికా కలలు కంటూ.. తమ కుటుంబాలకు మంచి జీవితం ఇద్దామనుకొని అక్కడికి వెళ్లిన వారి ఆశలు అడియాశలు లయ్యాయి. భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిపోయింది. ఈక్రమంలో వారి దీనగాథలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయులను అగ్రరాజ్యం ప్రత్యేక విమానంలో వెనక్కి పంపించింది. మొత్తంగా 104 మంది ఆ విమానంలో స్వదేశానికి చేరుకున్నారు. అక్రమమార్గంలో విదేశాలకు వెళ్లొద్దని కోరుతున్నా ఆవేదన వ్యక్తంచేశారు. భారత్‌కు చెందిన 104 మంది అక్రమ వలసదారులతో అమెరికా నుంచి బయలుదేరిన సైనిక విమానం బుధవారం అమృత్‌సర్‌కు చేరుకున్న సంగతి తెలిసిందే. ఇందులో అమెరికా వెనక్కి పంపిన వారిలో 33 మంది చొప్పున హరియాణా, గుజరాత్‌ల నుంచి, 30 మంది పంజాబ్ నుంచి, ముగ్గురేసి చొప్పున మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్‌ల నుంచి, ఇద్దరు చండీగఢ్ నుంచి ఉన్నారు. అమృత్‌సర్‌కు తీసుకొచ్చిన వారిలో 19 మంది మహిళలు, 13 మంది మైనర్లు ఉన్నారు. అమృత్‌సర్‌కు చేరుకున్న అక్రమ వలసదారులను పోలీసులు తనిఖీ చేసి, వారి వివరాలను పరిశీలించాక ఇళ్లకు పంపారు .దీంతో అమెరికాలో వర్క్ వీసా ఇప్పిస్తానని నమ్మబలికిన ఏజెంట్‌కు రూ.42 లక్షలు ఇచ్చి హర్విందర్ సింగ్ దారుణంగా మోసపోయాడు. ఆయనది పంజాబ్‌లోని హోషియాపుర్‌కు చెందిన తహ్లీ గ్రామం. తర్వాత వీసా రాలేదని చెప్పడంతో దిల్లీ నుంచి ఖతర్.. అక్కడి నుంచి బ్రెజిల్ వెళ్లి నానాయాతన పడుతూ అమెరికా వెళ్లాడు. ఇప్పుడు ట్రంప్ ఎఫెక్ట్‌తో ఉన్న డబ్బు పోయి, ఎక్కడ మొదలు పెట్టాడో అక్కడికే వచ్చి నిల్చున్నారు. దారాపుర్ గ్రామానికి చెందిన సుఖ్‌పాల్ సింగ్ కూడా ఇలాంటి దుస్థితినే ఎదుర్కొన్నారు. 15 గంటల పాటు సముద్ర ప్రయాణం చేసి, దాదాపు 45 కి.మీ. పర్వతమార్గంలో ముందుకెళ్లారు. 'ఎవరైనా గాయపడితే.. వారి పరిస్థితి అంతే. మిగిలేది మరణమే. దారివెంట ఎన్నో మృతదేహాలను చూశాం. ఇక కొద్దిసేపట్లో మెక్సికో సరిహద్దు దాటి అమెరికాలో అడుగుపెడతామనగా జలంధర్‌కు చెందిన ఓ వ్యక్తి అరెస్టు కావడంతో మా ప్రయణం అంతా వృథా అయింది. దాంతో మమ్మల్ని 14 రోజులపాటు చీకటి గదుల్లో బంధించారు. సూర్యుడు జాడే లేకుండా పోయింది. అక్కడ వేలాది మంది పంజాబీ కుటుంబాలకు చెందిన యువకులు, పిల్లలు కనిపించారు. అందరిదీ ఒక్కటే దుస్థితి. ఇలాంటి దుస్తితి ఎందుకన్నదే ప్రశ్న. మనదేశంలోనే మనం పనిచేసుకునే అవకాశాలు పెరగాలి. అప్పుడే దేశ ఆర్థిక పరిస్థితి కూడా పెరగగలదని ప్రభుత్వం గుర్తించాలి.

## ప్రతీకారేచ్ఛలో మావోయిస్టులు

**సామాన్య గిరిజనులపై దాడులు**
**ఇన్‌ఫార్మర్ నెపంతో వరుసగా హత్యలు**

రాయపూర్ :

గత కొన్ని నెలలుగా తగులుతున్న ఎదురు దెబ్బలకు మావోయిస్టులు పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోయారా అన్న అనుమానం కలుగుతోంది. తమ అనుపానాలు పోలీసులకు ఎలా చేరుతున్నాయన్న కక్షలో అనుమానం ఉన్న వారిని మట్టుపెడుతున్నారు. ఇది వారిలో ఫ్రస్టేషన్‌కు కారణంగా చెప్పుకోవాలి. ఒక విధంగా చెప్పాలంటే ఏం చేయాలో అర్థంకాని స్థితిలోకి వెళ్లిపోయారు. ఈ క్రమంలో గత కొన్ని నెలలుగా సామాన్యులపై కసి తీర్చుకుంటున్నారు. వరుస ఎన్ కౌంటర్లలో మావోయిస్టులు పదుల సంఖ్యలో మృతి చెందుతున్నారు. దీనికి దళాల సమాచారం పోలీస్‌లకు లీక్ కావడమే కారణమని మావోయిస్టులు భావిస్తున్నారు. అందుకే ఇలా ఊళ్లపై పడి హత్యలకు పాల్పడుతున్నారు. ఈ భయంతోనైనా ప్రజలు తమ సమాచారాన్ని పోలీసులకు ఇవ్వకుండా ఉంటారని అనుకుంటున్నారు. మావోయిస్టుల ఇన్‌ఫర్మేషన్ పోలీసులకు అందిస్తున్నారని అనుమానిస్తున్నారు. అందుకే అనుమానం ఉన్న వారందర్నీ కాల్చి చంపుతు న్నారు. తాజాగా మావోయిస్టులు మరోసారి ఇన్‌ఫార్మర్ నెపంతో ఇద్దరు గిరిజనులను హతమార్చారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని టార్రెమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దుర్ఘటన జరిగింది. తమ వారిని చంపేందుకు వీళ్లు సహకరిస్తున్నారని మావోయిస్టులు ఈ హత్యలకు తెగపడ్డారు. తలాబ్ పారా బుద్గి ప్రాంతంలో నివాసముండే కరమ్ రాజు (32), మద్వి మున్నా (27) అనే ఇద్దరు గిరిజనులను హత్య చేశారు. వీళ్లే తమ పార్టీకి చెందిన నేతలు ఉండే ప్రాంతాల సమాచారాన్ని పోలీసులకు అందిస్తున్నారనే నెపంతో ఈ దురాఘతానికి పాల్పడ్డారు. మద్వి మున్నా, కరమ్ రాజు ఇళ్లలోకి అర్ధరాత్రి చొరబడి మావోయిస్టులు పదునైన ఆయుద్దాలతో అతి కిరతకంగా గొంతు కోసి హత్య చేశారు. కుటుంబం సభ్యుల ముందే మావోయిస్టులు ఈ దారుణానికి పాల్పడ్డారు. తమ వారికి ఏ పాపం తెలియదు వదిలి పెట్టాలని వేడుకున్నా విడిచిపెట్టలేదు. వారు కాళ్లావేళ్ల పడినా కనికరించలేదు. రెండు హత్యలు చేసిన తర్వాత మావోయిస్టులు స్పాట్‌లో లేఖలు విడిచి పెట్టి వెళ్లారు. ఈ ఘటనతో బీజాపూర్ ఏజెన్సీ ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడిరది. గిరిజనుల హత్యను పోలీసులు కూడా ధృవీకరించారు. ఘటనపై టార్రెమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రెండు రోజుల వ్యవధిలోనే మావోయిస్టులు పోలీస్ ఇన్ ఫార్మర్ నెపంతో ముగ్గురిని హత్య చేశారు. ఆదివారం తెల్లవారు జామున మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా బహదూర్ ఘాట్ తాలుకలో మాజీ ఎంపిటీసీ మాడవ్వి (45) ని ఇలానే దారుణంగా హత్య చేశారు మావోయిస్టులు. పోలీస్ ఇన్ ఫార్మర్‌గా మారి దళాల సమాచారాన్ని పోలీస్‌కు అందిస్తున్నారని నెపంతో మాడవ్వి చితకబాది హత్య చేశారు.

# ఏప్రిల్ 30న చార్‌ధామ్ యాత్ర ప్రారంభం

**భక్తుల రిజిస్ట్రేషన్‌పై అధికారుల సమీక్ష**

న్యూఢల్లీ, నినాదం:

ఈ సంవత్సరం చార్‌ధామ్ యాత్ర ఏప్రిల్ 30న అక్షయ తృతీయ పండుగ నాడు ప్రారంభమవుతుంది. గంగోత్రి, యమునోత్రి ధామ్ తలుపులు తెరవడంతో యాత్ర ప్రారంభం అవుతుంది. బద్రీనాథ్ ఆలయ తలుపులు మే 4న తెరుచుకుంటాయి. కేదార్‌నాథ్ ధామ్ తెరిచే తేదీని మహాశివరాత్రి పండుగనాడు నిర్ణయిస్తారు. ఈ మేరకు గర్వాల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే అధ్యక్షతన జరిగిన యాత్ర నిర్వహణ కమిటీ సమావేశం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఏప్రిల్‌లో ఉత్తరాఖండ్‌లో ప్రారంభమయ్యే చార్‌ధామ్ యాత్ర సందర్భంగా భక్తుల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌తో పాటు, ఇంటర్నెట్‌ను ఉపయోగించలేని యాత్రికులు ఎటువంటి సమస్యను ఎదుర్కోకుండా ఉండటానికి ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ కూడా చేయబడుతుంది. చార్‌ధామ్ యాత్ర మార్గాల్లోని అన్ని పనులు ఏప్రిల్ 15 నాటికి పూర్తయ్యేలా చూడాలని పాండే ప్రజా పనుల శాఖను ఆదేశించారు. ఈసారి యాత్ర మార్గంలో ప్రతి పది కిలోమీటర్లకు చీతా పోలీస్ లేదా హిల్ పెట్రోలింగ్ యూనిట్ బృందాన్ని మోహరించాలని కూడా సమావేశంలో నిర్ణయించారు. ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గర్వాల్ డివిజన్ రాజీవ్ స్వరూప్ కూడా సమావేశానికి హాజరయ్యారు. చార్‌ధామ్ యాత్ర కోసం దాదాపు రెండు వేల బస్సులను సిద్ధం చేశారు. చార్‌ధామ్ యాత్రకు వెళ్లే భక్తులకు యాత్ర ట్రస్ట్ గొప్ప శుభవార్త ప్రకటించింది. చార్‌ధామ్ యాత్రకు సంబంధించి యాత్ర ట్రాన్సిట్ క్యాంప్ ప్రాంగణంలో గర్వాల్ డివిజన్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే అధ్యక్షతన జరిగిన సమావేశంలో యాత్ర పరిపాలన గత తప్పుల నుండి నేర్చుకుని, ఈసారి ప్రయాణీకుల నమోదు విధానాన్ని మార్చాలని నిర్ణయించిందని అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే భక్తులు ఈ ఇబ్బంది నుండి ఉపశమనం పొందేలా భక్తుల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌తో పాటు 40 శాతం ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్లు కూడా చేయాలని సమావేశంలో నిర్ణయించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఇబ్బంది పడకుండా ఉండటానికి 40 శాతం రిజిస్ట్రేషన్లు ఆఫ్‌లైన్‌లో జరుగుతాయని పాండే చెప్పారు. గతసారి, ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ ఎంపిక అందుబాటులో లేకపోవడం వల్ల యాత్రికులు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులు చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నారని ఆయన అన్నారు. హిమాలయ దేవాలయాలకు సాంప్రదాయ ప్రయాణ క్రమాన్ని రిజిస్ట్రేషన్ తర్వాత యాత్రికులకు ఇచ్చిన స్లాట్‌లలో జాగ్రత్తగా చూసుకోవాలని కూడా సమావేశంలో నిర్ణయించారు.



## నకిలీ యాప్స్‌తో మోసాలు

**ఖాతాదారులను హెచ్చరించిన ఎల్ఐసి**

న్యూఢిల్లీ :

ఫేక్ యాప్స్‌తో అప్రమత్తంగా ఉండాలంటూ ప్రభుత్వరంగ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎల్ఐసి తన పాలసీదారులకు సూచించింది. తమ పేరు మీద నకిలీ యాప్స్ సర్క్యులేట్ అవుతున్నట్లు దృష్టికి రావడంతో తాజాగా పబ్లిక్ అడ్వైజరీని జారీ చేసింది. అలాంటి యాప్స్ వలలో పడొద్దని సూచించింది. 'ఎల్ఐసీ ఇండియా పేరు మీద కొన్ని నకిలీ మొబైల్ అప్లికేషన్లు చెలామణి అవుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. కాబట్టి పాలసీహోల్డర్లు, కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలి.

## పశు పరిశోధన క్షేత్రం ఆధ్వర్యంలో పెరటి కోళ్ల పంపిణీ



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్):** హన్మకొండ జిల్లా, భీమదేవరపల్లి మండలం పలు గ్రామాలకు గురువారం రోజున పి.వి నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం – పశు పరిశోధన క్షేత్రం, మామునూరు వారి ఆధ్వర్యంలో భారత వ్యవసాయ పరిశోధన మండలి- అఖిల భారత కోళ్ళ పరిశోధన సంస్థ- షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక లో భాగంగా 30 షెడ్యూల్డ్ కులాల లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 4 వారాల వయసు గల 1200 పెరటి కోడిపిల్లలు, కోళ్ల గూడు, వాటికి కావలసిన దాణా తొట్టెలు, నీటి తొట్టెలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి భీమదేవరపల్లి గా మండల పశు వైద్యాధికారి డా. మాలతి, డా. పార్థసారథి మాట్లాడుతూ ఈ ఉచిత కోళ్ల పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆఫీసర్ ఇన్ ఛార్జ్,హెడ్ డా. అమరేశ్వరి, శాస్త్రవేత్త డా. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ పెరటి కోళ్ల పెంపకాన్ని కుటీర పరిశ్రమగా చేసుకుని వాటి నుండి వచ్చే గుడ్లు తినడంతో పోషకాహారం పొందుతూ వ్యవసాయంతో పాటు అదనపు ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు.


## నియోజకవర్గ అభివృద్ధికి రూ.10కోట్ల 40 లక్షల నిధులు మంజూరు

**- చేవెళ్ల శాసనసభ్యులు కాలె యాదయ్య**



**చేవెళ్ల ఫిబ్రవరి 06 (నినాదం న్యూస్) :** చేవెళ్ల నియోజకవర్గం 5 మండలాలకు సీఆర్ఆర్ లోని ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుండి 10 కోట్ల 40 లక్షల నిధులు మంజూరు అయ్యాయని స్థానిక శాసనసభ్యులు కాలె యాదయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కాలె యాదయ్య మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గ పరిధిలో అభివృద్ధిలో భాగంగా పలు గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి సీతక్క చొరవతో రూ.10 కోట్ల 40లక్షల సీఆర్ఆర్ (ఎస్ సి ఎస్ పి) నిధులు మంజూరయ్యాయని అన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి డిసిసి ఉపాధ్యక్షులు మాజీ నాగిరెడ్డి పెంటయ్య గౌడ్ ముడిమ్యల పిఏసిఎస్ చైర్మన్ గొనె ప్రతాప్ రెడ్డి వీరేందర్ రెడ్డి చేవెళ్ల మండలాధ్యక్షుడు వీరేందర్ రెడ్డి శంకర్ పల్లి మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## బ్రహ్మసూత్ర మరకత శివాలయ అంతర్జాతీయ ప్రచార కమిటీ చైర్మన్‌గా దయాకర్ రాజు



**చేవెళ్ల ఫిబ్రవరి 06 (నినాదం న్యూస్) :** చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో వెలసిన 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయ ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ పదవి నుండి అంతర్జాతీయ ప్రచార కమిటీ చైర్మన్ గా దయాకర్ రాజు స్వామిని నియమిస్తూ గురువారం ఆలయ గౌరవ అధ్యక్షులు సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ చైర్మన్ దయాకర్ రాజు మాట్లాడుతూ పూర్వము ఉన్నటువంటి పురాతన ఆలయం ఉన్నప్పటి నుండి ఇప్పటి వరకు 14 సంవత్సరాలుగా ఆలయ రాష్ట్ర అధ్యక్షుడిగా, ఆల్ ఇండియా కమిటీ చైర్మన్ గా విధులు నిర్వహించానని తెలిపారు. నేను ఆలయానికి చేసిన సేవలకు గుర్తుగా అంతర్జాతీయ చైర్మన్ గా నియమించారని పేర్కొన్నారు. దేశంలోనే కాకుండా, విదేశాలలో కూడా మహిమగల ఆలయ విశేష చరిత్రను ప్రతి ఒక్కరికి వివరిస్తానని తెలియజేశారు. ఇప్పటికే ఆలయానికి వేలల్లో భక్తులు వస్తున్నారని చెప్పారు. రానున్న రోజులలో శివాలయానికి లక్షల్లో భక్తులు వస్తారని దయాకర్ రాజు ధీమా వ్యక్తం చేశారు. అంతర్జాతీయ చైర్మన్ గా నియమించినందుకు ఆలయ కమిటీ సభ్యులకు, గ్రామస్తులకు దయాకర్ రాజు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సాయి శివ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చిరంజీవి మృతి బాధాకరం

- **ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్**

**కోదాడ/రూరల్, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్):** కోదాడ మండలం గణపవరం గ్రామానికి చెందిన బల్గూరి చిరంజీవి మృతి బాధాకరమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం గణపవరంలో పర్యటించి చిరంజీవి పార్థివ దేహానికి నివాళులర్పించారు. చిరంజీవి పాడెను ఇరువురు నాయకులు మోసి, అంత్యక్రియలో పాల్గొన్నారు. అనంతరం స్వేరో రాష్ట్ర కన్వీనర్ బల్గురి దుర్గయ్యను వారి కుటుంబాన్ని పరామర్శించి అధైర్య పడవద్దని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పిడమర్తి వెంకటేశ్వర్లు,మాతంగి ప్రభాకర్ రావు, అంకుల్ సార్, పిడమర్తి గాంధీ, పిడమర్తి దశరథ, ఇమ్రాన్ ఖాన్, బండి మధు,ఎమ్మార్పీఎస్ లీడర్ ఏపూరి రాజు, రాము , రవి, పిడమర్తి వెంకట్రావు స్వేరోస్ రాష్ట్ర నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




HINDUJA HOUSING FINANCE

**హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై - 600 015, తమిళనాడు, ఇండియా. బ్రాంచ్ ఆఫీస్: నెం.8-4-238/6 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ-505001
www.hindujahousingfinanace.com

**అనుబంధం- IV-A (రూల్ 8 (6)కి సంబంధించిన నిబంధనను చూడండి) ఇ-వేలం సహిత అమ్మకం (అనుబంధం - IV-A) (రూల్ 8(6))**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "చట్టం") క్రింద హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHF), కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై- 600 015 మరియు బ్రాంచ్ ఆఫీస్: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్- నెం.8-4-238/6 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ-505001కు తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. అయితే HHF యొక్క అధీకృత అధికారి ("AO") క్రింద తెలిపిన రుణ ఖాతాలు/ప్రాస్పెక్ట్ నంబర్లలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా దిగువ ఆస్తి/లను స్వాధీనం చేసుకున్నారు. బకాయిల మొత్తానికి సంబంధించి "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే & అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన విక్రయించెదరు. వెబ్‌సైట్: www.bankeauctions.comలో అందించబడిన ఇ-వేలం ప్లాట్‌ఫారమ్ ద్వారా దిగువ సంతకందారుచే విక్రయించబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత (లు)/హామీదారు(లు)/ ఎల్ఏఎన్ | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | బకాయి మొత్తం | స్వాధీనత తేది | రిజర్వు ధర | ఆస్తి తనిఖీ తేది |
|---|---|---|---|---|---|---|
| 1. | 1. శ్రీ ముత్యాల కరుణాకర్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి ముత్యాల లక్ష్మి ..సహ-రుణగ్రహీత, LAN - AP/WGL/SDPH/A000000028 & CO/CPC/CPCO/ A000000230 | 31.07.2024 మరియు & రూ.11,25,260/- (రూపాయలు పదకొండు లక్షల ఇరవై ఐదు వేల రెండు వందల అరవై మాత్రమే) | 28-02-2025 నాటికి బకాయి మొత్తం రూ. 11,90,427/- (రూపాయలు పదకొండు లక్షలు తొంభై వేల నాలుగు వందల ఇరవై ఏడు మాత్రమే) | 04-11-2024 / బిడ్ పెంపుదల మొత్తం Rs.10000 /- | రూ. 14,06,400/- / బయానా రూ. 1,40,640/- | 25-02-2025 11.00 గం.లు-14.00 గం.లు బయానా ఆఖరి తేది: 10-మార్చి-2025న సా.5 గం.ల వరకు / ఇ-వేలం తేది /సమయం: 12-మార్చి-2025న 11.00 గం.లు-13.00 గం.లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ- తెలంగాణ రాష్ట్రం సబ్ రిజిస్ట్రార్ సిద్దిపేట్, సిద్దిపేట్ జిల్లా, సిద్దిపేట్, రంగధంపల్లి గ్రామం మరియు మున్సిపాలిటీ వద్ద ఉన్న 100.0 చ.గ.ల విస్తీర్ణము ఇం.నెం. 17-2-19/1 గల ఇంటిలోని ఖాళీ ప్రదేశం భాగము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: లేన్ 9 అడుగుల వెడల్పు, పశ్చిమం: దబ్బెడ శ్రీనివాస్ ఇల్లు, ఉత్తరం: దబ్బెడ శ్రీనివాస్ యొక్క ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఇరేని లక్ష్మయ్య ఇల్లు మరియు ఖాళీ ప్రదేశం. | | | | | |
| | చెల్లింపు విధానం :- అన్ని చెల్లింపులు కరీంనగర్ వద్ద చెల్లించబడేలా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా RTGS/NEFT ద్వారా చెల్లించవలెను. ఖాతాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: ఎ) ఖాతా పేరు:- హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ బి) బ్యాంక్ పేరు:- HDFC, సి) ఖాతా నెం.- HHFLTDAPWGLSDPHA028, డి) IFSC కోడ్:- HDFC0004989. | | | | | |
| 2. | 1. శ్రీ గోర్ల ప్రభాకర్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి చెన్నవేణి పద్మ ..సహ- రుణగ్రహీత, LAN- AP/WGL/SDPH/A000000164. | 17.09.2024 మరియు రూ.8,26,936/- (రూపాయలు ఎనిమిది లక్షల ఇరవై ఆరు వేల తొమ్మిది వందల ముప్పై ఆరు మాత్రమే) | 28-02-2025 నాటికి బకాయి మొత్తం రూ. 9,81,601/- (రూపాయలు తొమ్మిది లక్షలు ఎనభై ఒక వేల ఆరు వందల ఒకటి మాత్రమే) | 19-12-2024 / బిడ్ పెంపుదల మొత్తం 10,000/- | రూ. 17,90,280/- / బయానా రూ. 1,79,028/- | 25-02-2025 11.00 గం.లు-14.00 గం.లు బయానా ఆఖరి తేది: 10-మార్చి-2025న సా.5 గం.ల వరకు / ఇ-వేలం తేది /సమయం: 12-03-2025న 11.00 గం.లు-13.00 గం.లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ- తెలంగాణ, జిల్లా రిజిస్ట్రార్ సంగారెడ్డి మరియు సబ్ రిజిస్ట్రార్ సిద్దిపేట్ (రూరల్) అధికార పరిధి క్రింద సిద్దిపేట్ జిల్లా, చిన్నకోడూర్ మండలం, సికింద్లాపూర్, కస్తూరిపల్లి గ్రామం వద్ద ఉన్న 883 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 315 చదరపు గజాలు లేదా 263.38 చదరపు మీటర్ల విస్తీర్ణంతో, నెం.1-62 గల ఆర్.సి.సి. గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కస్తూరిపల్లి నుండి సికింద్లాపూర్ రోడ్డు., పశ్చిమం: గొర్ల మల్లయ్య ఖాళీ ప్రదేశం, ఉత్తరం: గొర్ల యెల్లయ్య ఖాళీ ప్రదేశం, దక్షిణం: లెంకలపల్లి బాబు ఖాళీ ప్రదేశం. | | | | | |
| | చెల్లింపు విధానం :- అన్ని చెల్లింపులు కరీంనగర్ వద్ద చెల్లించబడేలా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా RTGS/NEFT ద్వారా చెల్లించవలెను. ఖాతాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: ఎ) ఖాతా పేరు:- హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ బి) బ్యాంక్ పేరు:- HDFC, సి) ఖాతా నెం.- HHFLTDAPWGLSDPHA164, | | | | | |
| 3. | 1. శ్రీ దేశెట్టి ఇందిర ...రుణగ్రహీత, 2. శ్రీ దేశెట్టి హరి కృష్ణ 3. శ్రీ దేశెట్టి ముత్తయ్య ..సహ- రుణగ్రహీత, LAN - AP/WGL/SDPH/A000000068 | 17.09.2024 మరియు రూ.6,42,909/- (రూపాయలు ఆరు లక్షలు నలభై రెండు వేల తొమ్మిది వందల తొమ్మిది మాత్రమే) | 28-02-2025 నాటికి బకాయి మొత్తం రూ. 6,63,353/- (రూపాయలు ఆరు లక్షలు అరవై మూడు వేల మూడు వందల యాభై మూడు మాత్రమే) | 21-12-2024 / బిడ్ పెంపుదల మొత్తం 10,000/- | రూ. 14,64,128/- / బయానా రూ. 1,46,413/- | 25-02-2025 11.00 గం.లు-14.00 గం.లు బయానా ఆఖరి తేది: 10-మార్చి-2025న సా.5 గం.ల వరకు / ఇ-వేలం తేది /సమయం: 12-మార్చి-2025న 11.00 గం.లు-13.00 గం.లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ- సిద్దిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ, జిల్లా రిజిస్ట్రార్ సంగారెడ్డి మరియు సబ్ రిజిస్ట్రార్ సిద్దిపేట్ (రూరల్) అధికారా పరిధి క్రింద సిద్దిపేట్ జిల్లాలోని సిద్దిపేట్ (రూరల్) మండలం, సుల్తాన్ గ్రామం వద్ద ఉన్న 625 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 177 చ.గ.లు లేదా 147.98 చ.మీ.ల విస్తీర్ణము గల ఏరియాతో డోర్ నెం. నెం.7-2/8/2 గల గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎనుగుల మల్లేశం ఇల్లు, పశ్చిమం: కోదూరి పద్మ ఖాళీ ప్రదేశం, మరియు రోడ్డు 20 అడుగులు, ఉత్తరం: దేశెట్టి హరి కృష్ణ ఇల్లు, దక్షిణం: జెడ్‌పిహెచ్ఎస్ ప్రహరీ గోడ. | | | | | |
| | చెల్లింపు విధానం :- అన్ని చెల్లింపులు కరీంనగర్ వద్ద చెల్లించబడేలా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా RTGS/NEFT ద్వారా చెల్లించవలెను. ఖాతాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: ఎ) ఖాతా పేరు:- హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ బి) బ్యాంక్ పేరు:- HDFC, సి) ఖాతా నెం.- HHFLTDAPWGLSDPHA068, డి) IFSC కోడ్:- HDFC0004989. | | | | | |
| 4 | 1. శ్రీ అన్నేని వెంకటేష్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి అనమేని సింధూజ ..సహ- రుణగ్రహీత, LAN - APWGLSDPHA000000168 | 19.10.2024 మరియు రూ.19,58,352/- (రూపాయలు పంతొమ్మిది లక్షల యాభై ఎనిమిది వేల మూడు వందల యాభై రెండు మాత్రమే) | 28-02-2025 నాటికి బకాయి మొత్తం రూ. 22,10,693/- (రూపాయలు ఇరవై రెండు లక్షల పది వేల ఆరు వందల తొంభై మూడు మాత్రమే) | 18-01-2025 / బిడ్ పెంపుదల మొత్తం 10,000/- | రూ. 32,08,176/- / బయానా రూ. 3,20,818/- | 25-02-2025 11.00 గం.లు-14.00 గం.లు బయానా ఆఖరి తేది: 10-మార్చి-2025న సా.5 గం.ల వరకు / ఇ-వేలం తేది /సమయం: 12-మార్చి-2025న 11.00 గం.లు-13.00 గం.లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ- జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సిరిసిల్ల & జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం కరీంనగర్, ముస్తాబాద్ గ్రామ పంచాయతీ పరిధిలోని కరీంనగర్ జిల్లా, ముస్తాబాద్ మండలం ప్రాపర్, సుభాష్‌నగర్ వద్ద ఉన్న 221.45 చదరపు గజాలు లేదా దానికి సమానమైన 185.16 చదరపు మీటర్లు (ప్లింత్: 500 చదరపు అడుగులు) విస్తీర్ణము గల ఇం.నెం. 2-55 గల ఆర్‌సిసి గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: జి.పి. రోడ్., పశ్చిమం: జి.పి. రోడ్, ఉత్తరం: మనుక రామయ్య ఖాళీ ప్రదేశం, దక్షిణం: జల్లా కిషన్ ఇల్లు. | | | | | |
| | చెల్లింపు విధానం :- అన్ని చెల్లింపులు కరీంనగర్ వద్ద చెల్లించబడేలా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా RTGS/NEFT ద్వారా చెల్లించవలెను. ఖాతాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: ఎ) ఖాతా పేరు:- హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ బి) బ్యాంక్ పేరు:- HDFC, సి) ఖాతా నెం.- HHFLTDAPWGLSDPHA168, డి) IFSC కోడ్:- HDFC0004989. | | | | | |
| 5. | 1. శ్రీమతి బాకి కనకవ్వ ...రుణగ్రహీత, 2. శ్రీ బాకి కనకయ్య ...సహ- రుణగ్రహీత, LAN - AP/WGL/SDPH/A000000035 | 31.07.2024 మరియు రూ.10,16,160/- (రూపాయలు పది లక్షల పదహారు వేల నూట అరవై మాత్రమే) | 28-02-2025 నాటికి బకాయి మొత్తం రూ. 12,21,144/- (రూపాయలు పన్నెండు లక్షలు ఇరవై వెయ్యి నూట నలభై నాలుగు మాత్రమే) | 04-11-2024 / బిడ్ పెంపుదల మొత్తం 10,000/- | రూ. 35,49,120/- / బయానా రూ. 3,54,912/- | 25-02-2025 11.00 గం.లు-14.00 గం.లు బయానా ఆఖరి తేది: 10-మార్చి-2025న సా.5 గం.ల వరకు / ఇ-వేలం తేది /సమయం: 12-మార్చి-2025న 11.00 గం.లు-13.00 గం.లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ- జి.పి.రంగధంపల్లి పరిధిలోని తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి వద్ద, జిల్లా రిజిస్ట్రార్ సిద్దిపేట్ మరియు సబ్ రిజిస్ట్రార్ సిద్దిపేట్ (అర్బన్) అధికార పరిధి క్రింద సిద్దిపేట్ జిల్లా, సిద్దిపేట్ రూరల్ మండలం, రంగంధంపల్లి గ్రామం వద్ద ఉన్న 600-00 చదరపు గజాలు లేదా 501-66 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న డోర్ నెం. 17-2-30 గల ఇంటి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బాకి నర్సింలు ఇల్లు, పశ్చిమం: పుల్లూరియదయ్య ఇల్లు, ఉత్తరం: గ్రామపంచాయతీ రోడ్డు, దక్షిణం: కాలువ. | | | | | |
| | చెల్లింపు విధానం :- అన్ని చెల్లింపులు కరీంనగర్ వద్ద చెల్లించబడేలా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా RTGS/NEFT ద్వారా చెల్లించవలెను. ఖాతాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: ఎ) ఖాతా పేరు:- హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ బి) బ్యాంక్ పేరు:- HDFC, సి) ఖాతా నెం.- HHFLTDAPWGLSDPHA035, డి) IFSC కోడ్:- HDFC0004989. | | | | | |
| 6. | 1. శ్రీ మోటుకూరి కనకరాజు ...రుణగ్రహీత, 2. శ్రీమతి మోటుకూరి బాబవ్వ ...సహ- రుణగ్రహీత, LAN - AP/WGL/SDPH/A000000087 | 02.05.2024 మరియు రూ. 10,28,282/- (రూపాయలు పది లక్షలు ఇరవై ఎనిమిది వేల రెండు వందల ఎనభై రెండు మాత్రమే) | 26-09-2024 నాటికి బకాయి మొత్తం రూ. 12,14,777/- (రూపాయలు పన్నెండు లక్షల పద్నాలుగు వేల ఏడు వందల డెబ్బై ఏడు మాత్రమే) | 25-07-2024 / బిడ్ పెంపుదల మొత్తం 10,000/- | రూ. 18,15,936/- / బయానా రూ. 1,81,594/- | 25-02-2025 11.00 గం.లు-14.00 గం.లు బయానా ఆఖరి తేది: 10-మార్చి-2025న సా.5 గం.ల వరకు / ఇ-వేలం తేది /సమయం: 12-మార్చి-2025న 11.00 గం.లు-13.00 గం.లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ- రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా (అర్బన్) మరియు జిల్లా రిజిస్ట్రేషన్ సిద్దిపేట్ అధికార పరిధి క్రింద సిద్దిపేట్ మున్సిపాలిటీ, జి.పి.నర్సాపురం సిటీ ఓల్డ్, సిద్దిపేట్ వద్ద ఉన్న 120.00 చదరపు గజాలు లేదా 100. 32 చదరపు మీటర్ల విస్తీర్ణం గల భూమి, ఇం.నెం. 16-3-13 గల ఆర్.సి.సి. గృహం మరియు భూమి యావదాస్తి. సరిహద్దులు: ఆస్తి సరిహద్దులు: తూర్పు: 9'-0"వెడల్పు రోడ్డు, పశ్చిమం: 12'-00"వెడల్పు రోడ్డు, ఉత్తరం: చీకట్ల బాలవ్వ ఇల్లు., దక్షిణం: మోతుకూరి నర్సిములు ఇల్లు. | | | | | |
| | చెల్లింపు విధానం :- అన్ని చెల్లింపులు కరీంనగర్ వద్ద చెల్లించబడేలా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా RTGS/NEFT ద్వారా చెల్లించవలెను. ఖాతాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: ఎ) ఖాతా పేరు:- హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ బి) బ్యాంక్ పేరు:- HDFC, సి) ఖాతా నెం.- HHFLTDAPWGLSDPHA087, డి) IFSC కోడ్:- HDFC0004989. | | | | | |
| 7 | 1. శ్రీ శ్యామల అన్నేపల్లి ...రుణగ్రహీత, 2. శ్రీ నవీన్ అన్నేపల్లి ..సహ- రుణగ్రహీత, LAN - AP/WGL/KRDY/A000000004 | 26.10.2024 మరియు రూ.9,74,747/- (రూపాయలు తొమ్మిది లక్షలు డెబ్బై నాలుగు వేల ఏడు వందల నలభై ఏడు మాత్రమే | 28-02-2025 నాటికి బకాయి మొత్తం రూ. 10,17,333/- (రూపాయలు పది లక్షల పదిహేడు వేల మూడు వందల ముప్పై మూడు మాత్రమే) | 22-01-2025 / బిడ్ పెంపుదల మొత్తం Rs.10000 /- | రూ. 27,12,960/- / బయానా రూ. 2,71,296/- | 25-02-2025 11.00 గం.లు-14.00 గం.లు బయానా ఆఖరి తేది: 10-మార్చి-2025న సా.5 గం.ల వరకు / ఇ-వేలం తేది /సమయం: 12-మార్చి-2025న 11.00 గం.లు-13.00 గం.లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ- జెడ్‌పి & రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, ఎం.సి.ఎం.పి. రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా కామారెడ్డి పరిధిలోని కామారెడ్డి టౌన్ & జిల్లా, హరిజనవాడ, ఇంటి నెం. 3-6-94కు సమీపాన ఉన్న మొత్తం విస్తీర్ణము 1088.0 చదరపు అడుగులు, 120.8 చదరపు గజాలు, 100.9 చదరపు మీటర్లు, వార్డు నెం. 3, బ్లాక్ నెం.6లోని ఖాళీ ప్లాట్. సరిహద్దులు: సరిహద్దులు: తూర్పు: అన్నేపల్లి రాజయ్య ప్లాట్, పశ్చిమం: ప్రో రోడ్., ఉత్తరం: రోడ్డు., దక్షిణం: ప్రకాశం యొక్క ఇంటి నెం.3-6-94. | | | | | |
| | చెల్లింపు విధానం :- అన్ని చెల్లింపులు కరీంనగర్ వద్ద చెల్లించబడేలా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా RTGS/NEFT ద్వారా చెల్లించవలెను. ఖాతాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: ఎ) ఖాతా పేరు:- హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ బి) బ్యాంక్ పేరు:- HDFC, సి) ఖాతా నెం.- HHFLTDAPWGLKRDYA004, డి) IFSC కోడ్:- HDFC0004989. | | | | | |
| 8 | 1. మహేష్ కుమార్ మేముల ...రుణగ్రహీత, 2. శ్రీమతి రీన మేముల ..సహ- రుణగ్రహీత, LAN - APWGLKRDYA000000002 | 09.07.2024 మరియు రూ. 12,44,575/- (రూపాయలు పన్నెండు లక్షలు నలభై నాలుగు వేల ఐదు వందల డెబ్బై ఐదు మాత్రమే) | 28-02-2025 నాటికి బకాయి మొత్తం రూ. 13,94,977/- (రూపాయలు పదమూడు లక్షలు తొంభై నాలుగు వేల తొమ్మిది వందల డెబ్బై ఏడు మాత్రమే) | 21-10-2024 / బిడ్ పెంపుదల మొత్తం Rs.10000 /- | రూ. 21,23,480/- / బయానా రూ. 2,12,348/- | 25-02-2025 11.00 గం.లు-14.00 గం.లు బయానా ఆఖరి తేది: 10-మార్చి-2025న సా.5 గం.ల వరకు / ఇ-వేలం తేది /సమయం: 12-మార్చి-2025న 11.00 గం.లు-13.00 గం.లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ- శ్రీరాం నగర్ కాలనీ బ్లాక్ నెం.7, వార్డు నెం.5లోని ఎం.సి.నెం. 5-7-45 ఓల్డ్ ఇప్పుడు సవరించిన నూతన ఇం.నెం. 5-7-130 (5-7-130/1 కొత్తది) గల ఆర్‌సిసి రూఫ్ ఇంటి లోని తూర్పు వైపు పోర్షన్ మరియు విస్తీర్ణము ఉత్తరం నుండి దక్షిణం: 30.0 అడుగులు. తూర్పు నుండి పడమర: 24.3 అడుగులు. మరియు మొత్తం వైశాల్యం 727.5 చదరపు అడుగులు, (80.83 చదరపు గజాలు)/ 67.09 చదరపు మీటర్లు ఇందులో కవర్ చేయబడిన ప్రాంతం 727.5 చదరపు అడుగులు కామన్ బాత్ రూమ్‌లో సగం వాటాతో సహా లావెట్రిన్ మరియు స్టెయిర్‌కేస్ కవర్ చేయబడిన ప్రాంతం 127.5 చదరపు అడుగులు (14.16 చదరపు గజాలు) అంటే మొత్తం కామన్ ఏరియా 255.0 చదరపు అడుగులు. సరిహద్దులు: తూర్పు: కామన్ బాత్ రూములు, లావెట్రిన్ మరియు మొదటి మరియు పార్టీలకు ఉపయోగించే స్టెయిర్స్, పశ్చిమం: 1వ పార్టీకి మేముల రవీందర్ తండ్రి లేట్ మల్లాల కేటాయించబడిన ఇం.నెం. 5-7-45 పాతది 5-7-130 కొత్తదిలోని పశ్చిమ భాగం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: పొరుగువారి ఇల్లు. కామారెడ్డి పట్టణం & జిల్లాలోని వార్డ్ నెం.5, బ్లాక్ నెం.7లో, ఎం.సి.ఎం.పి. & రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా కామారెడ్డి, జెడ్‌పి & రిజిస్ట్రేషన్ జిల్లా, నిజామాబాద్- 503111 పరిమితుల్లో ఉంది. | | | | | |
| | చెల్లింపు విధానం :- అన్ని చెల్లింపులు కరీంనగర్ వద్ద చెల్లించబడేలా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా RTGS/NEFT ద్వారా చెల్లించవలెను. ఖాతాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: ఎ) ఖాతా పేరు:- హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ బి) బ్యాంక్ పేరు:- HDFC, సి) ఖాతా నెం.- HHFLTDAPWGLKRDYA002, డి) IFSC కోడ్:- HDFC0004989. | | | | | |
| 9 | 1. శ్రీ కోమటి రాజు ...రుణగ్రహీత, 2. శ్రీమతి కోమటి సుశీల ..సహ- రుణగ్రహీత, LAN - AP/WGL/NZBD/ A000000106 | 17.09.2024 మరియు రూ.10,26,149/- (రూపాయలు పది లక్షల ఇరవై ఆరు వేల నూట నలభై తొమ్మిది మాత్రమే) | 28-02-2025 నాటికి బకాయి మొత్తం రూ. 11,37,749/- (రూపాయలు పదకొండు లక్షల ముప్పై ఏడు వేల ఏడు వందల నలభై తొమ్మిది మాత్రమే) | 18-12-2024 / బిడ్ పెంపుదల మొత్తం Rs.10000 /- | రూ. 16,64,640/- / బయానా రూ. 1,66,464/- | 02-03-2025 11.00 గం.లు-14.00 గం.లు బయానా ఆఖరి తేది: 10-మార్చి-2025న సా.5 గం.ల వరకు / ఇ-వేలం తేది /సమయం: 12-మార్చి-2025న 11.00 గం.లు-13.00 గం.లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ- దోమలేడ్గి గ్రామం యొక్క జి.పి. పరిధిలోని నిజామాబాద్ జిల్లా, కోటగిరి మండలం, డోమలేడ్గి గ్రామం వద్ద ఉన్న 465.50 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియాతో 1600.33 చదరపు అడుగులు లేదా 177.77 చదరపు గజాలు లేదా 148.63 చదరపు మీటర్లు విస్తీర్ణము, అస్సెస్‌మెంట్ నెం. 044, జి.పి. 1-30 గల ఆర్‌సిసి రూఫ్ గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: శ్రీ శంకర్ ఇల్లు, పశ్చిమం: శ్రీమతి నీరడి పోషవ్వ ఖాళీ ప్రదేశం, ఉత్తరం: జి.పి. రోడ్, దక్షిణం: శ్రీ రాజేందర్ పటేల్ ఖాళీ ప్రదేశం. | | | | | |
| | చెల్లింపు విధానం :- అన్ని చెల్లింపులు కరీంనగర్ వద్ద చెల్లించబడేలా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా RTGS/NEFT ద్వారా చెల్లించవలెను. ఖాతాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: ఎ) ఖాతా పేరు:- హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ బి) బ్యాంక్ పేరు:- HDFC, సి) ఖాతా నెం.- HHFLTDAPWGLNZBDA106, డి) IFSC కోడ్:- HDFC0004989. | | | | | |
| 10 | 1. శ్రీ కేతావత్ రవి రాథోడ్ ...రుణగ్రహీత, 2. శ్రీ కేతావత్ రాధ ..సహ- రుణగ్రహీత, LAN - AP/WGL/NZBD/A000000055 & CO/CPC/CPOF/A000001716 | 02.05.2024 మరియు రూ. 11,20,218/- (రూపాయలు పదకొండు లక్షలు ఇరవై వేల రెండు వందల పద్దెనిమిది మాత్రమే) | 28-02-2025 నాటికి బకాయి మొత్తం రూ. 13,76,651/- (రూపాయలు పదమూడు లక్షలు డెబ్బై ఆరు వేల ఆరు వందల యాభై ఒకటి మాత్రమే) | 22-10-2024 / బిడ్ పెంపుదల మొత్తం Rs.10000 /- | రూ. 25,54,957/- / బయానా రూ. 2,55,496/- | 25-02-2025 11.00 గం.లు-14.00 గం.లు బయానా ఆఖరి తేది: 10-మార్చి-2025న సా.5 గం.ల వరకు / ఇ-వేలం తేది /సమయం: 12-మార్చి-2025న 11.00 గం.లు-13.00 గం.లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ- కామారెడ్డి జిల్లా, నసురుల్లాబాద మండలం, అంకోల్ తాండ గ్రామం వద్ద ఉన్న 988.00 చదరపు అడుగులు, 399.55 చదరపు గజాల విస్తీర్ణం గల మొత్తం ఏరియాలో ఖాళీ ప్రదేశముతో ఆర్‌సిసి రూఫ్ ఇం.నం.4-132 యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: సామ ఖాళీ ప్రదేశం, పశ్చిమం: బద్య ఖాళీ ప్రదేశం, ఉత్తరం: ర & భ రోడ్, దక్షిణం: రవి ఖాళీ ప్రదేశం. | | | | | |
| | చెల్లింపు విధానం :- అన్ని చెల్లింపులు కరీంనగర్ వద్ద చెల్లించబడేలా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా RTGS/NEFT ద్వారా చెల్లించవలెను. ఖాతాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: ఎ) ఖాతా పేరు:- హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ బి) బ్యాంక్ పేరు:- HDFC, సి) ఖాతా నెం.- HHFLTDAPWGLNZBDA055, డి) IFSC కోడ్:- HDFC0004989. | | | | | |
| 11 | 1. శ్రీ పొన్నాల ఆంజనేయులు ...రుణగ్రహీత, 2. శ్రీమతి దమ్మనపేట రేఖ ..సహ- రుణగ్రహీత, LAN - AP/WGL/NZBD/A000000081 | 17.09.2024 మరియు 10,28,281/- (రూపాయలు పది లక్షలు ఇరవై ఎనిమిది వేల రెండు వందల ఎనభై ఒకటి మాత్రమే) | 28-02-2025 నాటికి బకాయి మొత్తం రూ. 11,08,717/- (రూపాయలు పదకొండు లక్షల ఎనిమిది వేల ఏడు వందల పదిహేడు మాత్రమే) | 20-12-2024 / బిడ్ పెంపుదల మొత్తం Rs.10000 /- | రూ. 26,02,000/- / బయానా రూ. 2,60,200/- | 02-03-2025 11.00 గం.లు-14.00 గం.లు బయానా ఆఖరి తేది: 04-మార్చి-2025న సా.5 గం.ల వరకు / ఇ-వేలం తేది /సమయం: 04-మార్చి-2025న 11.00 గం.లు-13.00 గం.లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ- జెడ్‌పి & రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా కామారెడ్డి మరియు ఎం.పి. కామారెడ్డి, జి.పుగ్గావాయి పరిధిలోని కామారెడ్డి మండలం & జిల్లా, ఉగ్గవాయి గ్రామం వద్ద ఉన్న 1395.0 చదరపు అడుగులు 155.0 చదరపు గజాలు, 129.58 చదరపు మీటర్లకు సమానం మరియు ఉత్తరం నుండి దక్షిణం: 31.0 అ.లు మరియు తూర్పు నుండి పడమర: 45.0 అ.లు విస్తీర్ణము గల సర్వే నెం.474లోని ఇం.నెం. 3-87 గల సి.టి. రూఫ్ గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు పడమర: రోడ్డు, ఉత్తరం: సురేందర్ గౌడ్ ఇల్లు, దక్షిణం: భైరయ్య ఇల్లు. | | | | | |
| | చెల్లింపు విధానం :- అన్ని చెల్లింపులు కరీంనగర్ వద్ద చెల్లించబడేలా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా RTGS/NEFT ద్వారా చెల్లించవలెను. ఖాతాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: ఎ) ఖాతా పేరు:- హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ బి) బ్యాంక్ పేరు:- HDFC, సి) ఖాతా నెం.- HHFLTDAPWGLNZBDA081, డి) IFSC కోడ్:- HDFC0004989. | | | | | |
| 12 | 1. శ్రీ నౌగారి శ్రీలత ...రుణగ్రహీత, 2. శ్రీ నౌగారి రాజు ..సహ- రుణగ్రహీత, LAN - AP/WGL/SDPH/ A000000038 & CO/CPC/CPOF/A000002550 | 02.05.2024 మరియు రూ.1308184 /- (రూపాయలు పదమూడు లక్షల ఎనిమిది వేల నూట ఎనభై నాలుగు మాత్రమే) | 26-09-2024 నాటికి బకాయి మొత్తం రూ. 14,62,459/- (రూపాయలు పద్నాలుగు లక్షలు అరవై రెండు వేల నాలుగు వందల యాభై తొమ్మిది మాత్రమే) | 25-07-2024 / బిడ్ పెంపుదల మొత్తం Rs.10000 /- | రూ. 17,70,820/- / బయానా రూ. 1,77,082/- | 25-02-2025 11.00 గం.లు-14.00 గం.లు బయానా ఆఖరి తేది: 10-మార్చి-2025న సా.5 గం.ల వరకు / ఇ-వేలం తేది /సమయం: 12-మార్చి-2025న 11.00 గం.లు-13.00 గం.లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: ఇండియా- 502103, తెలంగాణ, సిద్దిపేట్, రూరల్, హనుమాన్ ఆలయం దగ్గర, పాత జిపి హనుమాన్ నగర్, తెలంగాణ- 502103, సిద్దిపేట్, ఓల్డ్ జిపి హనుమాన్ నగర్, ప్లాట్ నెం.4/తూర్పు వైపు, సర్వే నెం. 78/బి/4 సిద్దిపేట్ పరిధిలోని సిద్దిపేట్ జిల్లా పాత జిపి హనుమాన్ నగర్ వద్ద ఉన్న సర్వే నెం. 78/బి/4 లోని 120 చదరపు గజాల విస్తీర్ణం గల ఖాళీ ప్లాట్ నెం.4 (తూర్పు వైపు) యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: రోడ్డు వెడల్పు 21-అడుగులు, పడమర: రోడ్డు వెడల్పు 21-అడుగులు, ఉత్తరం: ప్లాట్ నెం: 4/1., దక్షిణం: ప్లాట్ నెం: 4 (పశ్చిమం వైపు). | | | | | |
| | చెల్లింపు విధానం :- అన్ని చెల్లింపులు కరీంనగర్ వద్ద చెల్లించబడేలా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా RTGS/NEFT ద్వారా చెల్లించవలెను. ఖాతాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: ఎ) ఖాతా పేరు:- హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ బి) బ్యాంక్ పేరు:- HDFC, సి) ఖాతా నెం.- HHFLTDAPWGLSDPHA038, డి) IFSC కోడ్:- HDFC0004989. | | | | | |

ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు: 1. ఆస్తి "ఎక్కడ ఉందో, ఏదైతే ఉంది & రికోర్స్ బేసిస్ లేకుండా" విక్రయించబడుతోంది. అటువంటి విక్రయం ఎలాంటి వారెంటీలు & నష్టపరిహారం లేకుండా ఉంటుంది. 2. ఆస్తి / అస్సెట్స్ వివరాలు (ఇ-వేలం విక్రయ నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటార్ మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఉత్తమ సమాచారం కోసం పేర్కొనబడ్డాయి మరియు ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా విస్మరణకు జవాబుదారీ కాదు. వాస్తవమైనది ప్రస్తుతం ఉన్న & కొలతలు భిన్నంగా ఉండవచ్చు 3. సెక్యూర్డ్ క్రెడిటర్ జారీ చేసిన ఇ-వేలం విక్రయ నోటీసు అనేది సాధారణ ప్రజలకు తమ బిడ్‌లను సమర్పించమని ఆహ్వానం మరియు ఇది సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క పక్షాన ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యం వహించదు. ఆసక్తిగల బిడ్డర్లు సెక్యూర్డ్ క్రెడిటర్‌తో టైటిల్ డీడ్‌ల కాపీలను పరిశీలించాలని మరియు బిడ్/ల సమర్పణకు ముందు ఆస్తిని ప్రభావితం చేసే ఆస్తి / ఆస్తులు మరియు క్లెయిమ్‌లు / బకాయిల యొక్క టైటిల్ & ప్రస్తుత స్థితి గురించి స్వంత స్వతంత్ర విచారణలు / తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. 4. వేలం/బిడ్డింగ్ https://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ మోడ్" ద్వారా మాత్రమే జరుగుతుంది లేదా సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా అందించబడిన వేలం. ఇ-వేలం ప్లాట్‌ఫామ్ ద్వారా మొత్తం వేలం ప్రక్రియను ఏర్పాటు చేసి సమన్వయం చేస్తుంది. 5. బిడ్డర్లు తమ ఎంపిక స్థలం నుండి బిడ్డింగ్ కోసం ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ స్వంతం, పవర్ ఫెయిల్యూర్ మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటార్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. 6. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంలో ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం- 68, 3వ అంతస్తు సెక్టార్ 44 గుర్గావ్ హర్యానా -122003 (సంప్రదింపులు నం. 7291981124,25,26) మద్దతు ఇమెయిల్ Support@bankeauctions.com, శ్రీ పి. ధరణి కృష్ణ మొబైల్ 9948182222. ఇమెయిల్: andhra@c1india.com. 7. ఇ-వేలం విక్రయంలో పాల్గొనదానికి ఉద్దేశించిన బిడ్డర్లు ముందుగా https://www.bankeauctions.comలో తమ పేరును నమోదు చేసుకోవాలి మరియు వినియోగదారు ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుండి పాస్‌వర్డ్‌ను స్వీకరించిన వెంటనే దానిని మార్చుకోవాలని ఉద్దేశించిన బిడ్డర్లు సూచించబడతారు. ఇ-వేలంలో పాల్గొనేందుకు, ఆసక్తి ఉన్న బిడ్డర్లు "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"కి అనుకూలంగా డిమాండ్ డ్రాఫ్ట్/NEFT/RTGS ద్వారా 10% రిజర్వ్ ధర (పైన పేర్కొన్న విధంగా) వాపసు చేయదగిన బయానాను డిపాజిట్ చేయాలి. బిడ్ ఫారమ్‌ను (https://www.bankeauctions.comలో అందుబాటులో ఉన్న ఫార్మాట్)తో పాటుగా బిడ్ ఫారమ్‌లో పొందాలనుకునే బిడ్డర్లు హెచ్‌హెచ్‌ఎఫ్‌యొక్క అధీకృత అధికారికి, రీజినల్ ఆఫీస్: సీరియల్ నెం. 8-4-238/6, 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ- 505001కి సీల్డ్ కవర్‌లో బయానా నిమిత్తం డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా సమర్పించాలి. సీల్డ్ కవర్‌పై పైన పేర్కొన్న విధంగా "Bid for participating in E-Auction Sale- in the Loan Account NoS. అని వ్రాయవలెను. 8. బయానాతో బిడ్‌ల సమర్పణ చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి అతనికి అందిన బిడ్‌లను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్‌ల వివరాలను నిర్ధారించాలి (సెక్యూర్డ్ క్రెడిటర్ వద్ద రిజర్వ్ ధర కంటే ఎక్కువగా తమ బిడ్‌లను కోట్ చేసి, పేర్కొన్న బయానాను చెల్లించిన వారు) సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఇ-వేలం విక్రయ నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్ / వేలం ప్రక్రియలో పాల్గొనేందుకు ఆ బిడ్డర్‌లను మాత్రమే అనుమతించడానికి వీలు కల్పిస్తుంది. 9.అర్హత కలిగిన బిడ్డర్లలో ఇంటర్-సే బిడ్డింగ్ అర్హత కలిగిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి ప్రారంభమవుతుంది. ఇంటర్-సే బిడ్డింగ్ ప్రక్రియలో, ప్రతి ఒక్కటి "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది, అంటే చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు బిడ్ చేస్తే ప్రతిసారి వేలం ముగింపు సమయం 10 నిమిషాలు స్వయంచాలకంగా పొడిగించబడుతుంది. 10. ఒకసారి చేసిన బిడ్‌లు రద్దు చేయబడవు లేదా ఉపసంహరించబడవు. బిడ్డర్‌కు ఇచ్చిన వినియోగదారు ఐడి నుండి చేసిన అన్ని బిడ్‌లు అతను మాత్రమే చేసినవిగా పరిగణించబడతాయి., 11. ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, అత్యధిక బిడ్డర్ తాను కోట్ చేసిన బిడ్ యొక్క తుది మొత్తాన్ని అధీకృత అధికారి, ఎ విజేందర్ రెడ్డి, హిందూజా హౌసింగ్ లిమిటెడ్, ప్రాంతీయ కార్యాలయం నెం. 8-4-238/6 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ-505001 వారికి ఇ-మెయిల్ ద్వారా నిర్ధారించుకోవాలి మరియు ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడినందుకు సర్వీస్ ప్రొవైడర్., 14. విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన అదే రోజున అతనికి పేరున ఖరారైన వెంటనే బిడ్ మొత్తంలో 25% (బయానాతో సహా) డిపాజిట్ చేయాలి మరియు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున DD/Pay order/NEFT/RTGS/Chq ద్వారా విక్రయించిన తేదీ నుండి 15 రోజులలోపు బిడ్ మొత్తంలో మిగిలిన 75%ను చెల్లించవలెను. 15. విజయవంతమైన బిడ్డర్ / వేలం కొనుగోలుదారు నిర్ణీత సమయంలోగా పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైనట్లయితే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (బయానాతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తి మళ్లీ జప్తు చేయబడుతుంది మరియు తిరిగి అమ్మకానికి పెట్టబడుతుంది. 16. విజయవంతమైన బిడ్డర్ యొక్క అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన సంపూర్ణ అభీష్టానుసారం బిడ్ మొత్తంలో మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి వ్రాతపూర్వకంగా తదుపరి సమయాన్ని మంజూరు చేయవచ్చును. 17. విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% టిడిఎస్‌కి చెల్లించాలి (విక్రయం ద్వారా వచ్చిన మొత్తంలో) మరియు టిడిఎస్ సర్టిఫికేట్‌ను అధీకృత అధికారికి సమర్పించాలి మరియు మొత్తం అమ్మకపు ధర (టిడిఎస్ నిమిత్తం 1% తగ్గింపు తర్వాత) జమ చేయాలి, బయానా సర్దుబాటు చేయబడుతుంది. అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని రోజులలోపు లేదా అధీకృత అధికారి అంగీకరించి భావించిన ఇతర పొడిగించిన సమయం లోపు డిపాజిట్ చేయవలెను. లేనిచో బయానా జప్తు చేయబడుతుంది. 18. మునిసిపల్/పంచాయితీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏదైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) సేల్ సర్టిఫికేట్ జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్లు వేయబడతాయి. 19. మొత్తం కొనుగోలు ధర / బిడ్ మొత్తాన్ని డిపాజిట్ చేసిన తర్వాత మరియు అన్ని పన్నులు / ఛార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా అధీకృత అధికారి ద్వారా సేల్ సర్టిఫికేట్ జారీ చేయబడుతుంది. 20. రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు మరియు ఇతర అనుషంగిక ఛార్జీల కోసం వర్తించే చట్టపరమైన ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. 21. అధీకృత అధికారి ఎటువంటి కారణం చెప్పకుండానే ఇ-వేలం విక్రయ ప్రక్రియను వాయిదా వేయవచ్చు / రద్దు చేయవచ్చు. షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం విక్రయం షెడ్యూల్ చేయబడిన విక్రయ తేదీ నుండి 30 రోజుల ముందు తదుపరి తేదీకి వాయిదా వేయబడినట్లయితే, అది సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడుతుంది. 22. అధీకృత అధికారి నిర్ణయం అంతిమమైనది మరియు కట్టుబడి ఉండవలెను మరియు ప్రశ్నించుటకు వీలులేదు. 23. బిడ్‌లను సమర్పించిన అన్ని బిడ్డర్లు, ఇ-వేలం విక్రయం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి, అర్థం చేసుకున్నట్లు భావించబడతారు మరియు వాటికి కట్టుబడి ఉంటారు. 24. మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను సంప్రదించండి: శ్రీ ఎ. విజయేందర్ రెడ్డి, మొబైల్ నెం. 9704128567 & 9676399441. 25. పైన తెలిపిన తేదీ/ప్రదేశం వద్ద వేలం అమ్మకం నిర్వహించుట గురించి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)ను అనుసరించి పై సదరు రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/తనఖాదారు/హామీదారులకు ఈ ప్రచురణ కూడా 30 (ముప్పై) రోజుల నోటీసుగా ఉంటుంది.

తేదీ : 07.02.2025, ప్రదేశం: కరీంనగర్ — సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రత్యేక సూచనలు / హెచ్చరిక: చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్‌ను బిడ్డర్లు వారి స్వంత ఆసక్తితో నివారించాలి. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ అటువంటి సందర్భాలలో బిడ్డర్ నుండి ఏదైనా లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వాటిరి బాధ్యత వహించదు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్‌లు అవసరమైన అన్ని ఏర్పాట్లు / బ్యాకప్ విద్యుత్ సరఫరా వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన ఏవైనా వాటిని చేయాలని కోరబడుతున్నారు. తద్వారా వారు అటువంటి విపత్కర పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.


## బులియన్ వ్యాపారి దుకాణం అమ్మి పరారి

- **రూ 10 కోట్లకు టోకరా**
- **లబోదిబోమంటున్న బాధితులు**




**గోదావరిఖని, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్) :** సుమారు 10 కోట్లకు టోకరా వేసి దుకాణంతో సహా అమ్ముకుని పరారయిన ఓ ప్రబుద్ధిని ఉదంతం ఆలస్యంగా వెలుగుచూసింది. విషయం తెలుసుకున్న ఇతని బాధితులు బుధవారం అతని షాపువద్ద లబోదిబోమన్నారు.

**వివరాలివి..**

తానాజీ అనే వ్యక్తి 35 ఏళ్ల క్రితం పెద్దపల్లి జిల్లా గోదావరిఖని బ్రతుకుదెరువుకోసం వచ్చాడు. అప్పటినుండి స్థానికంగా వ్యాపారం చేస్తూ బులియన్ మార్కెట్లో ప్రముఖ వ్యాపారిగా గుర్తింపు పొందాడు. కాగా తన బంగారం దుకాణం కొంతకాలంగా నష్టాలను చవి చూడగా సదరు వ్యాపారి తీవ్ర అప్పులకు గురైనట్లు తెలిసింది. ఈ క్రమంలోనే సదరు వ్యాపారి తనకు సంబంధించిన దుకాణ సముదాయాలను అమ్మకానికి పెట్టి 05 రోజుల క్రితం పరారయినట్ల తెలిసింది. కాగా బుధవారం సదరు వ్యాపారి షాపు వద్దకు బాధితులు రాగా అప్పటికే సదరు వ్యాపారి ఆ దుకాణాన్ని అమ్మేశాడని




తెలియడంతో బాధితులు షాక్‌కు గురై ఆందోళనకు దిగారు. మోసపోయామని తెలిసి బాధితులంతా గగ్గోలు పెడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న గోదావరిఖని పట్టణ పోలీసులు దుకాణం వద్దకు చెరుకుని వివరాలను ఆరా తీశారు. తమ ఇంట్లో పెళ్లిలకు సంబంధించి నగలు చేయమని లక్షలాది రూపాయలు ఇచ్చామని కొందరు బాధితులు అక్కడే రోదించడం కనిపించింది.

## చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలి

**- జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు**

**కోదాడ, ఫిబ్రవరి 6(నినాదం న్యూస్) :** మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే చేనేత వస్త్రాలను అందరూ ప్రోత్సహించాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో గల టిటిడి కళ్యాణమండపం నందు ఏర్పాటుచేసిన చేనేత హస్తకాల ప్రదర్శన మరియు అమ్మకమును వారు ప్రారంభించి మాట్లాడారు.ఇక్కడి ప్రదర్శనలో చేనేత దుస్తులు రకరకాల మోడల్స్ లో తక్కువ ధరకే లభిస్తాయని నేటి నుండి ఈనెల 20 వ తారీఖు వరకు 15 రోజులపాటు నిర్వహించే ఈ ప్రదర్శన అమ్మకములను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శ్రావణ్ చౌదరి, వినోద్ కుమార్,



వంగవీటి గురుమూర్తి, పబ్బా గీత, జగనీ ప్రసాద్, గరణే శ్రీనివాసరావు, ఆగిర్ మధు, బెలిదే భరత్, చల్ల అశోక్, బోనాల సైదారావు, వంగవీటి లోకేష్, పబ్బ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రేవంత్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి

- **ఎన్నిక ఏదైనా గెలుపు కాంగ్రెస్‌దే**
- **కాంగ్రెస్ పార్టీలో యూత్ కి పెద్దపీట**
- **భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్**



**మహేశ్వరం, ఫిబ్రవరి6 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో యువజన కాంగ్రెస్ కు మంచి భవిష్యత్తు ఉంటుందని ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ కు గెలుపు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్ పేర్కొన్నారు.. గురువారం కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ పట్టణంలోని తన కార్యాలయంలో ఆయన సందర్భంగా మాట్లాడుతూ, రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడడమే లక్ష్యంగా యువత కష్ట పడి పని చేయాలనీ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అద్భుతంగా ముందుకు వెళ్తుందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఉంటుందని జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయడం శు భపరిణీయమని పేర్కొన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం 55 వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తు చేశారు. నాలుగు నెలల ఎమ్మెల్సీ పర్యటనలో చాలా సమస్యలు తమ దృష్టికి వచ్చాయని.. వాటన్నిటిని సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే బాధ్యత తనపై ఉందని గుర్తు చేశారు.. లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఒకటో తారీఖున ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తుందని గుర్తు చేశారు.. తాను రాజకీయాలు చేయడానికి నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకే తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ మీర్ పేట్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ, పి. జోజి, పెద్దలు అభిమానులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, ఫిబ్రవరి6 (నినాదం న్యూస్) : నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ లోని ఈవీఎం గోడౌన్ ను గురువారం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా గ్రౌండ్ ఫ్లోర్ లో బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ లు భద్రపరిచిన గది, మొదటి అంతస్తులో భద్రపరిచిన వి.వి. ప్యాట్ గది సీల్ లను, గోడౌన్ వద్ద బందోబస్తును పరిశీలించారు. భద్రతా సిబ్బందితో మాట్లాడుతూ, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, తదితరులు ఉన్నారు.

## బౌద్ధ స్థుపాన్ని సందర్శించిన శ్రీలంక పర్యాటక బృందం

- విదేశీ పర్యాటకులను ఆకర్షిస్తున్న నేలకొండపల్లి బౌద్ధ పుణ్యక్షేత్రం



ఖమ్మం, ఫిబ్రవరి06( నినాదం న్యూస్) : ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి లోని మహా బౌద్ధ స్తూపం దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రాచీన బౌద్ధ స్తూపాలలో ఒకటిగా గుర్తింపు పొందింది. గురువారం శ్రీలంకకు చెందిన 14 మంది పర్యాటకులు ఈ ప్రఖ్యాత స్తూపాన్ని సందర్శించారు. పర్యాటకులు స్తూపంలోని పురాతన నిర్మాణ శైలిని, అర్చన ప్రాచీన కళా వైభవాన్ని ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా బౌద్ధ మహాస్తూపం పర్యాటకులకు బుద్ధవనం కన్సల్టెంట్ డా. ఈమని శివనాగిరెడ్డి స్తూపం ప్రాముఖ్యతను వివరించారు. పురాతన విగ్రహాలు, శిల్పకళా నైపుణ్యాన్ని గురించి ప్రత్యేకంగా తెలియజేశారు. నేలకొండపల్లి మహా బౌద్ధ స్తూపం భారతదేశ బౌద్ధ చరిత్రలో ఒక చిరస్మరణీయ ప్రదేశం. శ్రీలంక బౌద్ధ పర్యాటకుల సందర్శనతో ఈ మహాబౌద్ధ స్తూపం అంతర్జాతీయ స్థాయిలో ప్రాచుర్యం పొందుతోంది. ఈ పురాతన కట్టడాలు ఆధ్యాత్మికత, సాంస్కృతిక వైభవానికి నిదర్శనం కావడంతో పాటు, బౌద్ధ ధర్మం శాంతి, సహనానికి ప్రతీకగా నిలుస్తాయి. ఇటువంటి పుణ్యక్షేత్రాలు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర పోషించడంతో పాటు, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయి. స్థానిక అధికారులు మరింత శ్రద్ధ వహిస్తే ఈ స్థల ప్రాధాన్యత శివ నాగిరెడ్డి ఇక్కడ మ్యూజియం, ఆవశ్యకత తో మరింతగా వెలుగులోకి వస్తుంది ఆ విధంగా కృషి చేస్తాను అని తెలిపారు.

## ఘనంగా సాయిబాబా ఆలయ 30వ వార్షికోత్సవం

- ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా



దమ్మపేట, ఫిబ్రవరి6 (నినాదం న్యూస్) : మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ 30 వ వార్షికోత్సవ వేడుకలు గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ వారి ఆహ్వానం మేరకు అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని సాయిబాబా ను దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు దేవాలయ కమిటీ సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ను ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన్ని వెంకటేశ్వరావు, మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసు బాబు, నియోజకవర్గ యువజన విభాగ ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీను, యువనాయకులు పిట్టల లాలు, పానుగంటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సీడీ క్లీనిక్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, ఫిబ్రవరి06( నినాదం న్యూస్) : జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేయబడిన అసాంక్రమిక వ్యాధుల చికిత్స కేంద్రం ను జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ప్రారంభించినారు. ఈ కార్యక్రమం లో బాగంగా బీపీ ,షుగర్ మరియు క్యాన్సర్ తో బాధపడుతున్న వారిని ముందుగానే గుర్తించి చికిత్స అందించాలని, తదుపరి ఫిజియో థెరపీ కేంద్రం ,క్యాన్సర్ బాధిత సేవా కేంద్రం (పాలియేటివ్ కేర్) ను పరిశీలించి పేషంట్స్ కు అందుతున్న వైద్యసేవలు గురించి అడిగి తెలుసుకుని,ఆస్పత్రి సూపరింటెండెంట్, ఆర్ ఎం ఓ లకు వైద్యసేవలు గురుంచి శానిటేషన్ ,పార్కింగ్ విషయాల గురించి తక్షణ నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య అధికారి .కలావతి బాయి నసీడీ క్లినిక్ ను ఉంకంట్రోల్డ్ బీపీ , డైబెట్స్ కేసు లను గుర్తించి త్వరితగతిన చికిత్స అందించాలని సూచనలు చేసినారు. ఈ కార్యక్రమం లో సూపరింటెడెంట్ .కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## వైరా ట్రైనీ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన వీ.పవన్



వైరా, ఫిబ్రవరి6 (నినాదం న్యూస్) : వైరా పోలీస్ స్టేషన్ కి ట్రైనీ ఎస్సైగా వి. పవన్ బాధ్యతలు చేపట్టారు భద్రాది కొత్తగూడెం జిల్లా మణుగూరు గ్రామం పివి కాలనీకి చెందినవారు వి. పవన్.బాధ్యతలు చేపట్టిన అనంతరం వైరాలో మోటార్ వెహికల్ చెకింగ్ నిర్వహించారు మోటార్ వెహికల్ చెకింగ్ లో లైసెన్స్ లేకుండా నెంబర్ ప్లేట్స్ లేకుండా హెల్మెంట్ లేకుండా డ్రైవ్ చేస్తున్న వారికి అవగాహన కల్పించి వారికి తగు సూచనలు ఇచ్చారు.యువత చాలామంది లైసెన్సు లేకుండా వాహనాలు అధిక స్పీడ్ తో నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారని అలాంటి ప్రమాదాలు గురి కాకుండా ఉండాలంటే లైసెన్స్ లేని వారికి వాహనాలు ఇవ్వకుండా ఉండాలని హెల్మెట్ లేకుండా వాహనాలను నడుపుతూ చరవాణిలో మాట్లాడడం సరైనది కాదని వీటివల్ల ప్రమాదాలు ఎక్కువగా అవుతున్నాయని ఆయన తెలిపారు.కాబట్టి ప్రమాదాన్ని నివారించాలంటే తల్లిదండ్రులు తమ పిల్లలకు లైసెన్స్ లేని వారికి వాహనాలు నడపటానికి ఇవ్వకూడదని లైసెన్స్ ఉన్నవారు హెల్మెట్ లేకుండా వాహనాలు నడపరాదని వాహనాలు నడిపేటప్పుడు చర్వానీలో మాట్లాడకూడదని ఇలాంటి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి అధిక మొత్తంలోజరిగే ప్రమాదాన్ని నివారించవచ్చని ఆయన తెలిపారు.

# క్రీడల్లో అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న విద్యార్థినులకు అభినందనలు

- సీఎం కప్ ఫుట్‌బాల్ పోటీ విజేతలను అభినందించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, ఫిబ్రవరి6 (నినాదం న్యూస్) : క్రీడల్లో అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందించారు. గురువారం జిల్లా కలెక్టర్ ను, కలెక్టరేట్ లో సీఎం కప్ ఫుట్ బాల్ పోటీలలో విజేతలైన వివిపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు కలిసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులు సీఎం కప్ ఫుట్ బాల్ పోటీలో విజయం సాధించడం, ఖేలో ఇండియా స్థాయిలో అండర్ 13,15,17 గ్రూప్ లలో రన్నర్స్ గా నిలవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని విజయం సాధించేలా తీర్చిదిద్దిన టీమ్ కోచ్ మాధురీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో జరిగే అనేక పోటిలలో సైతం రాణించి మంచి ఫలితాలు సాధించాలని, క్రీడాకారులకూ అవసరమైన వసతులు, సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం పూర్తి చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ ఆదర్శ కుమార్, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.


# ఓటు హక్కు.. ప్రజాస్వామిక హక్కు

- జీవి వెన్నెల చైర్‌పర్సన్
- తెలంగాణ సాంస్కృతిక సారధి



ఖమ్మం, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్) : ఓటు హక్కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రసాదించిన ఆయుధం. ఓటుతో నీ విలువ పెంచుకోవచ్చును. పైసలకు, కులానికి, మత్తుకు, ఓటును బలిచేయవద్దని చైర్మన్ తెలంగాణ సాంస్కృతిక సారథి జీవి వెన్నెల అన్నారు. గురువారం ఖమ్మం వైరా రోడ్డు వేదిక కన్వెన్షన్ హాల్లో రచయిత కవి గాయకులు యశ్ పాల్ అధ్యక్షతన ఎమ్మెల్సీ ఓటు విలువ దాని ప్రాధాన్యత అనే అంశంపై సదస్సు జరిగినది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన జీవి వెన్నెల మాట్లాడుతూ విద్యావంతులకు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.చదువురాని పామరులు ఓటును చక్కగా వినియోగించుకుంటారని విద్యావంతులే కొంత జాప్టన్ చేస్తూ పాల్గొటం లేదని ఆవేదన వెలిబుచ్చారు. విద్యావంతులు ఇతరులకు ఆదర్శవంతులుగా ముందు ఉండాలని విజ్ఞప్తి చేశారు. సారధి కళాకారులకు ఓటు హక్కు పై ప్రచారం చేయమని ఆదేశించారు.సారధి కళాకారులు, రచయిత యశ్ పాలు మాట్లాడుతూ ఖమ్మం భద్రాచలం జిల్లాలో ప్రచారం చేస్తున్నారని గ్రాడ్యుయేట్ ఓటర్లు తప్పకుండా ఓటు హాల్ వరకు వచ్చేలా చూడాలని అందుకు ఆటపాట ద్వారా ప్రచారం విచిత్రంగా చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కవి రచయిత దేవేంద్ర, సుబ్రమణ్యా కుమార్ ( ఖమ్మం కళా సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు ), జీవన్( విరసం ఆవిర్భావ సభ్యులు), ఖమ్మం కళాపరిషత్ నాగబత్తిని రవి, సాంస్కృతిక సేన చక్రాల రఘు, కానుగుల రాధాకృష్ణ. జానపద కళాకారుల సంఘం అధ్యక్షులు పోలూరు రాము, పుల్లారావు, సారధి కళాకారులు మిమిక్రీ సుధాకర్, కాల్వకట్ల జాన్, పాగి వెంకన్న, బొమ్మెర ముత్యం, నకిరికంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయోగ పరీక్ష కేంద్రాలు తనిఖీ చేసిన డీఐఈఓ



నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి6 (నినాదం న్యూస్) : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో నిర్వహిస్తున్న ప్రయోగ పరీక్షల నిర్వహణను జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మొదటి స్పెల్ పరీక్షలు జరుగుతున్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, వాణి ఒకేషనల్ జూనియర్ కళాశాల, సత్య ఒకేషనల్ జూనియర్ కళాశాల లను ఇంటర్ విద్య అధికారి తనిఖీ చేయగా జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలో మరో 15 కేంద్రాలను తనిఖీ చేశారు. అనంతరం డిఐఈఓ రవికుమార్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో జియో ట్యాగింగ్ చేయాలని, కెమరాలు పని చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో నిబంధనల మేరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. బాగా చదివే విద్యార్థులకు అన్యాయం జరగవద్దనే ఉద్దేశంతో కెమెరాల ద్వారా హైదరాబాద్ నుండి కమిషనర్ పర్యవేక్షణ చేస్తున్నారని అన్నారు. ఈ తనిఖీల్లో పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, రజియుద్దీన్ పాల్గొన్నారు.


## మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో
# కేంద్ర మంత్రి, సీఎం దిష్టి బొమ్మలు దగ్ధం



నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి6 (నినాదం న్యూస్) : ఎస్సీ వర్గీకరణ మంత్రి మండలి ఆమోదం తెలుపడంని, అసెంబ్లీలో శమీమ్ అక్తర్ కమిటీ నివేదికను ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ నిజామాబాద్ జిల్లాలోని మాల సంఘాల జే ఏ సి ఆధ్వర్యంలో గురువారం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మలు దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అల్ మాల స్టూడెంట్ అసోసియేషన్ ( ఆంసా) రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్ మాట్లాడుతూ గతంలో ఆరు శాతం మాలలకు రిజర్వేషన్ ఉంటే ఇప్పుడు దానిని 5 శాతానికి తగ్గించడం పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. అలాగే మోడీ కనుసన్నల్లో పని చేస్తున్న కాంగ్రెస్ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉప వర్గీకరణను చేస్తున్నారని అన్నారు. మాలల భవిష్యత్తును అందక్కరంలోకి నెడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ రాబోయే ఎమ్మెల్సీ ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు వ్యతిరేకంగా పని చేసి కాంగ్రెస్ ఓటమి కోసం మాలలు పని చేయాలని కోరారు. మాల జాతి ద్వారా రాజకీయ చేస్తున్న ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీ లో నోరు విప్పక పోవడ్డాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. మాల ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు వర్గీకరణకు వ్యతిరేకంగా తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఎల్లము మాట్లాడుతూ మాలలు వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీకి స్వచ్ఛందంగా రాజీనామా చేసి బయటకు వచ్చి నిరసన తెలపాలని కోరారు. అనంతం తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల (టీమ్) నాయకులు అలుక కిషన్ దేవదాస్ లు మాట్లాడారు. అంతకు ముందే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మలు దగ్ధం చేసి నిరసన తెలిపారు. అరగంట పాటు రాస్తారోకో చేసారు. అలుక కిషన్, దేవదాస్, ఉదయ్, నాగరాజు, స్వామిదాస్, ఎల్లం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో సాగు ప్రోత్సాహకానికి
# కేంద్రం చేపడుతున్న చర్యలేంటి

- అగ్రిసూర్ నిధుల ద్వారా కొత్త స్టార్టప్‌ల మద్దతు లక్ష్యాలేంటి
- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి



ఖమ్మం, ఫిబ్రవరి6 (నినాదం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలు అత్యధికంగా ఉన్నాయని.. ఇక్కడ సుస్థిర వ్యవసాయ ప్రోత్సాహకానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడుతోంది..? అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. అగ్రిసూర్ నిధుల ద్వారా అగ్రి స్టార్టప్ లు, గ్రామీణ సంస్థల మద్దతుకు ఎలాంటి లక్ష్యాలు పెట్టుకున్నారని అడిగారు. దీనికి కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ గురువారం లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. అగ్రిసూర్ ఫండ్ ద్వారా కచ్చితంగా సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. డిజిటల్ అగ్రి ఫ్యూర్ వంటి సాంకేతికతను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, పశు పోషణ, మత్స్య పరిశ్రమ, వ్యవసాయ యాంత్రీకరణ కు అగ్రి స్టార్టప్ లు ఎంతో సహకరిస్తున్నాయని కేంద్ర మంత్రి చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో.. సాగు ఆధారిత ఉపాధి, ఉద్యోగ అవకాశాలను పెంపొందిస్తున్నట్లు చెప్పారు. సహకార, రైతు ఉత్పత్తిదారుల సంస్థ ద్వారా వ్యవసాయంలో అధునాతన పద్ధతులకు శ్రీకారం చుడుతున్నామన్నారు. వ్యవసాయ స్టార్టప్ లకు సంబంధించి.. దేశవ్యాప్తంగా ఒకే విధానం అవలంబిస్తున్నామని ఈ సందర్భంగా.. కేంద్రమంత్రి వివరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

- బీఆర్‌ఎస్ నాయకులకు కార్యకర్తలకు
- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ పిలుపు



భీమదేవరపల్లి ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్) : త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం హుస్నాబాద్ నియోజక వర్గంలోని బీమదేవరపల్లి మండల కేంద్రం లో నీ వెంకటసాయి గార్డెన్ లో బీమదేవరపల్లి మండల పరిధి భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ.. నాయకులు నిత్యం ప్రజల్లోనే ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకుని, ప్రజలకు అండగా నిలవాలని అలాగే పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. నాయకులంతా సమన్వయంతో పని చేస్తూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు పని చేయాలని కోరారు, అందరూ సమన్వయంతో ముందుకు వెళ్లాలని అన్నారు ,రాబోయే స్థానిక ఎన్నికల్లో మళ్లీ బి ఆర్ ఎస్ జెండా ఎగరడం ఖాయం అని సతీష్ కుమార్ అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యాదవులు ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయి

- అఖిలభారత యాదవ్ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షుడు మేకల



ఖమ్మం, ఫిబ్రవరి6 (నినాదం న్యూస్) : ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని, సమస్యలను పరిష్కరించుకోవాలని, కావాలని తమ వ్యక్తిగత స్వార్థం కోసం యాదవులను వాడుకోవద్దని, మనమంతా ఐక్యంగా ఉంటేనే రాజకీయాలు మన దగ్గరకు వస్తాయని, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, ముఖ్య అతిథులు అఖిల భారత యాదవ మహాసభ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులుయాదవ్.టీపీసీసీ మెంబర్లు నాగ సీతారాములు, యాదవ్ పుచ్చకాయల వీరభద్రం యాదవ్లా: వాకదాని పుల్లారావు, . .లింగమంతుల పెద్దగట్టు జాతర అధ్యక్షులు పోలేపల్లి నరసయ్య పేర్కొన్నారు.అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో కూసుమంచిలో పాలేరు నియోజకవర్గస్థాయి సమావేశం జరిగింది. వందలాదిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ వందేళ్ళ చరిత్ర కలిగిన అఖిల భారత యాదవ మహాసభ నీడన ఉత్తర భారత దేశంలో యాదవులు ముఖ్యమంత్రులుగా, కేంద్ర మంత్రులుగా, ఎంపీలుగా పనిచేశారని, ప్రస్తుతం దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్నారని, యాదవ మహాసభ చేపట్టిన కార్యక్రమం ద్వారానే 1992 -93 లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గొర్రెల సంఘాలు ఏర్పడ్డాయని, 2006లో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఫెడరేషన్ ఏర్పాటయిందని, గత ప్రభుత్వం గొర్రెలకు డీడీలు కట్టించుకుని గొర్రెలు ఇవ్వకుండా మోసం చేసిందని, అవినీతి అధికారులను అడ్డుపెట్టుకొని ప్రభుత్వమే మోసం చేయించిందని ఆరోపించారు. అప్పుడు అడగలేని కొందరు పెద్దలు తమ వ్యక్తిగత స్వలాభం కోసం యాదవులను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని, అవి మానుకోవాల్సిందిగా హితవు పలికారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎక్కడ యాదవులు పోటీ చేసినా, ఐక్యంగా ఇతర బీసీ వర్గాలను కలుపుకొని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. గొర్రెల పెంపకం దారుల యాదవుల సమస్యలపై అనేకసార్లు మంత్రులకు విన్నవించడం జరిగిందని, భవిష్యత్తులో భారీ కార్యక్రమం చేపట్టి మన డిమాండ్లను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లాల్సిందిగా వక్తలు పిలుపునిచ్చారు. ఎన్సీడీసీ స్కీమును పునరుద్ధరించాలని, ఎన్ఎల్ఎం స్కీం లో బ్యాంకు గ్యారంటీ లేకుండా గొర్రెల పెంపకం దారులకు రుణాలు మంజూరు చేయాలని, మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా కాంగ్రెస్ పార్టీ యాదవులకు నిధులు మంజూరు చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సమచితమైన ప్రాధాన్యత నివ్వాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సమావేశం అనంతరం అఖిల భారత యాదవ మహాసభ కూసుమంచి మండల అధ్యక్షులు, కార్యదర్శులుగా భారీ నాగేశ్వరరావు, కాకర్ల రాము, నేలకొండపల్లి మండలం మల్లెబోయిన శ్రీనివాస్ , మన్నె కృష్ణ, ఖమ్మం రూరల్ మండలం నడికొప్పుల గోపరాజును నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొదిలి సతీష, డిసిసిబి డైరెక్టర్ నూకల సైదులు యాదవ్, జిల్లా మహిళా కార్యదర్శి కనక బండి విజయలక్ష్మి గొర్రెల సంఘం అధ్యక్షులు సోమనబోయిన లింగయ్య యాదవ్, మొ రిమేకల కోటయ్య, చేతుల నాగేశ్వరరావు భారీ సురేష్. పుట్ట ఉపేందర్. సత్తి వెంకన్న.చంద్రకాని రమణ,లిక్కి కృష్ణారావు యాదవ్, మారుతి ఎట్టయ్య, శీలం రవి, చెన్ను వెంకటరమణ జక్కుల యాదగిరి వేల్పుల సుశీల దాసరి వెంకన్న మన్నె కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా ఎన్నికైన నరసింహ రాములుకు సన్మానం



నర్సంపేట, ఫిబ్రవరి 6(నినాదం న్యూస్): బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన వడ్డేపల్లి నర్సింహా రాములును గురువారం పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ నర్సింహా రాములు పార్టీ కి మరిన్ని సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, బిజెపి నియోజకవర్గ నాయకులు మనీష్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్,మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు యాదవ్, ఖానాపూర్ మండల అధ్యక్షులు రాదారపు అశోక్, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్, మహిళా మోర్చా నాయకురాలు సూత్రపు సరిత సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ చిన్న), కూనమల్ల పృథ్వీరాజ్, వనపర్తి మల్లయ్య, కొంపెల్లి రాజేందర్, పొనుగోటి రవీంద్ర చారి, మల్యాల సాంబమూర్తి, ఠాకూర్ విజయ్ సింగ్ జిల్లా, వరంగంటి రాజ్ కుమార్, నిశాంత్, రాము వరంగల్ జిల్లా యువమోర్చా నాయకులు కొంకీస విగ్నేష్ గౌడ్, ఎర్ర రాజు తదితరులు పాల్గొన్నారు. రామచందర్,మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు యాదవ్, ఖానాపూర్ మండల అధ్యక్షులు రాదారపు అశోక్, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్, మహిళా మోర్చా నాయకురాలు సూత్రపు సరిత సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ చిన్న), కూనమల్ల పృథ్వీరాజ్, వనపర్తి మల్లయ్య, కొంపెల్లి రాజేందర్, పొనుగోటి రవీంద్ర చారి, మల్యాల సాంబమూర్తి, ఠాకూర్ విజయ్ సింగ్ జిల్లా, వరంగంటి రాజ్ కుమార్, నిశాంత్, రాము వరంగల్ జిల్లా యువమోర్చా నాయకులు కొంకీస విగ్నేష్ గౌడ్, ఎర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి సెల్ చైర్మన్‌గా రావుల



వెంకటాపురం(నూగూరు), ఫిబ్రవరి 06,నినాదం న్యూస్ : మండల పరిధిలోని విఅర్ కే పురం కి చెందిన రావుల నరేంద్రకుమార్(నాని)ని భద్రాచలం నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ గా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ నగరగరి ప్రీతం గురువారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామక పత్రాన్ని చైర్మన్ నగరగరి ప్రీతం, రాష్ట్ర కార్యదర్శి డబ్బేటి రమేష్ ఆయనకి అందజేశారు. ఈసందర్భంగా నరేంద్రకుమార్(నాని) మాట్లాడుతూ నాకు అందిందించిన బాధ్యతను వినియోగించుకొని గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తాను అని ఇంతా కాలంగా పార్టీ కోసం శ్రామిస్తున్న తనకి గుర్తింపు ఇవ్వడం పట్ల అయన ఆనందం వ్యక్తం చేశారు దీనికోసం కృషి చేసిన డిసిసి అధ్యక్షుడు, ఫారెస్ట్ డవలప్మెంట్ చైర్మన్ పోదేం వీరయ్య, నాయకులు కిరణ్ వర్మ కి అయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతిరియాల రవికుమార్,దాసరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## ఇసుక లారీలకు సమయపాలన విధించండి

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్



మహాదేవపూర్ ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో నుండి ఇసుకను రవాణా చేస్తున్న లారీలకు సమయపాలన విధించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలు, ఆఫీసుల సమయాల్లో ఇసుక లారీలు రోడ్డుపై నడవడం పట్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, లారీలను నియంత్రించేందుకు టీజీఎండిసి అధికారులు ఎక్కువ సిబ్బందిని తీసుకోవాలని ఆయన కోరారు. నిత్యం వందలాది లారీలు మండలంలోని ఇసుక క్వారీలకు వస్తున్నాయని వాటికి సమయపాలన విధించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే అధికారులు స్పందించి ఇసుక లారీలకు సమయపాలన వేధించాలని ఆయన వివరించారు.

## ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్ షిప్ టెస్టులో మహాదేవపూర్ విద్యార్థినులు



మహాదేవపూర్ ఫిబ్రవరి 6, (నినాదంన్యూస్) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థినిలకు గురువారం ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.కేంద్ర ప్రభుత్వం 8వ తరగతి విద్యార్థులకు ప్రతి సంవత్సరం నిర్వహించే ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్షిప్ టెస్ట్ ( నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ ) టెస్టులో మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు చెందిన వసంత అనుజ్ఞ, నారి శెట్టి అనిత ఎంపికయ్యారు. దేశవ్యాప్తంగా జరిగే ఈ టెస్ట్ లో ఎంపికైన విద్యార్థులకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు చొప్పున స్కాలర్షిప్ అంద నుంది. ఈ టెస్ట్ లో ప్రతిభను కనబరిచి స్కాలర్షిప్ ఎంపికైన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సరిత,మడక మధు, సుధారాణి, సరితా దేవి, ఓలి పాష, శ్రీనివాస్, వసుదప్రియ, వీరేశం, సమ్మయ్య, లీలారాణి, రజిత, ఫర్జానా, కౌసర్ షాహిదా బేగం, ప్రసూన, పూర్ణిమ, దీపిక, ఆంజనేయులు తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం



మహాదేవపూర్ ఫిబ్రవరి 6, ( నినాదంన్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటాలకు గురువారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులుపాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేతకారి రాజబాబు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో పాస్ చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, మండల పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్, సీనియర్ నాయకులు కటకం అశోక్, గుడాల శ్రీనివాస్, వామన్ రావు, శంకర్, గంగయ్య, సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి చేకుర్తి శంకరయ్య, తిరుపతి రెడ్డి, నయుముద్దీన్, కడార్ల నాగరాజు,రాఘవేంద్ర, సంతోష్, దుర్గా ప్రసాద్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయాలే

### - మండల విద్యాధికారి పాశం సంజీవరెడ్డి



మహాముత్తారం, ఫిబ్రవరి 06(నినాదం): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలుపెంపుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని మండల విద్యాధికారి పాశం సంజీవరెడ్డి అన్నారు. గురువారం మహాముత్తారం మండలం గొల్లపల్లి, గండి కామారం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఆయన సందర్శించారు. పాఠశాలల్లో మధ్యాన్న భోజనం అమలు తీరు, ఉపాధ్యాయుల మోడల్ లెస్సన్ లను, రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయ పాలన పాటిస్తూ అభ్యాసన సామర్థ్యాలు పెంచేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. కృత్యాధార పద్ధతిలో బోధించాలనీ అన్నారు. బడికి రాని పిల్లల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయుల పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెలిశోజు బుచ్చి రాములు, పంజాల అశోక్, మౌనిక తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మినీ మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- భక్తులకు ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు
- అధికారులు సమన్వయంతో సక్సెస్ చేయాలి
- జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ములుగు ప్రతినిధి (నినాదం): గిరిజనుల ఆరాధ్యదైవమైన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో భాగంగా మేడారంలో జరిగే మినీ మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. గురువారం తాడ్వాయి మండలం మేడారంలో పలు శాఖల అధికారులతో కలిసి వైద్య శిబిరం ఏర్పాటు, జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలను, మహిళలు బట్టలు మార్చుకోవడానికి ఏర్పాటు చేసిన గదులను పరిశీలించిన అనంతరం గద్దెల ప్రాంతంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 12 నుండి 15 వరకు మేడారంలో జరగనున్న మినీ మేడారం జాతరను విజయవంతం చేయడానికి భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. జాతరకు 10 నుండి 20 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, నాలుగు రోజులపాటు జరిగే జాతర సందర్భంగా నిరంతరం విద్యుత్ సరఫరా చేయడమే కాకుండా వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని తెలిపారు. వైద్య శాఖ సిబ్బంది అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అత్యవసర సమయాలలో ఇబ్బందులకు గురయ్యే వారిని జిల్లా కేంద్రానికి తరలించడానికి వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గద్దెల ప్రాంతంలో క్యూలైన్ల వద్ద తొక్కిసలాట జరగకుండా చోరీ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జంపన్న వాగు, గద్దెల ప్రాంతం, మేడారం పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్మికులచే నిరంతరం శుభ్రం చేయించాలని డిపిఓను ఆదేశించారు. భారీ సంఖ్యలో వాహనాలు వచ్చిన పక్షంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని, నిరంతరం పోలీస్ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రస్తుతం ఎండలు మండిపోతున్న సందర్భంగా గద్దెల ప్రాంతంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిర్లను ఏర్పాటు చేయడమే కాకుండా మ్యాట్లను ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. దాదాపు 5 కోట్ల 30 లక్షల రూపాయలతో వివిధ పనులను పూర్తి చేయడం జరిగిందని వివరించారు. జాతరను పురస్కరించుకొని పలుచోట్ల ప్రత్యేకంగా మరుగుదొడ్లను ఏర్పాటు చేశామని, త్రాగునీటి కొరత ఏర్పడకుండా నిరంతరం నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే జాతరను పురస్కరించుకొని ఆర్టీసీ అధికారులు హనుమకొండ జిల్లా కేంద్రం నుండి నిరంతరం బస్సులను మేడారం నడిపించనున్నారని, జాతరకు వచ్చే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. అమ్మవార్లను దర్శించుకోవడానికి వచ్చే భక్తులు తమ మొక్కులను చెల్లించుకొని తిరుగు ప్రయాణం కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రవీందర్, డిపిఓ దేవరాజ్, డిఎంఅండ్ హెచ్ ఓ గోపాల్ రావు, ఇరిగేషన్ ఈఈ నారాయణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### దళిత బిడ్డ నాగయ్య మృతికి

# ప్రభుత్వం బాధ్యత వహించాలి



నర్సంపేట, ఫిబ్రవరి 6(నినాదం ): లబ్ధిదారుల జాబితాలో తన పేరు లేదని గ్రామసభలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ములుగు జిల్లా, బుట్టాయిగూడెంకు చెందిన కుమ్మరి నాగయ్య (నాగేశ్వర్ రావు) మృతి కు కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.గత పది రోజులుగా ఎంఎస్ఆర్ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న నాగయ్య గురువారం మరణించారు.ఎంజీఎం పోస్టుమార్టం లో ఉన్న వారి పార్థివ దేహాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది సందర్శించి అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.అనంతరం పెద్ది మాట్లాడుతూ పట్టించుకోవాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తుంటే, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ముఖం చాటేస్తే, ఆ కుటుంబానికి ధైర్యం చెప్పింది బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. నాగయ్యకు మంచి వైద్యం అందించి, ప్రాణాలు కాపాడేందుకు ములుగు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ ఎంతో ప్రయత్నించింది కానీ దురదృష్టవశాత్తు నాగయ్య ప్రాణాలు వదిలారన్నారు. తన చావుతోనైనా అర్హులైన పేదలకు పథకాలు ఇవ్వాలని అధికారులకు చెబుతూ పురుగుల మందు తాగి, ఆసుపత్రి పాలైన నాగయ్య దుస్థితికి ప్రభుత్వమే కారణమన్నారు.ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్య అని ఆరోపించారు.ఉన్నదాంతో కుటుంబాన్ని పోషిస్తూ జీవితం గడుపుతున్న నాగయ్య కుటుంబంలో గ్రామ సభల పేరిట నిప్పులు పోసింది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు.భర్తను, తండ్రిని కోల్పోయి కన్నీరు మున్నీరు అవుతున్న భార్య, ముగ్గురు ఆడబిడ్డలను ఎవరు ఆదుకోవాలి అని ప్రశ్నించారు.పంచాయతీ ఎన్నికల్లో లబ్ధి పొందాలనే యావతో, ఎలాంటి ముందస్తు ప్రణాళిక లేకుండా, లబ్ధిదారుల ఎంపిక సరిగ్గా జరపకుండా, జాబితా విడుదల చేస్తూ ప్రజల్లో గందరగోళం రేపిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలకే పథకాలు అంటూ బాహాటంగా ప్రకటించడంతో గ్రామ సభల్లో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పట్ల ప్రజల్లో ఆందళన మొదలైందన్నారు.దరఖాస్తుల పేరిట దగా చేయడం తప్ప, ఏడాది పాలనలో మీరు చేసిందేముందన్నారు.గ్రామ సభల సాక్షిగా తిరగబడ్డ జనం, ఎక్కడిక్కడ నిలదీసిన దృశ్యాలు.. మీ 14 నెలల పాలన వైఫల్యాన్ని ఎత్తి చూపాయన్నారు.వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి, ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పాలిట అభయహస్తం కాదు, భస్మాసుర హస్తమన్నారు. రోడ్డున పడ్డ నాగయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, రూ. 25 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.నమ్మి ఓటేసినందుకు నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ పార్టీపై కొట్లాడుదాం, హక్కుగా రావాల్సిన పథకాలను సాధించుకుందాం,బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందని,ధైర్యం కోల్పోవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని రాష్ట్ర ప్రజలకు పెద్ది పిలుపునిచారు.

## బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి ఘన సన్మానం



కోదాడ, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్): కోదాడ నియోజక వర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా ఎన్నికైన నినాదం పత్రిక కోదాడ నియోజక వర్గ ఇంచార్జ్ కొలిచలం నరేష్ కు గురువారం బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కోదాడ నియోజకవర్గంలో పలు సమస్యల మీద పేదల బతుకు చిత్రాల మీద నిరంతరం వార్తలు రాస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న కొలిచలం నరేష్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నరేష్ నాయకత్వంలో జర్నలిస్టు సమస్యల పరిష్కార అవుతాయని అన్నారు. జర్నలిస్టుల హక్కుల కోసం బీసీ సంఘాల తరఫున తమ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రవితేజ మాలు, సతీష్ ,నరేష్, లింగరాజు, రాంబాబు, రవి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది బోగస్ సర్వే

- కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వాన్ని నడపడం చేతకాదు
- కుక్కలు చింపిన ఇస్తారుల కాంగ్రెస్ పాలన
- కెసిఆర్ పై ఆరోపణలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలి: మాజీ మంత్రి, శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి




సూర్యాపేట ప్రతినిధి ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్) :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన సర్వే బోగస్ సర్వే అని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి విమర్శించారు. గురువారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వాన్ని నడిపించడం చేత కాదని అన్నారు .భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన సర్వే అన్ని విధాలుగా పేద ప్రజలకు న్యాయం చేకూరేలా సర్వే జరిపించారని గుర్తు చేశారు. కొంతమంది అనామకులు మేమున్నామని చెప్పుకోవడానికి అప్పుడప్పుడు తిరుగుతున్నారని ఎద్దేవ చేశారు. ఎంక్వయిరీ అంటే ముందుగా జైలుకు పోయేది రేవంత్ రెడ్డి అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ పథకాలు పూర్తిస్థాయిలో ప్రజాక్షేత్రంలోకి వెళ్లడం లేదని జనాభా తగ్గించి చూపితే రాష్ట్రానికి నష్టమని అన్నారు. స్థానిక సంస్థలు మున్సిపల్ ఎన్నికలలో మరోసారి మోసానికి కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తుందని ఆరోపించారు. లక్ష డబ్బులు వేల గొంతుకలు కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించారని ప్రజలలో కాంగ్రెస్ పై తిరుగుబాటు మొదలైందని కాంగ్రెస్ పార్టీ ఏర్పడి 14 నెలలు గడిచిన ఇప్పటికి కేసిఆర్ ను విమర్శిస్తున్నారని కెసిఆర్ పై విమర్శలు మానుకొని అభివృద్ధి హామీలపై దృష్టి సారించాలని సూచించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

### -మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్‌కుమార్



ఎల్కతుర్తి (నినాదం న్యూస్): భారత రాష్ట్ర సమితి నాయకులకు కార్యకర్తలకు హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పిలుపునిచ్చారు . త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని మండల కేంద్రం లో ఎస్ ఎన్ ఆర్ గార్డెన్ లో మండల పరిధి భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ,నాయకులు నిత్యం ప్రజల్లోనే ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకుని, ప్రజలకు అండగా నిలవాలని అలాగే పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. నాయకులంతా సమన్వయంతో పని చేస్తూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు పని చేయాలని కోరారు, అందరూ సమన్వయంతో ముందుకు వెళ్లాలని అన్నారు ,రాబోయే స్థానిక ఎన్నికల్లో మళ్లీ %దీ=ూ% జెండా ఎగరడం ఖాయం అని సతీష్ కుమార్ అన్నారు, ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ శేష గిరి, మాజీ ఎంపీపీ కోమల, వైసీపీ నగేష్, సీనియర్ నాయకులు మహేందర్, ఎల్లూరి స్వామి, పోరెడ్డి రవీందర్ రెడ్డి, మైపాల్ రెడ్డి, వినయ్ కుమార్, ఎండి మదర్, నాకుడు శంకర్, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మిర్చి పంట క్షేత్ర ప్రదర్శన



మహాదేవపూర్ ఫిబ్రవరి 6, ( నినాదం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలోని రైతు తడకల రాములు మిర్చి చేనులో అడ్వాంటే సీడ్స్ గోల్డెన్ వండర్ హార్ట్ రకాన్ని కంపెనీ అధికారులు రైతులకు క్షేత్ర ప్రదర్శన చేయించారు. కంపెనీ మేనేజర్ మనోజ్ చౌదరి మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణాన్ని, చీడపీడలను తట్టుకొని ఏపుగా పెరిగి మంచి కాపు ఇచ్చిందని, నాణ్యమైన నమ్మకమైన గోల్డెన్ వండర్ విత్తనాలను ఎన్నుకోని అధిక లాభాలు పొందాలని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో అడ్వాంట కంపెనీ నేషనల్ మేనేజర్ అమూల్ శర్మ, జోనల్ మేనేజర్ వసంతన్, క్రాప్ మేనేజర్ విక్రమ్, డిస్ట్రిబ్యూటర్లు కడార్ల శంకర్, కటకం అశోక్, డీలర్లు సంపత్, రాజ్ కుమార్, రాజబాబు, శేఖర్, క్రాంతి కుమార్, రాకేష్, మనోజ్, కంపెనీ ప్రతినిధి తోట సమ్మయ్య, తోపాటు సుమారు 200 మంది రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మాస కల్యాణోత్సవం



కోదాడ/అనంతగిరి, ఫిబ్రవరి 6 ( నినాదం న్యూస్): అనంతగిరి మండల కేంద్రం లోని పురాతన శ్రీ రఘునాధుని సన్నిధిలో గురువారం మాస కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. దిన దిన ప్రవర్ధమానంగా విరాజిల్లుతున్న శ్రీ రఘునాధుని ఆలయంలో కన్నులపండుగ గా నిర్వహించిన కళ్యానోత్సవమునకు ప్రత్యక్షముగా, పరోక్షముగా సహకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.కార్యక్రమంనకు దాతలుగా హైదరాబాద్ వాస్తవ్యులు,భద్రంరాజు వేంకటేశ్వర్ రావు - ప్రసన్న లక్ష్మీ వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో నిర్వాహకులు కొండపల్లి వాసు, కక్కిరేణి రామారావు, కక్కిరేణి ప్రభాకర్, వనం వెంకట అప్పారావు, తమ్మర హరి, గరిడేపల్లి ఉపేందర్, యాగ్నిక స్వామి రామకృష్ణ చార్యులు తదితర భక్తులు పాల్గొన్నారు

## రాహుల్ బీసీ పక్షపాతిగా నిలిచిపోతారు

### -కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు వీరయ్య గౌడ్



కోదాడ/అనంతగిరి, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్): కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బీసీల పక్షపాతిగా నిలిచిపోతారని కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు ఉయ్యాల వీరయ్య గౌడ్ అన్నారు.తెలంగాణ రాష్ట్రం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్తమ్ నేతృత్వంలో బీసీలకు న్యాయం జరిగిందని .. హర్షం వ్యక్తం చేస్తూ ఉత్తమ్ దంపతులకు అభినందనలు తెలిపారు.దేశంలోని 70 కోట్ల మంది ఓబీసీల ఆకాంక్ష అయిన సమగ్ర కులగణనను రాహుల్‌గాంధీ తన భుజానికెత్తుకున్నారని, ఇది హర్షించదగ్గ పరిణామమని ఆయన అన్నారు. బీజేపీ నేతలు, టీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ మేనిఫెస్టో ఎందుకూ పనికిరాదంటూ విమర్శించడం సమంజసం కాదన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను విమర్శించడమంటే బీసీలను అవమానించడమే అవుతుందని పేర్కొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత



సూర్యాపేట ప్రతినిధి ఫిబ్రవరి 6 ( నినాదం న్యూస్) : రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి వివాహ వార్షికోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు , పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోలి పద్మ, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, సునీత, మంజుల, ఉపేందర్, మధుసూదన్ రెడ్డి ,వెంకటేశ్వర్లు ,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద్ సత్యవతి రాథోడ్లను అభినందించిన హరీష్ రావు



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి6 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్, మాజి మంత్రి సత్యవతి రాథోడ్ లను బిఆర్ఎస్ పార్టీ విప్ లుగా నియమితులైన సందర్భంగా మాజీమంత్రి హరీష్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని సద్వినియోగం చేసుకుంటూ, చట్టసభలలో పార్టీ శ్రేయస్సు కోసం అంకితభావంతో పని చేస్తామని తెలిపారు. ప్రజాసేవకు ఈ పదవి మరింత మార్గదర్శకంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం హరీష్ రావు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్, మాజి మంత్రి సత్యవతి రాథోడ్ లను శాలువాతో సత్కరించి అభినందించారు. కేపీ వివేకానంద మాజీ మంత్రి సత్యవతి రాథోడ్లకు ఈ అవకాశం కల్పించిన కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా పార్టీ శ్రేయస్సు కోసం బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు.

## వెంకన్న కాలనీ పార్క్ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే కృషి



అల్వాల్, జనవరి 6( నినాదం న్యూస్) : మచ్చ బొల్లారం డివిజన్లోని వెంకన్న కాలనీప్రజలకు ఆహ్లాదాన్ని కల్పించే విధంగా మచ్చ బొల్లారం డివిజన్ వెంకన్న కాలనీలో పార్కుల అభివృద్ధికి కృషి చేసిన మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ కు కాలనీవాసులు ఎంత రుణపడి ఉంటామన్నారు. వెంకన్నకాలనీ పార్కుస్థలంగతంలో అన్యాక్రాంతమయ్యే పరిస్థితుల్లో కాలనీ వాసులు ఎంత పోరాటం చేసి పార్కు స్థలాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఆ స్థలాన్ని పట్టణ ప్రగతి నిధులతో పార్కును అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. పార్కు స్థలం అభివృద్ధికి పాటుపడిన మాజీ ఎమ్మెల్యే కార్పొరేటర్ కు వెంకన్న కాలనీ వాసులందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సందీప్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు ఎల్లారెడ్డి, జనరల్ సెక్రెటరీ శశిధర్ రెడ్డి, సంతోష్ రెడ్డి సభ్యులు ప్రభాకర్, రవీందర్, ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలకు కృషి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. అందుకు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు శుభకార్యాల వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను, తదితర కార్యక్రమాల ఆహ్వాన పత్రికలను ఆయన స్వీకరించారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి : ఏఐటీయూసీ




అల్వాల్, జనవరి6 (నినాదం న్యూస్) : ఆల్వాల్ మున్సిపల్ ఉద్యోగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రవిచంద్రన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం ఆధ్వర్యంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంట్రాక్టర్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు26 వేలు అందజేయాలి. మున్సిపల్ లో ఉన్నటువంటి ఖాళీలను పరిశుద్ధ కార్మికులు ఎస్ఎఫ్ఏలు ఎలక్ట్రికల్స్ కార్మికులను భర్తీ చేయాలి. కార్మికులకు రావలసిన ఇంక్రిమెంట్లు రిటైర్డ్ అయి చనిపోయిన కార్మికులకు పెన్షన్లు డి ఎ ఇంక్రిమెంట్లు కార్మికులకు పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. మున్సిపల్ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు హరినాథ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు మహేందర్, ఉపాధ్యక్షులు తిరుపతి, అల్వాల్ మున్సిపల్ సంఘం అధ్యక్షులు సయ్యద్ కౌసర్, కార్యదర్శి డి రాజు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మెకాని గూడా అయ్యప్ప కాలనీలో శాశ్వత ప్రాతిపదికన డ్రైనేజీ పనులు చేపట్టండి

- అధికారులతో కలిసి పాదయాత్రలో కార్పొరేటర్ రావుల శేషగిరి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్) : కుతుబుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ మెట్ కానిగూడ అయ్యప్ప కాలనీలో డ్రైనేజ్ సమస్యపై అధికారులతో కలిసి బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పాదయాత్ర నిర్వహించి డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అయ్యప్ప కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టి పరిష్కారము చూపాలని కార్పొరేటర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేంద్రనాథ్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ కులగణన చారిత్రాత్మకం


- మాటల్లో కాదు చేతల్లో చూపిన నాయకుడు రేవంత్ రెడ్డి
- తెలంగాణలో పెరగనున్న బీసీల రాజకీయ అవకాశాలు
- బీసీ లోకమంతా కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటాం
- సీఎంని కలిసి ధన్యవాదాలు తెలిపిన నీలం మధు ముదిరాజ్



జిన్నారం/పటాన్ చెరు ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్) : దేశంలో ఎక్కడ లేని విధంగా జనాభా ప్రాతిపదికన బీసీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా సీఎం రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసిన బీసీ కులగణన చారిత్రాత్మకమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ తెలిపారు. రిగురువారం హైదరాబాద్ జుబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో నీలం మధు సీఎంను కలిసి పుష్పగుచ్ఛం అందించి తెలంగాణలోని బీసీల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ... దశాబ్దాలుగా బీసీలలో రాజకీయ చైతన్యం ఉన్నా రాజకీయ ప్రాతినిధ్యం అవకాశం లేక చాలామంది బీసీలు నాయకులుగా ఎదగలేకపోయారని కానీ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక బృహత్ సంకల్పంతో కులగణన ని చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీ వర్గాలకు కులగణన పట్ల ఇచ్చిన హామీని తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. ప్రజలకు సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయం మాటల్లో కాదు చేతల్లో చూపిస్తున్న దమ్మున్న నాయకుడు రేవంత్ రెడ్డి అని కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయంతో రానున్న రోజుల్లో బీసీ బిడ్డలంతా రాజకీయంగా ఎదగడానికి అవకాశాలు లభిస్తాయని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచే దిశగా అసెంబ్లీలో నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక న్యాయం దిశగా అడుగులు వేస్తూ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రజా ప్రభుత్వానికి తెలంగాణ బీసీలమంతా రుణపడి ఉంటామన్నారు.

# ప్యారానగర్ పరిరక్షణే బీఆర్ఎస్ లక్ష్యం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి, చింతా ప్రభాకర్



జిన్నారం/పటాన్ చెరు ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్) : జిన్నారం మండల పరిధి ప్యారా నగర్ పరిసరాల్లో ఎట్టి పరిస్తితుల్లో డంపింగ్ యార్డ్ ను అడ్డుకొని తీరుతామని బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి, చింత ప్రభాకర్ లు హెచ్చరించారు. ప్యారా నగర్ పరిసరాల్లో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డ్ ను స్థానికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ నిర్ణయం మేరకు గురువారం సంగారెడ్డి రెవెన్యూ అభివృద్ధి అధికారి సుజాత రాణి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పటాన్ని చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండలం ప్యారానగర్ సర్వే నెంబర్ 40 %ఎ% 41 లో నూతనంగా నిర్మిస్తున్న జిహెచ్ఎంసి డంపింగ్ యార్డు నిర్మాణ పనులు వెంటనే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. బి.ఆర్.ఎస్ పార్టీ తరుపున ప్యారా నగర్ నుండి డంపింగ్ యార్డ్ తరలించే వరకు ఉద్యమం ఆపేది లేదని వారు తేల్చి చెప్పారు. ఇక్కడి స్థానిక ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా వేయ తలసిన డంపింగ్ యార్డ్ ను వెంటనే తరలించాలని వారు విజ్ఞప్తి చేశారు. బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి, పటన్చేరు బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు. అనంతరం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ప్యారానగర్ పరిసర ప్రాంతం సర్వే నెంబర్ 40%ఎ%41 లో 750 ఎకరాల భూమి లోని 150 ఎకరాల మిగుల భూమిలో జిహెచ్ఎంసి డంపింగ్ యార్డు కు కేటాయించడం జరిగిందని అన్నారు. కానీ అక్కడ రైతులు ఆ భూముల్లో పంట సాగు చేస్తున్నామని, వారి భూమి సర్వే చేసి సరిహద్దులు చూపాలని కోర్టు కు వెళ్ళి రిట్ పిటిషన్ నెంబర్ 35187/2024 ధాకలు చేయడం జరిగిందని అన్నారు. స్టే ఆర్డర్ ఉన్నాకా డంపింగ్ యార్డు పనులు ప్రారంభించడం కోర్టు ధిక్కారం అవుతుంది. కనుక పనులు వెంటనే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. హైదరాబాదులో సేకరించిన చెత్త మొత్తం ప్యారానగర్ కు తరలించి పచ్చని పొలాల మధ్య డంపింగ్ యార్డు పనులు ప్రారంభించడం బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని వారున్నారు. ప్రజా అభిప్రాయనికి వ్యతిరేకంగా, కోర్టు స్టే ఆర్డర్ ఉన్ననందు డంపింగ్ యార్డు నిర్మాణ పనులు వెంటేనే నిలిపివేయాలసిందిగా బిఆర్ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేశారు. శుక్రవారం నుండి బీఆర్ఎస్ పార్టీ తరుపున భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి డంపింగ్ యార్డు నిర్మాణ పనులు ఆపే వరకు పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పటన్చేరు నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు తొంట అంజయ్య, బాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదల పాలిట వరం

- సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన కట్కమ్ శ్రీనివాస్ కు 60,000/-, కేతావత్ మంగమ్మ కు 22,500/-,ఎండి బషీర్ కు 60,000/-ల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదల పాలిట ఒక వరములా పనిచేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల సంక్షేమం కోసం ప్రజాపాలన ముందుకు వెళ్తుందన్నారు. అనంతరం రోజువారి కార్యచరణలో భాగంగా తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలను కలిశారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలపై సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గం ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏ జేమ్స్, అమర్ బాబు, ధరణి, మధు యాదవ్, భరత్, మోతే శీను, సంజీవ్, టైగర్ రాములు, నియోజకవర్గం ప్రజలు, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట

- ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం
- టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్



మహేశ్వరం, ఫిబ్రవరి6 (నినాదం న్యూస్) : కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి పాత ఉమ్మడి గ్రామపంచాయతి 9 తండాలా పరిధి లోని మైసిగండి ఎంపీటీసీ పరిధి క్రికెట్ టోర్నమెంట్ మైసిగండి గడ్డమీది తండా దగ్గర గడ్డమీది తండా మాజీ సర్పంచ్ ఇస్లావత్ పాండు నాయక్, కానుగబాయ్ తండా నేనావత్ రాజు నాయక్ గార్ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్య అతిథిగా టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ గారు విచ్చేసి డీసీసీ ప్రధాన కార్యదర్శి నేనావత్ భీక్య నాయక్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్య నాయక్, రాష్ట్ర గిరిజన నాయకుడు లక్పతి నాయక్ గార్ల తో కలిసి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు ఈ సందర్బంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... గెలుపు ఓటములను క్రీడాకారులు సమానంగా తీసుకొని స్నేహపూర్వక పోటీ తో మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్ళాలన్నారు. క్రీడల్లో కల్లా క్రికెట్ ఆట చాలా ప్రాముఖ్యత ఉంటుందని, ఈ క్రీడల తో శరీరక వ్యాయామం, మానసిక ప్రశాంతత, లభిస్తుంది అని విద్యార్థుల కు ప్రభుత్వ పరంగా స్పోర్ట్స్ కోటాలో, విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్ ఉంటుందన్నారు ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని శ్రీనివాస్ గౌడ్ అన్నారు . రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . ప్రతిభ గల క్రీడాకారులను గ్రామస్థాయి నుండీ జాతీయ స్థాయి వరకు ప్రోత్సహించడం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సహకారం అందిస్తుందని అన్నారు. దానికి ఉదాహరణ మహిళా ప్రపంచ కప్ లో రాణించిన తెలంగాణ బిడ్డ గొంగడి త్రిష కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి రూపాయలు నిజరానా ఇవ్వడం నిదర్శనం అన్నారు అయన అన్నారు ప్రపంచ స్థాయి క్రీడాకారులను తెలంగాణ లో ఎక్కువ మొత్తం యువ క్రీడాకారులుగా తీర్చి దిద్దడానికి ఫోర్త్ సిటీ లో ప్రపంచం లో కెల్లా అత్యంత అదునాతన స్పోర్ట్స్ సిటీ ఇండోర్, ఔడోర్ స్టేడియాలు నిర్మించడానికి రేవంత్ రెడ్డి గారు సన్నాహాలు చేస్తున్నారన్నారు రాబోయే రోజుల్లో హైదరాబాద్ దిక్షిణ భాగం అభివృద్ధి చేసి అందరికి న్యాయం చేయడమే రేవంత్ రెడ్డి గారి లక్ష్యంగా ముందుకెళ్తున్నారని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో చందోజీ,జవహర్ లాల్ నాయక్, హీరాసింగ్ నాయక్ ,రాజు నాయక్,తుల్సి రాం నాయక్, బంచి నాయక్,రమణ నాయక్, పంత్య నాయక్, రవి నాయక్, బాల్ రాం నాయక్, యాదగిరి నాయక్,సురేష్, మల్లేష్ నాయక్, రాంజీ, సుధీర్, రవి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## వారాంతపు సంతల వద్ద జీహెచ్ఎంసీ ప్రత్యేక వాహనాలు

- స్వచ్ఛతే లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు
- డిప్యూటీ కమిషనర్ జగన్




మేడ్చల్ ఫిబ్రవరి6 (నినాదం న్యూస్): కాప్రా జీహెచ్ఎంసీ పరిధి వారాంతపు కూరగాయల మార్కెట్ వద్ద వ్యాపారుస్తుల సౌకర్యార్థం పట్టణ పారిశుద్ధ్య చర్యలలో భాగంగా మున్సిపల్ వాహనాలను ఏర్పాటు చేశారు. మార్కెట్ వ్యాపారస్తులకు అవగాహన కల్పించి వ్యాపార నిర్వహణలో భాగంగా వెలువడే చెత్తాచెదారం మిగిలిన కూరగాయల లాంటి వ్యర్థాలను స్వచ్ఛందంగా వ్యాపారస్తులే వచ్చి వారి వ్యర్థాలను మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరుతూ అవగాహన కల్పిస్తున్నారు. అందులో బాగంగా గురువారం మహేష్ నగర్ రాధిక రోడ్డు ప్రాంతంలో జరిగే వారాంతపు సంత యొక్క కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. కాప్రా సర్కిల్ పరిధిలో 26 వారాంతపు మార్కెట్ లు ఉన్నాయని వీటిలో హై టెన్షన్ రోడ్డు కాప్రా, హౌసింగ్ బోర్డ్ ప్రధాన రహదారి, మల్లాపూర్ శివ హోటల్ వద్ద జరిగే మార్కెట్లు దాదాపు 300 మంది వ్యాపారులతో జరిగే అతి పెద్ద సంతలుగా ఉన్నాయి. ప్రతి మార్కెట్లో ఈ యొక్క వాహనాల ఏర్పాటు ద్వారా చెత్తాచెదారాన్ని రోడ్డుపైన పడవ వేయకుండా ఈ వాహనాలు ఏర్పాటు చేస్తున్నారు. మరునాడు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఈ ఏర్పాట్లు చేసినట్టు డిప్యూటీ కమిషనర్ జగన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అండ్ శానిటేషన్ విభాగం కు సంబంధించిన సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ జవాన్లు కృష్ణ రాజన్ రామకృష్ణ, ఎస్ఎఫ్ ఏ శిరీష కే లక్ష్మి అరవింద్ ఇంచార్జ్ ఎస్ఎఫ్ఏ అంజలి మిరియాల సాయిలు గౌస్ పరమేష్ పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.

## సెల్లార్లు తవ్వి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న బిల్డరు



శేరిలింగంపల్లి జోన్ ప్రతినిధి ఫిబ్రవరి6 (నినాదం) : చందానగర్ డివిజన్ పరిధిలోని సెల్లార్ల తవ్వి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. సురక్ష హిల్స్ గేట్ నెంబర్ 1 పక్కకు దాదాపు ఒక సంవత్సరం నుంచి సెల్లార్ తవ్వికం నత్తనడకన సాగుతున్నాయి. పక్కనే ఉన్న 30 ఫీట్ల రోడ్డు దాదాపు 15 ఫీట్ల వరకు సెల్లార్లోకి పడిపోయింది పడిపోయిన స్థలంలో డ్రైనేజీ పైపు కూడా ఉంది. నిత్యం వేలాదిమంది తిరిగే ఈ రోడ్డులో స్కూల్ బస్సులు చిన్న స్కూలుకు నడిచే రోడ్డు కావడంతో తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. ఎక్కడైతే సెల్లార్లోకి రోడ్డు పడిపోయిందో అక్కడ కనీసం నిబంధనలు పాటించకుండా ఎలాంటి భద్రతా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని బిఆర్ఎస్ నాయకులు మిద్దెల మల్లారెడ్డి తెలిపారు. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా జోనల్ కమిషనర్ తమ కుర్చీని విడిచి ప్రజలలో తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న సెల్లార్ లను ఆయన డిమాండ్ చేశారు. తరచూ నగరంలో ఇలాంటి ఘటన జరుగుతున్న అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. పక్కనే ఉన్న ఐదు అంతస్థల బిల్డింగ్ ప్రహరీ గోడ అయినా అధికారులు నిద్రపోతున్నారని ఆయన వాపోయారు. కావున సాధ్యమైనంతవరకు డివిజన్ లోని సెల్లార్ల మీద ప్రత్యేక దృష్టి పెట్టి అక్రమ సెల్లార్లను పూడ్చి ప్రజలను ప్రమాదాల నుంచి కాపాడాలని చేయాలని ఆయన అధికారులు వేడుకొన్నావు.

## తప్పుడు కుల గణన రిపోర్టును నిరసిస్తూ దీక్ష

- బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన



అల్వాల్, జనవరి 6 (నినాదం న్యూస్) : బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశంగురువారం ,ఉదయం 11 గంటలకు బీసీ భవన్ ఓల్డ్ సఫిల్గుడా రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు కామల్ల ఐలన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కామల్ల ఐలన్న మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల గణన సర్వే తప్పుల తడక గాఉందని బిసి వర్గాలను తక్కువ చేసి చూపారని ఆరోపించారు. బీసీలు అధిక జనాభా కలిగి ఉండి సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలన్నీటిలో వివక్షకు నిర్లక్ష్యానికి గురైన బీసీలందరూ సంఘటితమై రాజ్యాధికారంలో న్యాయమైన వాటా సాధించేందుకు పాలకులపై సమర శంఖం పూరించాలని సమావేశం తీర్మానం చేశారు. ఈ నెల 8 శనివారం ఉదయం 10 గంటలకు ఆనంద్ బాగ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద జరుగు నిరసన దీక్షకు బీసీ వర్గాల ప్రజలు బహుజన బాంధవు లు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జీనుకుంట్ల రమేష్ గౌడ్, కార్యదర్శిలు చేకూరి రామ్మోహన్, కాసర్ల నాగరాజు, ఉడుత నవీన్, జోగు శ్రీనివాస్, డి దశరథ్, సిహెచ్ వెంకటయ్య, బి లక్ష్మీనారాయణ, ఈ గోపాల్ ,నరసింహ చారి, కృష్ణ గౌడ్ల పాల్గొన్నారు.

## బొంరాస్ పేట్ చెరువులో మృతదేహం లభ్యం

కొడంగల్, ఫిబ్రవరి6 (నినాదం న్యూస్) : ఈనెల 4వ తేదీన బొంరాస్ పేట్ చెరువులో స్నానం చేయుటకు దిగిన యువకుడు చెరువులోనే మునిగిపోయి గురువారం రోజు ఉదయం శవమై కనిపించాడు. దుద్యాల మండలం లోని కుదురుమళ్ళ గ్రామానికి చెందిన గంగన్ పల్లి రాజు (24) మృతదేహాన్ని గమనించిన పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, మృతదేహాన్ని బయటకు తీసి పోస్ట్ మార్టం నిమిత్తం కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించినట్లు ఎస్సై రవూఫ్ తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# దేశంలోని అన్ని వర్గాలకు మేలు చేసే బడ్జెట్



కరీంనగర్, ఫిబ్రవరి 5(నినాదం న్యూస్ ):కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా శాఖ అధ్యక్షులు ఎండి . సమీపర్వెజ్ ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్ తెలంగాణ చౌక్ లో ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు నిర్మల సీతారామన్, బండి సంజయ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరైన మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ మాట్లాడుతూకేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా ఉందని, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయన్నారు. రూ. 12లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు గొప్ప శుభవార్త లాంటిదని, ముఖ్యంగా వేతన జీవులకు గొప్ప వరం లాంటిదన్నారు. అలాగే క్యాన్సర్ వంటి ఇతర తీవ్రమైన వ్యాధులకు సంబంధించిన 36 రకాల మందులను ప్రాథమిక కస్టం డ్యూటీనుంచి మినహాయించడంతోపాటు ఆరు లైఫ్ సేవింగ్ మెడిసిన్స్ పై కస్టం డ్యూటీ ని ఐదు శాతానికి తగ్గించడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడం అందుకు అవసరమైన మందులు చౌకగా ఉంటాయని మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటన చేయడం సంతోషకరమైన విషయమన్నారు. మొత్తం మీద మందుల జాబితాలో 36 రకాల ప్రాణాలు రక్షించే మందులు ఉండడం హెల్త్ సెక్టార్ ప్రజలకు ఊరటనీచ్చే విషయమన్నారు. బడ్జెట్లో రైతుల శ్రేయస్సు అభివృద్ధి కోసం ప్రయోజనం కలిగే కేటాయింపులు జరిగాయన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి మూడు లక్షల నుండి 5 లక్షల వరకు పెంపు, పప్పు ధాన్యాల ఉత్పత్తికి సమృద్ధి పథకం, పండ్లు కూరగాయల ఉత్పత్తికి కొత్త పథకం ప్రారంభం చేయడం , పీఎం దన్ ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించడం లాంటివి రైతాంగానికి ఎంతో తోడ్పాటు లభించేలా ఉన్నాయన్నారు. మొత్తం మీద బడ్జెట్ కేటాయింపులు అన్ని వర్గాలను పేద మధ్యతరగతి ప్రజలను సంతృప్తిపరిచే విధంగా ఉన్నాయని, అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించే, ముఖ్యంగా మైనారిటీ సంక్షేమం అభివృద్ధి కోసం 3350 కోట్లు కేటాయించడం సంతోషకరమని, చారిత్రకమైన బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ , ప్రధాని మోదీకి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బలబీర్ సింగ్, పార్లమెంట్ ఇంచార్జ్ మహమ్మద్ బషీరుద్దీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ తాజుద్దీన్, మొహమ్మద్ సిద్దిక్, జిల్లా ప్రధాన కార్యదర్శులు సయ్యద్ సైజాద్, మొహమ్మద్ సమీ, సాబీర్,ఫసి, సైద్, బిజెపి రూరల్ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అఫ్రోజ్, రవీందర్ పాల్ సింగ్, రాజ్ పాల్ సింగ్, ఇందర్ జిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కెజీబీవీ పదవ తరగతి విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్



జమ్మికుంట, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్):ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని గురువారం హుజరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ అనిత దేవి గారు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న జ్ఞానాన్ని వెలికి తీయుటకు టాలెంట్ టెస్టులు ఉపయోగపడతాయని , అనంతరం మంచి ప్రతిభ కనబరిచిన మొదటి నలుగురు విద్యార్థులకు బహుమతులను స్పెషల్ ఆఫీసర్ అనిత దేవి గారి చేతుల మీదుగా ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ (రిటైర్డ్ టీచర్) బహుమతులు అందజేశారు. బహుమతులు వి కీర్తన, ఈ శ్వేత బిందు, బీ హనీ, ఎం అలేఖ్య లకు శంకర్ నారాయణ డిక్షనరీలు మరియు మెమొంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయినీలు అందరూ పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో
## నరేందర్ రెడ్డిని గెలిపించండి



కరీంనగర్, ఫిబ్రవరి 6(నినాదం న్యూస్ ): కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరాభవన్ లో జరిగిన మహిళ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సుగుణ రెడ్డి మాట్లాడుతూ, మహిళా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.మహిళా మెంబర్ షిప్ ఆధారంగానే మండల టౌన్ అధ్యక్షులుగా నియమించడం జరుగుతుందని తెలిపారు అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రచారం చేయాలని పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఊటుకూరి నరేందర్ రెడ్డి ని బారి మెజార్టీ తో గెలుపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ముఖ్య మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



మహాముత్తారం, ఫిబ్రవరి 06(నినాదంన్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లామహాముత్తారం మండలంలో పర్యటించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. మహాముత్తారం మండలం మినాజీపేట గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న తోలెం లచ్చయ్య, మీసాల బానయ్య, పింగళి శ్రీనివాస్ రెడ్డి లను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మినాజీపేట గ్రామంలో మొరపల్లి మహేందర్ రెడ్డి ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే మినాజీపేట గ్రామంలో దాగం సురేష్ కు పాప జన్మించగా శుభాకాంక్షలు తెలుపుతూ తల్లి బిడ్డల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలను
## పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.సత్య శారద



నర్సంపేట, ఫిబ్రవరి 6: నర్సంపేట లోని ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలలను గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద సందర్శించి ఆసుపత్రి ఆవరణ తో పాటు కళాశాల లెక్చరర్ హాల్, హాస్టల్ యందు పర్యటించి వైద్య విద్యార్థులలో మాట్లాడి వారికి అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది సంబంద అంశాలు తన దృష్టికి రావడం జరిగిందని శానిటేషన్ గురించి నర్సంపేట మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.హాస్పిటల్ యందు ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేసి పేషెంట్ సేవలు అందించేందుకు చర్యకు చేపడతామని అన్నారు. అధికారులు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు.అంతకు ముందు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో గల డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ నిర్వహిస్తున్న రిజిస్టర్ ను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సదుపాయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిని వైద్య కళాశాల నియంత్రణ లోకి తెస్తూ తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టి వి వి పి)ఇటీవల ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఇందుకు సంబంధించిన విషయాల తో పాటు వైద్య కళాశాల లో పూర్తి స్థాయి లో చేయాల్సిన ఏర్పాట్ల పై త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.మోహన్ దాస్ ప్రో.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివోఏలకు బ్యాంక్ ఖాతాల్లో వేతనాలు వేయాలి
### -జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు



నర్సంపేట, ఫిబ్రవరి 6(నినాదం ): ఇందిరా కాంతి పథకంలో పనిచేస్తున్న ఐకెపి వివో ఏలకు వచ్చే గౌరవ వేతనం నేరుగా వివో బ్యాంక్ ఖాతాల్లో వేయాలని బీఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు.గురువారం నల్లబెల్లి మండల కేంద్రంలో యూనియన్ మండల అధ్యక్షుడు రవి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, యూనియన్ జిల్లా అధ్యక్షుడు పోల దాసరి రమేష్ మాట్లాడుతూ గ్రామ సమైక్యలో ప్రతి మూడు నెలలకు ఒకసారి రెన్యువల్ చేసే విధానాన్ని రద్దు చేయాలని వివో ఏ లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అనేకమంది వివోఏలు పని ఒత్తిడితో అనారోగ్యాలకు గురవుతూ మృతి చెందుతున్నారన్నారు. ఆరోగ్య బీమా ఇన్సూరెన్స్ లాంటి సౌకర్యం కల్పించాలని, 60 సంవత్సరాలు నిండిన వివో లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గౌరవ వేతనం కాకుండా నెలకు 26 వేతనం ఇవ్వాలన్నారు.2025-26 మార్చి బడ్జెట్లో ఆ విధంగా నిధులు కేటాయింపు చేయాలని ఉన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కరుణ జిల్లా కోశాధికారి ఏకాంబరం,మండల గౌరవ సలహాదారులు ప్రసాద్, మండల కార్యదర్శి మమత కోశాధికారి మహిపాల్, మండల నాయకులు మంజుల, అనసూయ,అంజలి, ఉమా, సంపత్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నకొండూరు శివారులో కన్పించిన అడవిదున్న



చౌటుప్పల్, ఫిబ్రవరి 6 (నినాదంన్యూస్): చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామ శివారులో అడవి దున్న కనపడడంతో గ్రామ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. గత కొద్దిరోజులే క్రితం ఆత్మకూర్ (ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో అడవి దున్న కనబడడం జరిగింది. అడవి దున్నని పట్టుకోవడానికి 25 మంది ఫారెస్ట్ ఆఫీసర్ ఒక డ్రోన్ సాయంతో ప్రయత్నించిన అడవి దున్న దొరకలేదు. ఈ అడవి దున్ననే చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామ శివారులోకి వచ్చిందని ఫారెస్ట్ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అడవి దున్నని పట్టుకోవడానికి ప్రయత్నాలు ఫారెస్ట్ అధికారులు చేస్తున్నారు.

## కాంగ్రెస్‌తోనే పట్టభద్రుల సమస్యలు పరిష్కారం

- ప్రశ్నించే గొంతుకలు కాదు పరిష్కరించే నాయకులు కావాలి
- ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



కరీంనగర్, ఫిబ్రవరి 6(నినాదం న్యూస్): కాంగ్రెస్ పార్టీతోనే ఉద్యోగ నిరుద్యోగ పట్టబద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయని కరీంనగర్ అదిలాబాద్, నిజామాబాద్,మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి వూటుకూరి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కళాశాల మైదానం , బతుకమ్మ ఘాట్, కార్గిల్ లేక్, ఇంద్ర పార్క్, రాజీవ్ నగర్ స్టేడియంవాకర్స్ తో ముఖాముఖి సమావేశం నిర్వహించి రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టబద్రుల ఎమ్మెల్యే ప్రచారంలో భాగంగా తాను ఉమ్మడి నాలుగు జిల్లాలలో పర్యటించడం జరిగిందని.. చాలా సమస్యలు తన దృష్టికి వచ్చాయని తన పర్యటనలో వచ్చిన సమస్యలు ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వాటన్నిటి పరిష్కరిస్తానని పేర్కొన్నారు.పట్టభద్రులకు ప్రశ్నించే గొంతులు అవసరం లేదని సమస్యలు పరిష్కరించే సత్తా ఉన్న నాయకులు కావాలని వెల్లడించారు.విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తనకు రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని... ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను యువత ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన యేడాది కాలంలోనే నిరుద్యోగ యువతకు 55 వేల ఉద్యోగాలు ఇచ్చి వారికి భరోసా కల్పించారని.. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు తాను కృషి చేస్తానని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో డిగ్రీ యాజమాన్య కళాశాల ప్రతినిధి ఊటుకూరు రవీందర్ రెడ్డి , రాజన్న సిరిసిల్ల జిల్లా వీఎన్నార్ టీం ఇంచార్జ్ మాసం రత్నాకర్ పటేల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నర్సయ్య, సంగీతం శ్రీనివాస్, గోలి వెంకటరమణ, వెల్పుల తిరుపతిరెడ్డి, వివిఎన్ఆర్ టీం సభ్యులు సభ్యులు ఆనందం, కనపర్తి జగదీశ్వర్, తోపుల శ్రీనివాస్, సుద్దాల శ్రీనివాస్, రాజు, మల్లేశం, మడుపు ప్రవీణ్ రెడ్డి, యేసు రత్నం, గోనె ఎల్లప్ప, కల్లూరు చందన తదితర నాయకులు పాల్గొన్నారు.

## పారమిత పాఠశాలను సందర్శించిన ఎన్‌సిసి కమాండింగ్ అధికారి



కరీంనగర్, ఫిబ్రవరి 6(నినాదం న్యూస్ ): స్థానిక పారమిత పాఠశాలలోని ఎన్. సి. సి విభాగాన్ని 9 తెలంగాణ బెటాలియన్ ఎన్ సి సి కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ రాకేశ్వర్ జస్వాల్ సుబేధర్ మేజర్ సాగర్ సింగ్ సందర్శించారని పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. పారమిత పాఠశాలలో 3 సంవత్సరాల పాటు వివిధ దశలుగా అభివృద్ధి చెందిన క్రమాన్ని, ఎన్ సీసీ కార్యక్రమాలను నిర్వహించే విధానాన్ని పరిశీలించారు. ఈ క్రమంలో కమ్యూనిటీ ఔట్రీచ్ కార్యక్రమాలను చేపట్టే విధానాన్ని ఆయన ప్రశంసించారు.ఈ సందర్భంగా పారమిత పాఠశాలను సందర్శించి, సలహాలు సూచనలు ఇచ్చిన లెఫ్టినెంట్ కల్నల్ రాకేష్ జస్వాల్‌ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ నేపధ్యంలో పారమిత పాఠశాల ఎన్. సి. సి విభాగ అభివృద్ధికి సలహాలు సూచనలు ఇచ్చిన లెఫ్టినెంట్ కల్నల్ రాకేష్ జస్వాల్, సుబేదార్ మేజర్ సాగర్ సింగ్ లను పారమిత పాఠశాలల అధినేత డా: ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ ప్రశాంత్, సమన్వయకర్తలు, ఎన్.సి.సి. కేర్ టేకర్ బి. ప్రశాంత్, ఎక్సర్వీస్ మెన్ రమేశ్ లు పాల్గొన్నారు.

## రెడ్డి సమాజంపై తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు సరికావు



కరీంనగర్, ఫిబ్రవరి 6(నినాదం న్యూస్ ): రెడ్డి సమాజంపై తీన్మార్ మల్లన్న చేసిన వాక్యాలను ప్రజా మిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ తీవ్రంగ ఖండించారు. గురువారం ఆయన ప్రజామిత్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దుర్భాషలాడటం, వాళ్లు తెలంగాణ వాళ్లే కాదు అనడం సరికాదని, వందల ఏళ్ల చరిత్రను తప్పుదోవ పట్టించడం అవుతుందన్నారు. ఉత్తర తెలంగాణలో రెడ్డిలు ఇక్కడ అన్ని గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలతో కలిసిమెలిసి ఉంటారని తెలిపారు. బీసీలకు రాజ్యాధికారం అని మల్లన్న కోరుకోవడం తప్పు లేదన్నారు.రాజకీయ రంగంలో కష్టపడి పని చేసిన బీసీలు ఉదాహరణకు ఈటెల రాజేందర్, పొన్నం ప్రభాకర్ ,గంగుల కమలాకర్, బండి సంజయ్ ,ఆది శ్రీనివాస్ వీళ్ళందరూ చిన్న వయసులో ఎమ్మెల్యేలు ,ఎంపీలు అయిన వారేనని తెలిపారు. రాజకీయ రంగంలో ఉండి పని చేస్తేనే ఎమ్మెల్యేలు, ఎంపీలు అవుతారు కానీ రాజకీయ రంగంలోనే ఉండకుండా ఎమ్మెల్యే, ఎంపీ లు కావాలని ఊహించుకోవడం అది అవగాహన రాహిత్యం అవుతుందన్నారు. చేతిలో రూపాయిలేని తీన్మార్ మల్లన్న కు ఇవాళ ఎట్లా వందల కోట్లకు ఎదిగారనే అభియోగాలు ఆయనపై ఉన్నాయన్నారు. ఇతని పద్ధతి వల్ల బిసి సమాజానికి ఎక్కువగా నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. ఈయన వ్యవహార శైలి ఇంకో విధంగా ఎదుగుతున్న బీసీ నాయకత్వానికి అడ్డుకట్టలాగా ఉందన్నారు. ఇట్లాంటి నాయకుని పట్ల బీసీ సమాజం జాగ్రత్త వహించాలని విజ్ఞప్తి చేశారు.

### బేడ బుడగ జంగం కులస్తులకు
## ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యత కల్పించాలి



జమ్మికుంట, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలలో బేడ బుడగ జంగం కులస్తులకు ప్రాధాన్యత కల్పించాలని బుడగ జంగ%శీ% కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సినీ పార్టీ వేణు అన్నారు. జమ్మికుంటలే ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో సుప్రీంకోర్టు వర్గీకరణ విషయంలో సానుకూలంగా తీర్పు ఇచ్చినందుకు ఏడుగురితో కూడిన ధర్మస్థానానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు.2024 సంవత్సరంలో కుల గణన చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 5 తారీకున అసెంబ్లీలో ఆమోదం తెలిపినందుకు, ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ షమీం అక్తర్ కి వారి బృందానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టి మూడు విభాలుగా %ూ,దీ,జ% చేసినారు,ఏ కేటగిరిలో 15 సంచార జాతులను చేర్చి 1 శాతం రిజర్వేషన్ కల్పించారు. 50 శాతం ఆనందంతో 50% బాధతో సంచార జాతులు ఉండడం జరిగిందన్నారు. ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం 2011 జనాభా ధమాస ప్రకారం చేసినందుకు బాధా కలుగుతుందని ఆనందం ఎందుకంటే 17 లక్షల పైగా ఉన్న సంచార జాతులకు1 శాతం కేటాయించినందుకు ఆనందం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. బిసి సమాజ సామాజిక వర్గానికి సంబంధించి కుల గణన ఆధారంగా వారికి రిజర్వేషన్ కేటాయించారు. అదేవిధంగా ఎస్సీ వర్గానికి కూడా కుల గణన ఆధారంగా రిజర్వేషన్ కేటాయించినట్లయితే , Aలో ఉన్న 15 కులాలకు, 3 పర్సంటేజీ వచ్చేదాన్ని మేము నమ్ముతున్నాము. ఎందుకంటే 2011 నుండి. 2024 మధ్యలో 13 సంవత్సరాలు తేడా ఉంది గనుక.3. పర్సంటేజ్ వస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం కుల గణన ఆధారంగా ఎస్సీ రిజర్వేషన్ మరో మారు ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎలక్షన్ ముందు కాంగ్రెస్ పార్టీ ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత 37 కార్పొరేషన్ లో ఏర్పాటు చేసి వాటికి చైర్మన్ కూడా నియమించారు. వెనుకబడ్డ ఉపకులాలైన వారికి వెంటనే కార్పొరేషన్ ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతున్నాము. అదేవిధంగా స్వాతంత్రం వచ్చి 76, సంవత్సరాలు గడుస్తున్నా మా బేడ బుడగ జంగాలు ఇప్పటికి 80 శాతం పూరి గుడిసెలో నివసిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్లల్లో మా బేడ బుడగ జంగాలకు 20 శాతం. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో మరో 20 శాతం కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ప్రతి కులానికి కమిటీ హాలు ఉన్నట్లే తెలంగాణ రాష్ట్ర నాలుమూలల నుండి వివిధ పనుల విషయంలో మా బేడ బుడగ జంగాలు హైదరాబాద్ వచ్చి రైల్వే స్టేషన్లలో బస్ స్టేషన్ లో ఫ్లాట్ ఫామ్ లో పైన వివిధ రకాలుగా నానా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే హైదరాబాదులో వేయి గజాల స్థలం ఇచ్చి ,కమిటీ హాలు నిర్మించి ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు.2011 జనాభా సర్వే చేస్తున్నప్పుడు సంచార జాతులకు సంబంధించిన వారు జనాభా సర్వేలో పాల్గొనలేదని ఆ కారణంగా జనాభా లెక్కలు తక్కువగా వచ్చాయని అదేవిధంగా పంబాల , మన్నే , కులాల వారిని ఏ కేటగిరీలో కేటాయిస్తూ ప్రభుత్వం చూపెడుతుందని పంబాల , మన్నే కులాలవారు, విద్య వైద్యం ఉద్యోగం, ఉపాధి , ఆర్థికగా అనేక రంగాల్లో ముందున్నారని వారిని ఏ కేటగిరి నుండి తొలగించి వెనుకబడ్డ కులాలైన దాసరి, హెూలీయ దాసరి, కులాలను ఏ కేటగిరిలో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు.

## బ్రహ్మోత్సవాలకు ఐదు లక్షల
## విరాళం ఇచ్చిన సుడా చైర్మన్



కరీంనగర్, ఫిబ్రవరి 6(నినాదం న్యూస్ ): కరీంనగర్ మార్కెట్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో గురువారం రోజున కల్పవృక్ష వాహన సేవలో పాల్గొన్న సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల సందర్భంగా అయిదు లక్షల రూపాయలు వ్యవస్థాపక వంశీయ ధర్మకర్తలు అయిన చకిలం శ్రీనివాస్,చకిలం గంగాధర్ కు అందజేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

### గీతా మందిర్‌లో వైభవంగా
## శ్రీ సుదర్శన నరసింహ హవనం



జమ్మికుంట, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్): జమ్మికుంట పట్టణంలోని శ్రీ భగవద్గీత జ్ఞాన మందిరంలో గురువారం శ్రీ సుదర్శన నరసింహ హవనం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.జమ్మికుంట శ్రీ భగవద్గీత జ్ఞాన మందిరం సేవా సంఘం 36వ వార్షికోత్సవం పురస్కరించుకొని గురువారం శ్రీ సుదర్శన నరసింహ హవనం కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య భక్తుల అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సుదర్శన నరసింహవన కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు మరిగంటి సంతోషాచారి వేద పండితులు నిఖిల్ ఆచారి, రఘునందన్ ఆచారి, వెంకటాచార్యులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా హావన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

### జాతీయ నులిపురుగుల నిర్మూలన
### దినోత్సవం పై అవగాహన



జమ్మికుంట, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్): జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమము పై ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులకి ప్రభుత్వ,ప్రైవేటు జూనియర్ కళాశాలల అధ్యాపకులకి గ్రామీన, పట్టణ ఐ సి డి యస్ అంగన్వాడీ టీచర్స్ కి ఆరోగ్య అవగహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుజురాబాద్ డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ చందు, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ హేమలత ఎంపీఓ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ చందు మాట్లాడుతూ నులి పురుగుల వలన కలిగే ఇబ్బందులు గురించి నులి పురుగుల వలన పిల్లల్లో పోషకాహార లోపం రక్తహీనత, తరచూ కడుపు నొప్పితో బాధ పడడం జరుగుతుందని వాటికి సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిల్వ చేసిన ఆహార పదార్థాలు తినకూడదని బయట చేసే తినుబండారాలు కలుషిత ఆహార పదార్థాలు తినకూడదని సరైన పద్ధతిలో హ్యాండ్ వాష్ టెక్నిక్ చేయాలని అని వివరించారు.1 నుండి 19 సంవత్సర పిల్లలందరికి ఆల్బెన్ డా జోల్ మాత్రలు ఫిబ్రవరి 10 సోమవారం రోజున తప్పకుండా పిల్లలందరి వేయి%శీ%చాలని సూచించారు. 1నుండి 2సంవత్సరాల పిల్లలకి సగం మాత్ర 3నుండి 19 సంవత్సరాల పిల్లలకి పూర్తి 400 యం జి మాత్ర వేయాలని అన్నారు. తప్పిపోయిన పిల్లలకి ఈ నెల 17న మల్లి వేయడం జరుగుతుందని తెలిపారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చందు, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ హేమలత, డాక్టర్లు రాజేష్, చందన, డిస్ట్రిక్ హెల్త్ ఎడ్యుకేటర్ వనజాల ప్రతాప్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్లు అరుణ, రత్నకుమారి, కుసుమకుమారి అన్ని పాఠశాలల ,కళాశాలల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన పచ్చునూరి సురేందర్

కరీంనగర్, ఫిబ్రవరి 6(నినాదం న్యూస్ ): పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు తరపున మొదటి నామినేషన్ సెట్ దాఖలు చేసిన కరీంనగర్ జిల్లా ట్రస్మా ఉపాధ్యక్షులు పచ్చునూరి సురేందర్, ఎర్రం రాజిరెడ్డి, ముకుంద రెడ్డి, విజయ్, కేతన్ రావులు దాఖలు చేశారు. వారు మాట్లాడుతూ, పది నాడు భారీ ర్యాలీతో యాదగిరి శేఖర్ రావు నామినేషన్ దాఖలు చేస్తారన్నారు.

# బరువు తగ్గాలంటే తినాలి.. ఏం తినకూడదు

బరువు తగ్గడానికి చాలా మంది ఫుడ్‌ని కంట్రోల్ చేస్తారు. అయితే, కొన్ని ఫుడ్ ఐటెమ్స్ తింటే త్వరగా తగ్గుతారు. కొన్నింటికి దూరంగా ఉంటే బెస్ట్ రిజల్ట్స్ ఉంటాయి. బరువు తగ్గాలని అనుకున్న ప్రతి ఒక్కరు ముందుగా చేసే పని వర్కౌట్స్ చేయడం. కానీ, వర్కౌట్స్ చేయడం వల్ల ఫిట్‌గా మారతారు కానీ, బరువు తగ్గరు. మరి బరువు తగ్గడానికి ఏం చేయాలంటే మన లైఫ్‌స్టైల్‌లో కొన్ని చేంజెస్ చేయాలి. వీటి కారణంగా మెల్లిమెల్లిగా బరువు తగ్గుతారు. అందుకోసం మరి ఏం మార్పులు చేయాలో ఇప్పుడు క్లియర్‌గా తెలుసుకోండి.



**నట్స్..**
అదే విధంగా.. నట్స్ తినడం వల్ల బరువు కూడా తగ్గుతారు. అయితే, వీటిని ఫ్రై చేయడం వంటివి కాకుండా నీటిలో నానబెట్టి తినడం మంచిది. దీని వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి.కడుపు నిండు గా ఉన్నట్లు ఫీల్ వస్తుంది. దీంతో ఎక్కువగా తినరు.




**ఆయిల్ ఫుడ్స్..**
ఆయిలీ ఫుడ్స్ అంటే అందరికీ నోరు ఊరుతుంది. పకోడీలు, వడలు, పూరీలు, సమోసాలు, చిప్స్.. ఇలాంటివన్నీ కూడా బాడీకి అస్సలు మంచిది. కలుషితాలు పేరుకుపోయినట్లు చేస్తాయి. దీని వల్ల ఊబకాయం పెరుగుతుంది. అందుకే వీటికి ఎంత దూరమంటే అంత మంచిది.



**డిన్నర్..**
చాలా మంది రాత్రుళ్ళు ఎక్కువగా తింటారు. అదే విధంగా లేట్‌గా తింటారు. దీనివల్ల బరువు తగ్గడానికి ఆటంకం ఏర్పడుతుంది. అలా కాకుండా త్వరగా డిన్నర్ చేయాలి. అది కూడా త్వరగా చేసేలా చూసుకోండి.

**వీటితో పాటు..**
రోజూ కూడా ఎంతో కొంత వర్కౌట్ చేయాలి. దీని వల్ల మీరు యాక్టివ్‌గా ఉండడమే కాకుండా బరువు తగ్గడానికి హెల్ప్ అవుతుంది. మంచి నిద్ర ఉండేలా చూసుకోండి. ఎంత చేసినా బరువు తగ్గకపోతే ఏదైనా సమస్య ఉందేమో ముందుగా డాక్టర్‌ని సంప్రదించాలి.




**మంచి డైట్..**
బరువు పెంచడం, తగ్గించడంలో డైట్ కీ రోల్ పోషిస్తుంది. డైట్ అనేది సరిగ్గా ఉంటే బరువు ఈజీగా తగ్గుతారు. ఇందుకోసం ప్రోటీన్ ఎక్కువగా తీసుకోవాలి. ఎందుకు ప్రోటీన్ అంటే ప్రోటీన్ తిన్నప్పుడు కడుపు నిండుగా ఉంటుంది. కాబట్టి, ఎక్కువగా తినరు. బరువు ఈజీగా తగ్గుతారు. ప్రోటీన్ మజిల్స్‌కి కూడా మంచిది. దీంతో పాటు ఫైబర్ కూడా ఎక్కువగా తీసుకోవాలి.

**పోర్షన్ కంట్రోల్..**
అదే విధంగా, ఒకేసారి ఎక్కువగా తినకుండా కొద్ది కొద్దిగా తినడం అలవాటు చేసుకోవాలి. క్యాలరీలను తక్కువ చేయడం మొదలు పెట్టాలి. దీనికోసం జంక్ ఫుడ్స్, ఆయిలీ ఫుడ్స్, కూల్ డ్రింక్స్‌ని తగ్గించాలి. వీటి బదులు హెల్దీ ఫుడ్స్ అంటే ఆకుకూరలు, బీన్స్, నట్స్ వంటివి తినాలి.

**వర్కౌట్..**
అదే విధంగా రోజులో ఏదైనా ఓ వర్కౌట్ చేయడం అలవాటు చేసుకోవాలి. దీని వల్ల బాడీ ఫిట్‌గా మారడమే కాకుండా మెటబాలిజం సరిగ్గా ఉంటుంది. మీకు ఎక్సర్‌సైజ్ చేయడం ఇష్టం లేకపోతే దాని బదులు డ్యాన్స్, యోగా, వాకింగ్, సైక్లింగ్ ఇలా ఏదైనా మీకు ఇష్టమైన వర్కౌట్‌ని రోజుకి కనీసం అరగంట ఉండేలా చూసుకోండి. వీటి వల్ల మీ బాడీ ఫ్లెక్సీబుల్‌గా కూడా మారుతుంది.



**హైడ్రేటెడ్‌గా..**
అదే విధంగా, మనం నీటిని ఎక్కువగా తీసుకోవాలి. మన బాడీ హైడ్రేట్‌గా ఉన్నప్పుడు బాడీలోని అన్నీ అవయవాలు సరిగ్గా పనిచేస్తాయి. మలబద్ధకం, జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయి. జీర్ణ సమస్యలు ఉండడం వల్లే త్వరగా బరువు తగ్గరు. అందుకోసం కచ్చితంగా నీటిని ఎక్కువగా తీసుకోండి. దీని వల్ల కచ్చితంగా రిజల్ట్స్ ఉంటాయి.





**హెర్బల్ టీలు..**
కాఫీ, టీల కంటే హెర్బల్ టీలు చాలా హెల్ప్ చేస్తాయి. వీటిని తాగడం వల్ల మెటబాలిజం పెరిగి చాలా వరకూ రిజల్ట్ ఉంటుంది. ఇందులో భాగంగా గ్రీన్ టీ, బ్లాక్ టీ, చమోమిలే టీ వంటివి ట్రై చేయొచ్చు. వీటిని తాగితే ఎక్స్‌ట్రా బెనిఫిట్స్ కూడా ఉంటాయి.



**ఒత్తిడిని తగ్గించుకోవడం..**
బరువు తగ్గాలంటే ఒత్తిడి తగ్గించుకోవాలి. ఇందుకోసం ముందుగా యోగా, ధ్యానం వంటివి చేయొచ్చు. ఒత్తిడిగా ఉన్నప్పుడు ఎంత ట్రై చేసినా బరువు తగ్గరు. కాబట్టి, ఒత్తిడిని తగ్గించుకునే ప్రయత్నం చేయాలి.

**నిద్రపోవడం..**
ఇక బరువు తగ్గడంలో నిద్ర కూడా కీ రోల్ పోషిస్తుంది. ఎంత హాయిగా నిద్రపోతే మీ బాడీ అంత రిలాక్స్ అవుతుంది. దీంతో ఈజీగా బరువు తగ్గుతారు. చాలా అధ్యయనాల్లో తేలిందేంటంటే నిద్రలేకపోవడం వల్లే బరువు పెరుగుతారని. కాబట్టి, బరువు తగ్గాలంటే ముందుగా నిద్రపోండి. హాయిగా నిద్రపోయేందుకు డిన్నర్‌ని రాత్రి 7 గంటల్లోపే ముగించేయండి. డిన్నర్, నిద్రకి కనీసం 2 నుంచి 3 గంటల గ్యాప్ ఉండేలా చూడండి. అదే విధంగా, రాత్రుళ్ళు గ్యాడ్జెట్స్, సోషల్ మీడియా వాడకాన్ని తగ్గించండి. దీని వల్ల నిద్ర సమస్యలు వస్తాయి. ఇవన్నీ ఫాలో అయితే ఈజీగా బరువు తగ్గుతారు.



## మార్కెట్



## వాహనదారులకు గుడ్‌న్యూస్

### ఇకపై అన్‌లిమిటెడ్ టోల్ పాస్..

నాగరికతకు చిహ్నాలుగా జాతీయ రహదారులను ప్రమాణంగా తీసుకుంటారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద రోడ్డు నెట్వర్క్ కలిగిన భారత దేశంలో జాతీయ రహదారుల నిర్మాణం వేగంగా సాగుతోంది. కేంద్ర ప్రభుత్వం భారతమాల పరియోజన పేరుతో హైవేల నిర్మాణం చేపడుతోంది. ప్రస్తుతం జాతీయ రహదారులపై ట్రాఫిక్ కు 60 శాతం కార్లే కారణమని కేంద్ర రోడ్డు రవాణా శాఖ గుర్తించింది. ఈ కార్ల ద్వారా వస్తున్న ఆదాయం 20-26 శాతం మాత్రమే వస్తోంది. పదేళ్లలో కొత్తగా టోల్ ప్లాజాలతోపాటు, ఛార్జీలు పెరగడంతో వాహన దారులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మధ్యతరగతి వాహనదారులపై టోల్ ఫీజుల భారాన్ని కాస్తంత తగ్గించే దిశగా కేంద్ర ప్రభుత్వం కొత్త ప్రతిపాదనను తెరపైకి తెచ్చింది. ప్రైవేట్ కారు ఓనర్లకు సరికొత్తగా 'టోల్ పాస్ విధానం' అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ టోల్ పాస్ విధానంలో రెండు ఆప్షన్లను వాహనదారులకు ఇవ్వాలని కేంద్రం యోచిస్తోంది. సెల్ ఫోన్ రీఛార్జ్ మాదిరిగానే టోల్ విధానంలో మార్పులు తీసుకురావాలని కేంద్ర రోడ్డు రవాణా శాఖ భావిస్తోంది. వార్షిక టోల్ పాస్ రూ. 3000, లైఫ్ టైం టోల్ పాస్ రూ.30 వేలకు అందుబాటులోకి తీసుకొచ్చే యోచనలో కేంద్ర ప్రభుత్వం ఉంది. వార్షిక టోల్ పాస్ తో ఏడాది పాటు, లైఫ్ టైం టోల్ పాస్ తో అన్ లిమిటెడ్ గా జాతీయ రహదారులపై కార్లు రాకపోకలు సాగించే వెసులుబాటును కేంద్ర ప్రభుత్వం కల్పించనుంది. మధ్య తరగతి కుటుంబాలకు, తరచూ ప్రయాణాలు చేయాల్సిన పరిస్థితులను ఎదుర్కొంటున్న వాహనదారులకు టోల్ భారాన్ని వీలైనంత తగ్గించేందుకు కేంద్రం ఈ ప్రతిపాదనలను సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం నెలవారీ టోల్ పాస్ సిస్టం అమల్లో ఉంది. నెలకు 340 రూపాయలు. అంటే.. ఏడాదికి 4,080 రూపాయలు ఖర్చవుతుంది. ఈ ఖర్చును మరింత తగ్గిస్తూ 3 వేల రూపాయలకే వార్షిక టోల్ పాస్ ను తీసుకొచ్చే యోచనలో కేంద్రం ఉంది. మరోవైపు జాతీయ రహదారులపై ప్రయాణించే వాహన దారులందరికీ ఒకేరకమైన టోల్ విధానం అమలయ్యేలా కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. తొలుత గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ ఆధారంగా పనిచేసే టోల్ విధానాన్ని అమలు చేయాలని కేంద్ర రోడ్డు రవాణా శాఖ భావిస్తోంది.

## పట్టపగ్గాలు లేకుండా పసిడి పరుగులు

### రూ.8 వేలు పెరిగిన బంగారం.. లక్ష మార్క్ దాటుతుందా?



బంగారం ధర రన్ రాజా రన్ అంటూ పట్టపగ్గాల్లేకుండా పరుగు పెడుతోంది. నెల రోజుల వ్యవధిలో ఏకంగా 8 వేలు పెరిగింది. 24క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధర ఇవాళ 86 వేలు దాటింది. ఈ దూకుడు ఇంతటితో ఆగుతుందా? లక్ష మార్క్‌ను టచ్ చేస్తుందా? అసలే మాఘమాసం.. తెలుగురాష్ట్రాల్లో మార్చి 26 వరకు లక్షలాది వివాహాలు జరగనున్నాయి. ఈ క్రమంలో పెరిగిపోతున్న బంగారం ధరలు చూసి ఆడపిల్లల తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. అమెరికాలో ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక యూఎస్ డాలర్ బలపడుతోంది. విదేశీ ఇన్వెస్టర్లు ఇండియాలో పెట్టుబడుల్ని ఉపసంహరించుకుంటున్నారు. దీంతో దేశీయ స్టాక్‌మార్కెట్లు నష్టాల బాటలో పయనిస్తున్నాయి. ఇదే సమయంలో దేశీయ ఇన్వెస్టర్లు బంగారంపై పెట్టుబడులు పెడుతున్నారు. దీంతో గోల్డ్ రేట్లు పెరుగుతున్నాయంటున్నారు ఎక్స్‌పర్ట్స్. ముందు ముందు 10 గ్రాముల బంగారం ధర లక్ష దాటినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదంటున్నారు. వెండి ధర కూడా లక్షకు చేరుకుంటుంది. కొన్ని రాష్ట్రాల్లో అయితే లక్ష 10 వేల రూపాయలకు చేరువలో ఉంది. బడ్జెట్‌కు ముందు నుంచే బంగారం, వెండి ధరలు వేగంగా పెరుగుతున్నాయి. ఇన్వెస్టర్లు, సాధారణ కొనుగోలుదారుల నుంచి డిమాండ్ పెరగడంతో బంగారం ధరలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్‌లో అస్థిరత, అమెరికన్ విధానాల కారణంగా ప్రజలు సురక్షితమైన పెట్టుబడిగా బంగారం కొనుగోలును పెంచుతున్నారు. దీని కారణంగా దాని ధర నిరంతరం పెరుగుతోంది. వడ్డీరేట్లను తగ్గించడంతోపాటు ప్రపంచ మార్కెట్‌లో అనిశ్చితి కొనసాగితే బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, వివాహాలు, పండుగ సీజన్లలో వారి డిమాండ్ ఎక్కువగా ఉండవచ్చు, దీని కారణంగా ధరలు అధిక స్థాయిలో ఉండవచ్చు.

## డీప్ సీక్ వాడితే భద్రతకు ప్రమాదమా..?




చైనా తక్కువ ఖర్చుతో డీప్ సీక్ ఏఐని తయారు చేసి ఉచితంగా అందించింది. దీంతో ప్రపంచంలోని టాప్ టెక్ కంపెనీల స్టాక్ పతనమయ్యాయి. ఇంతటి సంచలనం రేపిన డీప్ సీక్ ఏఐ వాడకాన్ని పలు దేశాలు నిషేధించాయి. దానికి గల కారణాలు, ఇతర వివరాలు తెలుసుకుందాం. చైనా తీసుకువచ్చిన డీప్ సీక్ ఏఐ ప్రపంచ వ్యాప్తంగా ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ పరిశ్రమను కుదిపేసింది. చాట్ జీటీపీకి ప్రధాన ప్రత్యామ్నాయంగా తెరపైకి వచ్చింది. కానీ కొద్ది రోజుల్లోనే ఈ చైనీస్ స్టార్టప్ అనేక నియంత్రణ సంస్థల నుంచి వ్యతిరేకతను ఎదుర్కొంది. మన దేశంలో ఆర్థిక మంత్రిత్వ శాఖ తన ఉద్యోగులను డీప్ సీక్ వాడవద్దని హెచ్చరించింది. దీని వల్ల సమాచార గోప్యతకు ప్రమాదం ఏర్పడవచ్చని హెచ్చరించింది. ఈ టూల్ వినియోగించడం వల్ల డేటా లీక్ అవుతుందని భావిస్తోంది. మనతో మరికొన్ని దేశాలు కూడా డీప్ సీక్ ఏఐని నిషేధిస్తూ చర్యలు తీసుకున్నాయి. దానిపై పూర్తి స్థాయిలో లేదా ప్రభుత్వ వినియోగ నిషేధం ఉన్న దేశాలు వివరాలు ఇలా ఉన్నాయి.

ఇటలీ... ప్రపంచంలోనే డీప్ సీక్ ఏఐని నిషేధించిన మొదటి దేశం ఇటలీ. గత నెలలోనే ఈ మేరకు చర్యలు తీసుకుంది. దేశంలోని యాప్ స్టోర్ల నుంచి యాప్ ను తొలగించింది. ఆ స్టార్టప్ యూజర్ డేటాను ఎలా నిర్వహిస్తారనే దానిపై ఇటలీ గోప్యతా వాచ్ డాగ్, ఇటాలియన్ డేటా ప్రొటెక్షన్ అథారిటీ (డీపీఏ) సమాచారం కోరిన తర్వాత ఈ నిషేధం అమల్లోకి వచ్చింది.

తైవాన్.. తైవాన్ తన ప్రైవేటు పౌరులను డీప్ సీక్ ఏఐ చాట్ బాట్ ను ఉపయోగించకుండా ఇంకా నిషేధం విధించలేదు. కానీ దాని నిబంధనలు చాలా కఠినంగా ఉన్నాయి. ఆ దేశ ప్రభుత్వ రంగ సంస్థల్లో మాత్రం చైనీస్ ఏఐపై నిషేధం ఉంది. తైవాన్, చైనా మధ్య చాలా కాలంగా వివాదం కొనసాగుతోంది. తైవాన్ తమ భూభాగమని చైనా వాదిస్తోంది. డీప్ సీక్ ఏఐ వల్ల తమ రహస్య సమాచారానికి ప్రమాదం కలుగుతుందని తైవాన్ భావిస్తోంది.

ఆస్ట్రేలియా... చైనా డీప్ సీక్ ఏఐపై ఆస్ట్రేలియా ప్రభుత్వం కూడా నిషేధం విధించింది. ప్రభుత్వ ఉద్యోగులు డీప్ సీక్ ఏఐ చాట్ బాట్ ను ఉపయోగించకూడదని ఆదేశాలు జారీ చేసింది. దాని వల్ల తమ దేశ భద్రతకు ప్రమాదం కలుగుతుందని భయపడుతోంది. అయితే వ్యక్తిగతంగా పౌరులకు మాత్రం నిషేధం లేదు. అయితే చైనా చాట్ బాట్ తో జాగ్రత్తగా ఉండాలని వారిని హెచ్చరించింది.

## ఎల్ఐసీ పాలసీ ఉన్న వారికి హెచ్చరిక..

### బీమా సంస్థ కీలక ప్రకటన




దేశీయ అతిపెద్ద బీమా రంగ సంస్థ భారతీయ జీవిత బీమా కంపెనీ అయిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ తమ పాలసీదారులు, కస్టమర్లకు హెచ్చరికలు జారీ చేసింది. ఎల్ఐసీ వినియోగదారులు ఫేక్ యాప్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించింది. అయితే ఎల్ఐసీ పేరుతో నకిలీ యాప్స్ సోసల్ మీడియాలో వైరల్ అవుతున్నాయని తాము గుర్తించామని, వాటిని నమ్మి మోసపోయే ప్రమాదం ఉందని పాలసీదారులను సూచించింది. నకిలీ యాప్స్‌ను ఎల్ఐసీ యాప్‌గా నమ్మి మోసపోవద్దని వినియోగదారులకు సూచించింది. ఎల్ఐసీ ఇండియా పేరుతో కొన్ని నకిలీ మొబైల్ ఆప్లికేషన్లు వైరల్ అవుతున్నాయని తమ దృష్టికి వచ్చిందని, అందుకే వినియోగదారులను, పాలసీదారులను అప్రమత్తం చేస్తున్నామని తెలిపింది. నకిలీ యాప్‌లను నమ్మి ఎలాంటి లావాదేవీలు చేయవద్దని, కేవలం ఎల్ఐసీ ఇండియా అధికారిక వెబ్‌సైట్, ఎల్ఐసీ డిజిటల్ యాప్ సహా ఎల్ఐసీ వెబ్‌సైట్లో అందుబాటులో ఉన్న ఇతర మార్గాల ద్వారా మాత్రమే లావాదేవీలు చేయాలని సూచించింది. లావాదేవీలు అధికారిక మార్గాల ద్వారా జరుగుతున్నాయని ఎల్లప్పుడూ నిర్ధారించుకోండి. URLలు, యాప్‌లను తనిఖీ చేయండి. ఏదైనా వివరాలను నమోదు చేసే ముందు, అది అధికారిక డొమైన్‌కు చెందినదో లేదో నిర్ధారించడానికి URLను క్రాస్-చెక్ చేయాలని సూచించింది ఎల్ఐసీ. Google Play Store లేదా Apple App Store వంటి విశ్వసనీయ మూలాల నుండి మాత్రమే మొబైల్ అప్లికేషన్‌లను డౌన్‌లోడ్ చేసుకోండి. తెలియని మూలాల నుండి వచ్చే కాల్‌లు, ఇమెయిల్‌లు లేదా సందేశాలకు ప్రతిస్పందించవద్దు. వ్యక్తిగత సమాచారాన్ని భద్రపరుచుకోండి. అధికారి అని చెప్పుకునే ఎవరితోనూ సున్నితమైన పాలసీ వివరాలు, OTPలు లేదా బ్యాంక్ ఆధారాలను ఎప్పుడూ పంచుకోకండి. మీరు ఏవైనా మోసపూరిత యాప్‌లు లేదా లావాదేవీలను చూసినట్లయితే, వాటిని కస్టమర్ కేర్, సంబంధిత సైబర్ క్రైమ్ అధికారులకు నివేదించండని ఎల్ఐసీ సూచించింది.



### భరోసా సెంటర్ ద్వారా

## బాధిత మహిళలకు రక్షణ, భరోసా

### భరోసా సెంటర్ వార్షికోత్సవ సందర్భంగా బాధితులకు ఆర్థిక సహాయం




.పెద్దపల్లి, ఫిబ్రవరి 0 6(నినాదం):భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు రక్షణ,భరోసా కల్పిస్తున్నామని సీ.పీ.శ్రీనివాస్ అన్నారు.గురువారం రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ లో బాధిత మహిళలు లేదా బాలికలకు వైద్యం, కౌన్సిలింగ్,అన్ని రకాల సేవలు అందించడంతో పాటు వారికీ పోలీస్ అండగా ఉందనే మనోదైర్యం కల్పించడం కోసం ఏర్పాటు చేసిన భరోసా సెంటర్ ప్రారంభించి సంవత్సరా కాలం పూర్తి ఐన సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ హాజరై బాధితులతో మాట్లాడి వారికీ ఆర్థిక సహాయం అంద చేశారు.ఈ సందర్భంగా సీ.పీ. మాట్లాడుతూ భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలు,బాలికలకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు.భరోసా కేంద్రాలలో దేశంలోనే తెలంగాణ ముందంజలో ఉందని తెలిపారు.భరోసా సహాయ కేంద్రాలు సమగ్రమైన సహాయాన్ని అందించడానికి మరియు ఆపదకు లోనైన వారికి పోలీస్ స్టేషన్లకు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించడానికి ఏర్పాటు చేశామని తెలిపారు.హింస మరియు లైంగిక వేధింపులకు గురైన పిల్లలు, స్త్రీలు మరల ఇటువంటి వాటి బారిన పడకుండా చూడడమే భరోసా సెంటర్ యొక్క ముఖ్య లక్ష్యమని సూచించారు.లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళాల కు లేదా బాలికలకు సంబందించిన కేసు పోలీస్ స్టేషన్ లో నమోదు కాబడిన సమయం నుండి బాధితులకు అండగా ఉంటూ వారి మానసిక పరిస్థితి గురించి తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తూ మరియు భరోసా సెంటర్ల గురించి అందరికీ అవగాహన కల్పిస్తున్న భరోసా సెంటర్ సిబ్బందిని సి.పి.అభినందించారు.ఈ కార్యక్రమం లో పెద్దపల్లి డి.సీ.పి, చేతన ఐపిఎస్.ఏ.సీ.పీ.జి.కృష్ణ, పెద్దపల్లి సీ.ఐ.ప్రవీణ్ కుమార్,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్,పెద్దపల్లి ఎస్ఐ లు లక్ష్మణ్ రావు,మల్లేష్ లు, సిబ్బంది,పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



.సుల్తానాబాద్, ఫిబ్రవరి 06 (నినాదం న్యూస్): విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం అందిం చాలని తాహసిల్దార్ రామచం ద్రారావు నిర్వాహ కులకు ఆదేశించారు.బుధవారం సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామంలోని మహాత్మా జ్యోతి బాపూలే హై స్కూల్, గర్రెపల్లి, సుల్తానాబా ద్ గురుకుల పాఠశాలలు ఆయన ఆకస్మిత తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కిచెన్ షెడ్, కూర గాయలు, బియ్యం,పప్పులు ఇతర సామాగ్రిని పరి శీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తా జా కూరగాయలు,ఆకు కూరలతో భోజనం వండా లని,వంట విషయం లో పొరపాట్లు చేయొద్దని ని ర్వహకులకు, ప్రిన్సిపాల్లకు సూచించారు. అలాగే విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో నా ణ్యత తో కూడిన మెనూ ప్రకారం భోజనం అందిం చాలని చెప్పారు.నాసిరకం,నాణ్యత లేమితో కూ డిన పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించ కూడదని ఆదేశించారు. ఆయన తోపాటు ఆర్ఐ వినోద్,గురుకుల పాఠశాలల ప్రిన్సిపల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల విధులబహిష్కరణ



.సుల్తానాబాద్, ఫిబ్రవరి 06 (నినాదం న్యూస్):హనుమకొండ బార్ అసోసియేషన్ న్యాయవాది గంధం శివ పై హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ ఇ న్స్పెక్టర్ సీతారాం రెడ్డి బృందం చేసిన దాడిని ఖం డిస్తూ గురువారం సుల్తానాబాద్ బార్ అసోసియే షన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహి ష్కరించి నిరసన తెలిపారు. దాడి చేసిన పోలీసు లపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డి మాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్ లతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

### క్రిసెంట్ పాఠశాలలో

## కుష్టి వ్యాధి పై అవగాహన సదస్సు



.సుల్తానాబాద్, ఫిబ్రవరి 06 (నినాదం న్యూస్):పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం ఇప్పల పల్లి గ్రామంలోని క్రిసెంట్ ఉన్నత పాఠశాలలో జిల్లా డిప్యూటీ పార మెడికల్ ఆఫీసర్ బి.దేవి సింగ్, హె ల్త్ ఏ క్షెటెన్షన్ ఆఫీస ర్ కె. శ్రీనివాస్ వినీత్, పి.హె చ్.సి. శ్రీరాంపూర్ ఎస్ భాగ్య లక్ష్మి వారి ఆధ్వర్యం లో కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు ను బుధ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా పాఠశాలల అధినేత సయ్యద్ వజ హతుల్లాహ్ అయాజ్, సీఈవో సయ్యద్ తహబిలా ల్ ఎండి జమీరుద్దీన్ హాజరై, మాట్లాడుతూ కుష్టు వ్యాధి సోకిన వ్యక్తులను తొలి దశ లోనే గుర్తించి చికిత్స చేయడం వల్ల నయం చేయవచ్చు అని అ న్నారు. కుష్టి వ్యాధిపై బంధువులకు, స్నేహితులకు మీ ఇంటి చుట్టుపక్కల వారికి అవగాహన కల్పిం చాలని విద్యార్థులకు బోధించారు. కుష్టి వ్యాధి ని వారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్ సరోజన ఏఎన్ఎం శ్రీరాంపూర్ ఎస్ మౌనిక ఆశ వర్కర్ శ్రీరాంపూర్ పాఠశాల ప్రిన్సిపాల్ సయ్యద్ నసిర్ , అకడమిక్ ఇన్చార్జి జాఫర్ జర్నలించార్జి షబీనా ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కావటి సతీష్‌కు డాక్టరేట్



మంథని ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్): మంథని మండలం కన్నాల గ్రామానికి చెందిన కావటి సతీష్ కుమార్ కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ లభించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో ఆచార్య కిషన్ రావు పర్యవేక్షణలో ఒగ్గు కళారూపాల సాహిత్యం సమ పరిశీలన అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ అందుకున్నాడు. సతీష్ ప్రాథమిక విద్యాభ్యాసం మంథనిలో పూర్తిచేసి పీజీ ఎంఏ తెలుగు ఎంట్రన్స్ లో ఐదవ ర్యాంకు సాధించి ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ పూర్తి చేసి పిహెచ్ డి కూడా సాధించాడు. 10 జాతీయ సెమినార్లు ఐదు అంతర్జాతీయ సెమినార్ లలో పత్ర సమర్పణ చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఓయూ జేఏసీ అధ్యక్షుడిగా పోరాటం చేసి తెలంగాణ సాధనకు ఎంతో కృషి చేసి పోలీస్ కేసులను కూడా ఎదుర్కొన్నారు. ఒగ్గు కథలోనే పీహెచ్డీ చేసిన మొట్టమొదటి వ్యక్తిగా గుర్తింపు సాధించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన చదువుకు సహకరించిన తన తల్లిదండ్రులు, అక్క బావ లకు, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ప్రొఫెసర్లు ఆచార్య కిషన్ రావు, సాగే కమలాకర్ శర్మ, కాసిం, సూర్య ధనుంజయ్, రఘు, విజయలక్ష్మి, వైస్ ఛాన్సులర్ నిత్యానందరావు లకు కృతజ్ఞతలు తెలిపారు. కావటి సతీష్ కు డాక్టరేట్ రావడం పట్ల ఓయూ జేఏసీ నేతలు స్నేహితులు బంధువులు, ఒగ్గు కళాకారులు, కన్నాల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# వేసవిలో తాగు నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు

- తాగు నీటి సరఫరా పై సంబంధిత అధికారులతో సమీక్ష
- కలెక్టర్ కోయ శ్రీ.హర్ష




.పెద్దపల్లి, ఫిబ్రవరి 06(నినాదం న్యూస్): రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలను జిల్లాలో కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ త్రాగు నీటి సరఫరా పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.మన జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్,ఇంట్రా త్రాగు నీటి సరఫరా లో భాగంగా చేపట్టిన పనులు, ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు, వాటర్ సోర్స్,ఇబ్బందులు తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాబోయే వేసవి కాలంలో నీటి సరఫరా సమస్యలు ఎక్కడ ఉత్పన్నమవుతాయి,వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల పై నివేదిక ముందుగానే అందించాలని కలెక్టర్ తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా వేసవి కాలంలో ప్రతి జన ఆవాసానికి పూర్తి స్థాయిలో త్రాగునీటి సరఫరా జరగాలని,ఎక్కడ ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఇంట్రాలో లీకేజీ, మరమ్మత్తు వంటి పనులు ఏవైనా ఉంటే వెంటనే చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఏదైనా ఆవాసాలకు గ్రిడ్ వాటర్ అందడం లేదా వంటి వివరాలను మండలాల వారీగా కలెక్టర్ తెలుసుకున్నారు. నీటిపారుదల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ నీటి వనరుల ప్రాజెక్టు లలో త్రాగు నీరు సరఫరాకు వీలుగా వాటర్ లెవల్స్ మెయింటైన్ చేయాలని,దీనికి సంబంధించి సమాచారం ఎప్పటికప్పుడు తనకు అప్డేట్ చేస్తూ ఉండాలని అన్నారు.త్రాగు నీటి సరఫరా సంబంధించి లీకేజీలు, పంప్ మరమ్మత్తు ఏవైనా ఉంటే వెంటనే పూర్తి చేయాలని అన్నారు.మిషన్ భగీరథ నిర్వహణకు సంబంధించి ఏవైనా పనులు చేపట్టాల్సి ఉంటే వెంటనే ప్రతిపాదించి ఈనెల 12 తారీఖు లోపు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలంలో త్రాగునీటి సరఫరా ఏ ఆవాసాలకు ఇబ్బంది అవుతుంది వివరాలు తెలుసుకొని, అక్కడ చేపట్టాల్సిన చర్యల పై నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో త్రాగునీటి సరఫరా లీకేజీ లను ఎప్పటికప్పుడు అరి కట్టేలా చర్యలు తీసుకోవాలని, నీటి వృధాను నివారించాలని అన్నారు.అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో సుల్తానాబాద్ మున్సిపాలిటీ పై సమీక్షిస్తూ పట్టణంలో పురోగతి లో ఉన్న 3 ఓవర్ హెడ్ ట్యాంకుల నుంచి నీళ్ళు తీసుకునేలా పనులను పూర్తి చేసి ఫిబ్రవరి 28 నాటికి వాటి నుంచి త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో ఈ ఈ ఇంట్రా గంగాధర శ్రీనివాస్,ఈ ఈ గ్రిడ్ పూర్ణచందర్ , డి.ఈ లు,ఏ.ఈ లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత డయాబెటిస్ పరీక్షలకు విశేష స్పందన



.సుల్తానాబాద్, ఫిబ్రవరి 06 (నినాదం న్యూస్):మండల కేంద్రంలోని ప్రభుత్వ జూ నియర్ కళాశాల మైదానంలో గురువారం వాసవి క్లబ్, వాసవి క్విన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత డయాబెటిస్ పరీక్షలకు విశేష స్పందన ల భించింది.ఈ శిబిరంలో 150 మంది కి మాజీ జెడ్పి టిసి డాక్టర్ అయిలరమేష్ పరీక్షలు నిర్వహించి, రి పోర్ట్ తెలిపారు.ఈ కార్యక్రమం లో సీనియర్ క్రీడా కారుడు గాజుల రాజమల్లు,107ఏ వాసవి క్లబ్ జి ల్లా ఇంచార్జీ అల్లంకి లింగమూర్తి, గౌరవ అధ్య క్షు లు కొమరవెల్లి రామ్మూర్తి, ఆర్యవైశ్య సంఘం అ ధ్యక్షులు కొమరవెల్లి భాస్కర్,ప్రధాన కార్యదర్శి తొ డుపునూరి రాజేంద్రప్రసాద్ తోపాటుకొమరవెల్లి శ్రీనివాస్,వాసవి క్లబ్ జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ బాదం వాణి ,వాసవి క్లబ్ జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ యాంసాని రమాదేవి, జిల్లా చై ర్పర్సన్ జైశెట్టి సుమ,జోనల్ చైర్పర్సన్ కాసం స త్యనారాయణ,వాసవి వనిత క్వీన్స్ క్లబ్ అధ్యక్షు రాలు పల్ల సౌమ్య సెక్రటరీ పల్లా అలేఖ్య ,కోశాధి కారి నాగమల్ల సంధ్య ,కొమురవెల్లి అరుణ, వాస వి క్లబ్ అధ్యక్షులు అల్లంకి హరీష్, సెక్రటరీ రామిడి రవిందర్, కోశాధికారి అనుగం వంశీ,ఆర్యవైశ్య సం ఘం నాయకులు, అల్లంకి సత్యనారాయణ, శివ నాత్రి ప్రసాద్,నాగమల్ల ప్రశాంత్, కృష్ణ,రమేష్, ప్ర భాకర్, పల్ల శ్రీనివాస్,వినయ్, జైశెట్టి రాంప్రసాద్, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణకు అవగాహన సదస్సు



.ధర్మారం ఫిబ్రవరి 6 ( నినాదం న్యూస్.) నులిపురుగుల నివారణ, ఎన్ డి డి ప్రోగ్రాం కోసం ఈరోజు ధర్మారం మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో డాక్టర్ అనుదీప్ సమావేశం నిర్వహించారు. ఈ ప్రోగ్రాం లో భాగంగా ఈనెల 10వ తేదీ రోజున అన్ని ప్రభుత్వ కళాశాల మరియు అంగన్వాడి కేంద్రాలలో 1,నుండి 19 సంవత్సరాల వయసుగల విద్యార్థిని విద్యార్థులకు అందరికీ ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలని ఈ మాత్రలపైన ఎలాంటి సందేహాలు చెడు దుష్ప పరిణామాలు ఉండవని ప్రతి ఒక్కరు ప్రజలకు అవగాహన కల్పించాలని, మండల స్థాయి అధికారులను కోరారు. గ్రామ కార్యదర్శులను ఉద్దేశించి డాక్టర్ సందీప్ ఈనెల 8 తేదీ, 9వ తేదీ రోజులలో ప్రతి గ్రామంలో ఈ మాత్రలపైన దండోర వేయించాలని పదవ తేదీ రోజున ప్రతి తల్లిదండ్రి ప్రతి విద్యార్థిని స్కూలుకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఎంఈఓ ప్రభాకర్ ఎం పి ఓ రమేష్, పి హెచ్ ఎన్ విజయ లలిత హెచ్ ఈ ఓ నరసింహారెడ్డి హెల్త్ అసిస్టెంట్ దామోదర్ రెడ్డి,మరియు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సోషల్ మీడియాను దుర్వినియోగం చేయకూడదు



.ధర్మారం ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్): విద్యార్థులు సోషల్ మీడియాను దుర్వినియోగం చేయకుండా సక్రమ దిశలో ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ మెంబర్ ఐతగాని నిర్మల, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ ఉమాదేవి అన్నారు. గురువారం రోజున నంది మేడారం బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ పిల్లలు విద్యార్థి దశనుండే మంచి అలవాట్లు చేసుకొని జీవితంలో ఉన్నత స్థానం ఎదగాలని ఇట్టి ప్రయాణంలో పిల్లల హక్కులకు ఏవరైనా ఆటంకం కలిగిస్తే 1098 కి కాల్ చేసి మీ హక్కులను పరిరక్షించుకోవచ్చునని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో తల్లిదండ్రులు లేని పిల్లలు, చదువుకు దూరమై తీవ్ర ఇబ్బందులు పడుతున్న పిల్లలు మీ దృష్టిలోకి వస్తే తమకు తెలియజేయాలని కోరారు. బాలల హక్కుల పరిరక్షణ కొరకు తాము నిరంతరం అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు.బాల్య వివాహాలు, బాల కార్మికులు, బిక్షాటన చేసే పిల్లలు తమ తమ హక్కులను కోల్పోతున్నారని అలాంటి పిల్లలకు చేయూతను అందివ్వటమే తమ కర్తవ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ మెంబర్ నిర్మల,చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ ఉమాదేవి, చిల్డ్రన్ టీం మెంబర్ కల్పన, బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ యుగేంద్ర లక్ష్మి మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు, భోధనా సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ నిరసన



.మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్) : ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు గజెల్లి లక్ష్మణ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను ఉభయ సభల్లో ఆమోదించడాన్ని నిరసిస్తూ గురువారం జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే వర్గీకరణ బిల్లు రద్దు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ.. రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్న పార్టీలకు గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎస్సీ వర్గీకరణ అవసరం లేదని, ఎస్సీ సామాజికవర్గంలోని ఉప కులాలన్నీ విద్య, ఉద్యోగం, రాజకీయం తదితర అన్ని రంగాల్లో సమానంగా ఉన్నాయని అన్నారు. అణగారినవర్గాలు ఐక్యంగా ఉండాలని, విడిపోతే బలహీనపడ తారని రాజ్యాంగం పేర్కొందని తెలిపారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ఐక్యంగా కృషి చేయా ల్సిన అవసరం ఉందన్నారు. త్వర లోనే దేశంలోని అన్ని దళిత సంఘాలను కలుపుకొని.. అన్ని రాష్ట్రాల మద్దతు కూడగట్టి.. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దేశ వ్యాప్త ఉద్యమం చేస్తామన్నారు. ఇటీవల జరిగిన కులగనన తప్పులుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేష్,మల్లయ్య,చిన్నయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

## షేక్ సాబీర్ అలీ, కాటిపల్లి రాజు అరెస్ట్

- సామాజిక కార్యకర్త ముసుగులో అక్రమాలు
- చట్ట వ్యతిరేక పనులు ఎవరు చేసినా శిక్ష తప్పదు
- జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి



.జమ్మికుంట, (నినాదం న్యూస్) : మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లికి చెందిన షేక్ సాబీర్ అలీ, కాటిపల్లి రాజు ని అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ వర గంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం, ఎండి అరిఫుద్దీన్ అనే వ్యక్తి తనకు ఉండబడిన సర్వేనెంబర్ 464 లోని ప్లాట్ నెంబర్ 4 భూమి విషయంలో కాటిపల్లి రాజు కాటిపల్లి సంధ్య కాటిపల్లి లక్ష్మి అక్రమంగా ప్రవేశించి ఎలాంటి పత్రాలు లేకుండా అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి దొంగ డాక్యుమెంట్లు తయారుచేసి ఆ స్థలంలో టెంటు వేసుకొని నిరాహార దీక్ష చేస్తున్నారని ఫిర్యాదు చేయగా బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. వీరికి మద్దతుగా సామాజికవేత్త ముసుగులో షేక్ సాబీర్ అలీ కాటిపల్లి రాజు అనే వ్యక్తులు భూ యజమానిని భయభ్రాంతులకు గురి చేయగా వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలే లక్ష్యంగా సామాజికవేత్త ముసుగులో ఎన్నో అక్రమాలు చేసిన షేక్ సాబీర్ అలీపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సామాజికవేత్త ముసుగులో అక్రమాలకు పాల్పడుతూ న్యూసెన్స్ క్రియేట్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న షేక్ సాబీర్ అలీ, తనది కాని భూమిపై కబ్జాకు ప్రయత్నించిన కాటిపల్లి రాజు పై పలు ఫిర్యాదులు రావడంతో కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ పేర్కొన్నారు. తనకు సంబంధం లేని ఒక భూ వివాదంలో తల దూర్చి భూ యజమానిని ఇబ్బందులకు గురి చేస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేయడంతో బాధితులు ఫిర్యాదు చేశారని గతంలో కూడా జమ్మికుంట పోలీస్ స్టేషన్లో షేక్ సాబీర్ అలీ, కాటిపల్లి రాజు ల పలు కేసులు ఉన్నాయని ఇలాంటి వారు సమాజంలో ఉండడం శ్రేయస్కరం కాదని సిఐ తెలిపారు. చట్ట వ్యతిరేక పనులు ఎవరు చేసిన చట్టం తన పని తాను చేసుకు పోతుందని ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఇలాంటివారిని ఉపేక్షించేది లేదని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## తహసీల్దార్‌కు సన్మానం



.పెద్దపల్లి, ఫిబ్రవరి 06(నినాదం న్యూస్):నూతనంగా వచ్చిన పెద్దపల్లి తహశీల్దార్ రాజయ్య ను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూషణవేణ సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో పులకిండి అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ వార్డ్ కౌన్సిలర్లు భూతగడ్డ సంపత్,రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి తాడురి శ్రీమన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

### -మండల విద్యాధికారి వై. రమేష్



సుల్తానాబాద్, ఫిబ్రవరి 06 (నినాదం న్యూస్): విద్యార్థులకు నాణ్యతమైన విద్య ను అందించేం దుకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఓదెల మండలవిద్యాధికారి వై రమేష్ సూచించా రు. గురువారం పెద్దపల్లి జిల్లా ఓదెల ఉన్నత పాఠ శాలలో మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యా యుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో ఆయనమాట్లాడుతూవిద్యార్థులకుఅర్థమయ్యే రీతిలో బోధన చేస్తూ ఉత్తమ ఫలితాలు సాధించే లా కృషి చేయాలని చెప్పారు.అలాగే నాణ్యమైన మిడ్డే మీల్స్,పదవ తరగతి చదువుతున్న విద్యా ర్థుల పరీక్షల సన్నద్ధత,స్పెషల్ క్లాస్,స్లిప్ టెస్ట్ ,స్లో లేర్నర్స్ అడాప్షన్ ,వేక్ అప్ కాల్స్ మొదలగు అం శాలపై చర్చించారు. ఈకార్యక్రమంలోబిసాంబయ్య, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు, శ్రీమతి పద్మ క్లస్టర్ ప్ర ధానోపాధ్యాయులు,పాఠశాలల ప్రధానోపాధ్యా యులు పాల్గొన్నారు.

## త్రుటిలో తప్పిన పెను ప్రమాదం


### -లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో ఆర్టీసీ బస్సు కు ప్రమాదం

### -బస్సులో 40 మంది ప్రయాణికులు



.జమ్మికుంట, ఫిబ్రవరి 6,( నినాదం న్యూస్ ): హుజురాబాద్ పట్టణంలో ఆర్టీసీ బస్సు జమ్మికుంటకు వెళ్తుండగా హుజురాబాద్ నుంచి జమ్మికుంటకు వెళ్తున్న లారీ డ్రైవర్ ఓవర్ టేక్ చేయడంతో బస్సును వెనుక నుండి ఢీ కొట్టింది. దీంతో బస్సు అదుపుతప్పి డివైడర్ను ఢీకొని బస్సు కి ప్రమాదం సంభవచింది. ప్రమాదం సంభవించిన సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉన్నరాని ఎవరికీ ఎలాంటి ప్రమాదం సంభవించలేదని బస్సు డ్రైవర్ తెలిపారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో అతి వేగంతో వెనకనుండి ఓవర్ టేక్ చేయడం వల్ల బస్సుకు ప్రమాదం సంబంధించిందని బస్సు డ్రైవర్ పోలీస్ స్టేషన్ లో లారీ డ్రైవర్ పై ఫిర్యాదు చేశారు..

## మహిళల భద్రతకు 'భరోసా'



.మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్): మహిళలు, బాలికల భద్రత కోసం భరోసా కేంద్రం ఏర్పాటు చేసామని మంచిర్యాల్ డిసిపి భాస్కర్ పేర్కొన్నారు. గురువారం సీసీసీలో భరోసా కేంద్రం ఏర్పాటు చేసి ఏడాది పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి సమావేశంలో మాట్లాడారు. మహిళలు, అమ్మాయిలు, పిల్లలు టీజింగ్, ఆకతాయిల లైంగిక వేధింపులు, అత్తింటి వారి ఆగడాలు, గృహహింస బారిన పడినవారు పోలీస్ స్టేషన్ కు వెళ్లడం ఇబ్బందికరంగా ఉన్నప్పుడు చరవాణి, స్వయంగా ఈ కేంద్రాన్ని సంప్రదించాలని పేర్కొన్నారు. బాధిత మహిళలకు అన్ని రకాల సేవలు అందేలా కేంద్రం చూస్తుందన్నారు. చివరివరకు బాధితుల అండగా ఉంటూ నేరస్థులకు శిక్ష పడేలా చేస్తుందని పేర్కొన్నారు. వేధింపుల నుంచి బయటపడాలంటే మహిళలు మౌనం వీడాలని పేర్కొన్నారు.



### ఫుట్ బాల్ మైదానంలో అవసరమైన
# వసతులు కల్పించండి

**వివిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఫుట్ బాల్ మైదానాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, ఫిబ్రవరి06(నినాదం న్యూస్):**

ఫుట్ బాల్ మైదానంలో అవసరమైన వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. గురువారం కలెక్టర్, రఘునాథపాలెం మండలం వివిపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించి, పాఠశాలలోని ఫుట్ బాల్ మైదానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఫుట్ బాల్ ప్రాక్టిస్ చేసుకునేందుకు వీలుగా గ్రౌండ్ లెవెలింగ్ చేయడం, ఎర్ర మట్టి వేయడం, ఎటువంటి రాళ్ళు లేకుండా గ్రౌండ్ ను శుభ్రం చేయడం, పిచ్చి మొక్కల తొలగింపు వంటి పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రౌండ్ లో ఉన్న పెద్ద చెట్లను తొలగించవద్దని, అక్కడ కూర్చోని గేమ్ చూసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మురికి నీరు గ్రౌండ్ లోకి రాకుండా డ్రైయిన్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్దం చేసి నివేదిక అందించాలని అన్నారు. పాత భవనాల డిమాలిషన్ కు సైతం ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. గ్రౌండ్ కు కాంపౌండ్ వాల్ ఉందని అధికారులు తెలిపారు. గ్రౌండ్ లో ఫుట్ బాల్ ప్రాక్టిస్ చేసుకునేందుకు వీలుగా అవసరమైన నెట్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రౌండ్ లెవెలింగ్ చేసి, అవసరమైన అభివృద్ధి పనుల ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి, యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కోచ్ ఆదర్శ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### దేశానికి స్వాతంత్రం తెచ్చింది తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది
# కాంగ్రెస్ పార్టీ

- 1994 నుంచి మాదిగల వర్గీకరణ కోసం పోరాటం చేసిన మందకృష్ణకు కృతజ్ఞతలు
- దళితుడిని జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు అనియమించిన ఘనత కాంగ్రెస్ ది
- మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి



**కరీంనగర్, ఫిబ్రవరి 6(నినాదం):**

ఎస్సీ వర్గీకరణ చేపట్టి ఆమోదించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సబ్ కమిటీలో సభ్యులుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించిన రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ , దుద్దిల్ల శ్రీధర్ బాబు కు , మంత్రివర్గ సభ్యులకు యావత్ దళిత జాతి పక్షాన కృతజ్ఞతలు.. మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలుకు కాంగ్రెస్ ప్రజా పాలన ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా నగర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఈరోజు నగరంలో అంబేద్కర్ చౌరస్తా నుండి జగ్జీవన్ రామ్ చౌరస్తా వరకు కృతజ్ఞత ర్యాలీ చేపట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్. ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జల కాంతం, జిల్లా నగర కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి అరుణ్ , లింగంపల్లి బాబు గార్లు హాజరై అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు.

ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, మా మాదిగల పాలిట దేవుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ చేసిన సందర్భంగా డప్పు వాయిద్యాలతో ర్యాలీగా వచ్చి ఇద్దరు దేవుళ్ళు అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ గార్ల విగ్రహాలకు పూలమాలలు వేయడం జరిగింది. 30 ఏళ్ల వర్గీకరణ పోరాటానికి తీరదించుతూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానానికి అన్ని వర్గాలు మద్దతు తెలిపిన కాబట్టి వర్గీకరణ చేసినందుకు కృతజ్ఞతగా మేము విజయోత్సవ ర్యాలీ చేయడం జరిగింది.ఎన్నో రోజులుగా పోరాటాలు చేసి పోరాటంలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది. వర్గీకరణ వల్ల ఎవరి వాటా ఎంతో అని చేవెళ్ల ఎన్నికల మేనిఫెస్టోలో రాహుల్ గాంధీ, మల్లికార్జున కర్గే వాగ్దానం ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఇచ్చిన మాట ప్రకారం నెరవేర్చినారు వారికి మా ధన్యవాదాలు తెలుపుతున్నాము.మందకృష్ణ మాదిగ కాషాయం పార్టీ వైపు నడుస్తుందని మాలో భయాందోళనలు ఉండే కానీ, దీనికి ముందే తెరదించుతూ వర్గీకరణ చేయడం జరిగిందని, కొద్దిమంది రిజర్వేషన్ 11 శాతం పెంచితే బాగుండేది అంటున్నారు మళ్లీ 2026 సంవత్సరంలో జనాభా లెక్కల ప్రకారం మా పార్టీ మా దైవమైన రేవంత్ రెడ్డి మళ్ళీ రిజర్వేషన్ల శాతాన్ని పెంచుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రావణ్ నాయక్, కల్వల రామచందర్, సముద్రాల అజయ్, జీడి రమేష్, పోతారపు సురేందర్, దీకొండ శేఖర్ ,హస్తపురం రమేష్, మారంపల్లి లక్ష్మీనారాయణ, గాలి అనిల్ కుమార్, హస్త పురం తిరుమల ,కాంపల్లి కీర్తి కుమార్, అహమ్మద్ అలీ ,గజ్జల ఆనంద్, కుర్ర పోచయ్య, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ,పులి ఆంజనేయులు గౌడ్ ,విక్టర్, రాచకొండ ప్రభాకర్ ,సలీముద్దీన్, మొరంపల్లి రమణారెడ్డి, సిరిపురం నాగప్రసాద్ ,షబానా మహమ్మద్, హనీఫ్, జ్యోతి రెడ్డి, పెద్ది గారి తిరుపతి ,బోనాల మురళి, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

### ఒక్కసారి బీజేపీకి
# అవకాశం ఇవ్వండి

- నామినేషన్ వేసిన బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొంరయ్య
- జీతాలు తప్ప ఏ సౌకర్యాలు పొందలేని స్థితిలో ఉద్యోగ ఉపాధ్యాయులు



**కరీంనగర్, ఫిబ్రవరి 6(నినాదం):**

కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్ , మెదక్ టీచర్స్ ఎమ్మెల్సీబిజెపి అభ్యర్థి మల్క కొంరయ్య గురువారం రోజున కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి , జిల్లా కలెక్టర్ పమేల సత్పతి కి నామినేషన్ పత్రాలు సమర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొంరయ్య మాట్లాడుతూ, గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక ప్రభుత్వాలుగా మారాయన్నారు ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో రెండు ఎకరాల ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు కేవలం జీతాలు పొందుతున్నారే తప్ప ఏ సౌకర్యాలు పొందడం లేదన్నారు. ముఖ్యంగా ఉద్యోగ విరమణ చెందుతున్న ఉపాధ్యాయులకు పెన్షన్, గ్రాట్యూటి, జిపిఎఫ్, సరెండర్ లీవ్ డబ్బులు, పిఆర్సి ఇచ్చే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. బి ఆర్ఎస్ , కాంగ్రెస్ ఎమ్మెల్సీలు ఏనాడు కూడా ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల కోసం కొట్లాడింది లేదు, శాసనమండలిలో మాట్లాడింది లేదన్నారు. ఆ రెండు పార్టీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం ఇచ్చినందున జరగబోయే ఎన్నికల్లోబిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుక నవుతానన్నారు. అనంతరం కరీంనగర్లోని ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాలయంలో బిజెపి ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కరీంనగర్ బిజెపి టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, శాంతి కుమార్ , జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి లు మాట్లాడారు. జరగబోయే ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు చేపట్టాల్సిన కార్యక్రమాల పై తగిన సూచనలు చేస్తూ, దిశా నిర్దేశం చేశారు. నామినేషన్ కార్యక్రమంలో మాజీ టీచర్స్ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి, తపస్ రాష్ట్ర అధ్యక్షులు హనుమంత రావు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, నిజామా బాద్ జిల్లా మాజీ అధ్యక్షులు బసవ లక్ష్మి నరసయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శితాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నాంపల్లి శ్రీనివాస్, నరహరి లక్ష్మారెడ్డి , దండు కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత పెద్దపల్లిగా తీర్చిదిద్దుదాం : మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

**పెద్దపల్లి,ఫిబ్రవరి06(నినాదం):**


ప్లాస్టిక్ రహిత పెద్దపల్లి పట్టణాన్ని తీర్చిదిద్దేందుకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ అన్నారు.గురువారం పెద్దపల్లి పట్టణ వర్తక వ్యాపార సంఘాలతో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, క్యాన్సర్ రూపంలో ఎంతో మంది ప్రాణాలను బలిగొంటున్న (సింగిల్ యూజ్ ప్లాస్టిక్) ప్లాస్టిక్ మహమ్మరిని పెద్దపల్లి పట్టణంలో పూర్తిగా నిషేధించడం జరుగిందని అన్నారు. పెద్దపల్లి పట్టణ ప్రజలు మరియు పట్టణ వర్తక వ్యాపార సంఘాల వారు సహకరించాలని కోరారు. అలాగే ఇంట్లో నుండి నిత్యావసర సరుకులకు వచ్చే పట్టణ ప్రజలు వారి వెంట బట్ట సంచులు తీసుకురావాలని సూచించారు. అలాగే దుకాణ యజమానులు ప్రతిఒక్కరు మీయొక్క దుకాణల ట్రేడ్ లైసెన్స్ పొంది ఉండాలని ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్నటువంటి వారు మరియు ఇప్పటి వరకు ట్రేడ్ లైసెన్స్ తీసుకోని వారు 15 రోజుల్లో తీసుకోగలరని అన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపల్ హెల్ప్ లైన్ నంబర్ 63031 27484 కు కాల్ సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు రమాకాంత్, సురేందర్,వార్డు ఆఫీసర్లు ఛాంబర్ ఆఫ్ కామర్స్ పెద్దపల్లి అధ్యక్షులు కమల్ కిషోర్,జనరల్ సెక్రటరీ సయ్యద్ మస్రత్, కోశాధికారి జయ ప్రకాష్, కిరాణం అసోసియేషన్ సతీష్,దీపరామ్ పాల్గొన్నారు.



నినాదం సినిమా

### లవ్‌యాపా అంటూ
# వస్తోన్న ఖుషీ కపూర్

'లవ్‌యాపా' అంటూ యూత్‌ఫుల్ లవ్‌స్టోరీతో పలకరించనున్నారు ఖుషీ కపూర్. ఆమె ప్రధానపాత్రలో నటించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న విడుదల కానుంది. తాజాగా ఈ చిత్రబృందానికి విషెస్ చెప్పిన జాన్వీకపూర్ తన చెల్లి ఖుషీని చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. 'ఎంత కష్టమైనప్పటికీ నీకు నచ్చిన దాన్ని చాలా నిజాయితీగా, శ్రద్ధగా చేస్తున్నందుకు నిన్ను చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది ఖుషీ. వినోదం, హాస్యంతో పాటు ఎమోషనల్ సన్నివేశాలతో కూడిన ఈ రొమాంటిక్ కామెడీ చిత్రం 7 నుంచి అన్ని థియేటర్‌లలో సందడి చేస్తుంది. నేను ఈ సినిమా చూసి కచ్చితంగా భావోద్వేగానికి గురవుతాను. ఎందుకంటే ఎమోషనల్ సీన్స్‌లలో నా ఖుషీ ఏడవడం బిగ్‌స్క్రీన్‌పై చూసినప్పుడు తట్టుకోలేను' అని రాసుకొచ్చారు. 'లవ్‌యాపా' స్పెషల్ టీ షర్ట్ వేసుకున్న జాన్వీ.. తన సినిమాల విడుదల తేదీలలో ఖుషీని కూడా తన ఫొటో ఉన్న టీ షర్ట్ ధరించాలని కోరారు. 2023లో 'ది ఆర్చిస్'తో హీరోయిన్‌గా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చారు ఖుషీ కపూర్ . ఆ చిత్రంతో ప్రశంసలు అందుకున్నారు. ఇప్పుడు 'లవ్‌యాపా' అంటూ పలకరించేందుకు సిద్ధమయ్యారు. ప్రదీప్ రంగనాథన్ స్వీయ దర్శకత్వంలో తమిళంలో సూపర్‌హిట్ అందుకున్న చిత్రం 'లవ్ టుడే' . నేటితరం యువతీ యువకుల ప్రేమకథతో దీనిని రూపొందించారు. ఇప్పుడిదే చిత్రానికి రీమేక్‌గా 'లవ్‌యాపా' సిద్ధమైంది.






# అందరూ దయతో ఉండండి
### ....రష్మిక ఇంట్రెస్టింగ్ పోస్ట్....

ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే రష్మిక తాజాగా పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. తన సినిమా విశేషాలు పంచుకునే ఆమె తాజాగా దయగా ఉండండి అంటూ పోస్ట్ పెట్టారు. 'ఈ రోజుల్లో అందరిలో దయ తగ్గిపోతోంది. నేను మాత్రం అందరినీ ఒకేలా చూస్తాను. మీరంతా కూడా అలానే ఉండండి. ఒకరిపై ఒకరు దయతో ఉండండి' అని రాసుకొచ్చారు. తాను ధరించిన టీ షర్ట్ మీద కూడా దయ అనే రాసి ఉంది. దీంతో ఈ పోస్ట్‌పై నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు. తాజాగా రష్మిక, విజయ్ దేవరకొండ జిమ్‌లో కలిసి కనిపించిన వీడియో వైరలైన విషయం తెలిసిందే. అయితే, జిమ్‌లో నుంచి బయటకు వచ్చిన విజయ్ కారులో కూర్చోగా.. రష్మిక కాలికి ఉన్న గాయం కారణంగా ఇబ్బందిపడుతూ కారు ఎక్కారు. ఈ వీడియోపై కొందరు విజయ్‌ను విమర్శిస్తున్నారు. రష్మికకు సాయం చేయొచ్చు కదా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రష్మిక పోస్ట్ వైరల్‌గా మారింది. ఇక సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం రష్మిక నటించిన ఛావా విడుదలకు సిద్ధమైంది. ఛత్రపతి శివాజీ మహరాజ్ కుమారుడు శంభాజీ మహరాజ్ జీవితాధారంగా రూపొందుతున్న చిత్రమే 'ఛావా'. శంభాజీ మహరాజ్‌గా విక్కీ కౌశల్, ఆయన భార్య పాత్రలో రష్మిక నటించారు. ఫిబ్రవరి 14న సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. దీనితో పాటు సల్మాన్ ఖాన్ సరసన 'సికందర్'లో నటిస్తున్నారు. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఇది రానుంది. అలాగే వీటితో పాటు 'థామ', 'కుబేర', 'ది గర్ల్‌ఫ్రెండ్', 'రెయిన్‌బో' చిత్రాలతోనూ రష్మిక బిజీగా ఉన్నారు.

### సాయిపల్లవి న్యాయం
# చేయగలదనే నమ్మకం

**అందుకే తండేల్‌లో ఆమెను ఎంపిక చేశా: అల్లు అరవింద్**






బలగం సినిమాతో దర్శకుడిగా మారి తోలి ప్రయత్నంలోనే సూపర్ హిట్ కొట్టి బలగం వేణుగా గుర్తింపు తెచ్చుకున్నాడు. 2023 లో విడుదలైన ఈ సినిమా ప్రశంసలతో పాటు కాసుల వర్షం కురిపించింది . వేణు ఈ చిత్రానికి గాను జాతీయ అవార్డు సైతం అందుకున్నాడు. ఇదిలా ఉండగా ఈ సినిమా రిలీజ్ అయి

### బలగం వేణు.. ఎల్లమ్మకు
# సర్వం సిద్ధం

చాలా కాలం అవుతున్నా కూడా మరో సినిమాను పట్టాలెక్కించలేదు ఈ దర్శకుడు. బలగం సినిమాను నిర్మించిన దిల్ రాజు బ్యానర్ లోనే తన రెండవ సినిమా చేయాల్సి ఉంది.అయితే ఈ కథ అందరి చుట్టూ తిరిగి యంగ్ హీరో నితిన్ దగ్గరకు వచ్చి చేరింది. పలు మార్పులతో మొత్తానికి ఈ సినిమా అక్కడ ఓకే అయింది. ఈ కథకు నిర్మాత దిల్ రాజు ఇప్పటికే యల్లమ్మ అనే టైటిల్ ను రిజిస్టర్ చేసి ఉంచారు. ప్రస్తుతం నితిన్ చేస్తున్నరాబిన్ హుడ్, తమ్ముడు సినిమాలు చివరి దశ షూట్ లో ఉన్నాయి. ఇక ఇప్పుడు వేణు దర్శకత్వంలో ఎల్లమ్మ సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లేందుకు రెడీ అవుతున్నాడు నితిన్. కాగా ఈ సినిమాను ఫిబ్రవరి ఎండిరగ్ లేదా మార్చ్ లో ముహూర్తం పూజ ఉండనుందట. ఏప్రిల్ లేదా మే నుండి షూటింగ్ మొదలు కానుంది. నితిన్ ను సరికొత్తగా చూపించేందుకు కొత్త మెకోవర్ ట్రై చేస్తున్నాడు దర్శకుడు వేణు యెల్దండి. దాదాపు రెండేళ్లుగా ఈ కథ మీద కసరత్తులు చేస్తున్న వేణు ఈ సినిమాతో నితిన్ కు ఎంత పెద్ద హిట్ ఇస్తాడో చూడాలి.

నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా చందూ మొండేటి తెరకెక్కిస్తున్న చిత్రం 'తండేల్' ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ కు మంచి స్పందన లభిస్తోంది. దేవి శ్రీ ప్రసాద్ స్వరపరిచిన 'బుజ్జి తల్లి, శివ శక్తి, హైలెస్సో హైలెస్సా' పాటలు మ్యూజిక్ చార్టులలో టాప్ ప్లేస్‌లో, అలాగే యూట్యూబ్‌లో ట్రెండిరగ్‌లో నిలిచాయి. ఈ నేపథ్యంలో నిర్మాత అల్లు అరవింద్ హీరోయిన్ సాయి పల్లవి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో అల్లు అరవింద్ మాట్లాడుతూ..'ఈ చిత్రంలో సాయి పల్లవి ఎంపిక నా నిర్ణయమే. ఇది కమర్షియల్ నిర్ణయమని చెప్పాలి. ఈ పాత్ర కోసం నేను ముంబయి వెళ్లి ఎవరినీ తీసుకురాలేదు. ముంబయి నుంచి వచ్చిన వైట్ స్కిన్ అమ్మాయిలు ఈ పాత్రకు జీవం తీసుకు రాలేరనిపించింది. ఇది ఎన్నో భావోద్వేగాలతో కూడిన పాత్ర. ప్రేక్షకులకు చిరకాలం గుర్తుండిపోతుంది. ఇలాంటి గొప్ప



పాత్రను నిజాయతీగా చేయాలి. సాయిపల్లవి అయితే వందశాతం న్యాయం చేయగలదని నాకు అనిపించింది. ఆమె అసాధారణమైన నటి. అందుకే ఆమెను ఎంపిక చేశాం. మేము అనుకున్నట్లుగానే సాయిపల్లవి వంద శాతం న్యాయం చేసింది' అన్నారు. ఇటీవల సాయిపల్లవికి విశ్రాంతి కావాలని వైద్యులు సూచించారు. ఆమె అనారోగ్యానికి గురయ్యారని దర్శకుడు చందు మొండేటి ముంబయిలో జరిగిన 'తండేల్' ట్రైలర్ విడుదల కార్యక్రమంలో చెప్పాడు. అందుకే ఆమె ఈవెంట్‌కి హాజరు కాలేకపోయారని తెలిపారు. ఆయన మాట్లాడుతూ 'సాయిపల్లవి కొన్ని రోజుల నుంచి జ్వరం, జలుబుతో బాధ పడుతున్నారు. అయినా సినిమాకు సంబంధించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దీంతో ఆమె మరింత నీరసించారు. వైద్యులు ఆమెకు కనీసం రెండు రోజులు బెడ్ రెస్ట్ అవసరమని సూచించారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741